ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం | కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ : 9440897445, 8074636674

మంగళవారం 13 అక్టోబర్ 2026 | సంపుటి: 28 సంచిక: 177
Tuesday 13 octobar 2026 | Vol.No 28 Issue No .177
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## ఎస్ఐఆర్ పేరుతో ఓట్-చోరీకి మోడీ, షా, జ్ఞానేష్ కుట్ర

# ఇది మరో స్వాతంత్ర్య పోరాటం

- 'సైమన్ గో బ్యాక్' స్ఫూర్తితో 'జ్ఞానేశ్ గో బ్యాక్' ఉద్యమం
- మైనారిటీ, దళిత, గిరిజన, పేదల ఓట్ల తొలగింపునకు యత్నం
- ఓటు చోరీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ నేతృత్వంలో తీవ్ర పోరు
- ఆయనతో కలిసి కదం తొక్కాలి - ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
- ఢిల్లీలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సీఎం దిశానిర్దేశం





ఢిల్లీ: దేశ ప్రజల ఓటు హక్కును కాపాడుకునేందుకు జరుగుతున్న పోరాటం మరో స్వాతంత్ర్య ఉద్యమమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల నాయకత్వంలో ఈ పోరాటం కొనసాగుతోందని తెలిపారు. బ్రిటిష్ పాలన నుంచి దేశానికి స్వేచ్ఛ, స్వపరిపాలన కల్పించేందుకు ఆనాడు కాంగ్రెస్ నాయకులు పోరాడారని, ఇప్పుడు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడుకునేందుకు పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని సీఎం తెలిపారు. ఓటు బచావో.. దేశ్ బచావో ఆందోళనలో భాగంగా ఢిల్లీ తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో మిగతా 2లో..





## ఇన్ స్టా యుగంలో భక్తి యుగం..! యువత మళ్లీ గుడి బాట పడుతోంది..!

### పబ్బుల నుండి పూజా మండపాల వైపు

### తెలంగాణ యువతరంలో కొత్త విప్లవం

తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర): ఒకప్పుడు యువత అంటేనే సినిమాలు, షికార్లు, పార్టీలు అనుకునేవాళ్లం. ఆలయాలకు పెద్దవాళ్లు మాత్రమే వెళ్తారని, పూజలు పురస్కారాలు వారికే పరిమితమని భావించేవాళ్లం. కానీ ఆ రోజులు పోయాయి. ఇప్పుడు తెలంగాణ ముఖచిత్రమే మారిపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల్లోకి వెళ్లి చూడండి, అక్కడ క్యూ లైన్లలో నిలబడింది, గంటలు కొడుతూ, భక్తితో ప్రదక్షిణలు చేస్తున్నది ఎక్కువగా యువతీ యువకులే. ఇది కేవలం ట్రెండ్ కాదు, మన సంస్కృతి మళ్లీ బలపడుతున్నట్లు సంకేతం. ఈ మార్పుకు ప్రధాన కారణం ప్రవచనాల మిగతా 2లో..

# ఇది ఓట్ల దొంగతనమే



- ఓటర్ల జాబితా సవరణపై ఢిల్లీలో కాంగ్రెస్ నిరసన
- ఆందోళనలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, నేతలు
- సీఈసీని తొలగించాలని మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ (SIR) ప్రక్రియకు వ్యతిరేకంగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో భారీ నిరసన చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ ఆందోళనలో మిగతా 2లో..





## ఎస్ఐఆర్ రగడ..

### సుప్రీం మెట్లెక్కిన ఇండియా కూటమి నేతలు

- ఈసీ చేపట్టిన ఓటర్ల జాబితా సవరణపై సుప్రీంకోర్టులో పిటిషన్
- రాహుల్ గాంధీ సహా 11 మంది 'ఇండియా' కూటమి నేతల పిటిషన్
- ఓటర్లను భారీగా తొలగించారని, అవకతవకలు జరిగాయని ఆరోపణ
- సీజేఐ సూచన మేరకే కోర్టును ఆశ్రయించినట్లు వెల్లడించిన రాహుల్
- విపక్షాల ఆరోపణలు నిరాధారమంటూ బీజేపీ ఎదురుదాడి

ఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘం (ECI), ప్రతిపక్షాల మధ్య కొనసాగుతున్న వివాదం మరింత ముదిరింది. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - SIR) మిగతా 7లో..

## ప్రజల దాహం కంటే బీర్లే ముఖ్యమా?

- సింగూరు ప్రాజెక్టు నీటిని మళ్లిస్తున్నారని హరీశ్ రావు ఆరోపణ
- రాష్ట్రంలో కరెంట్ కోతలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమన్న మాజీ మంత్రి
- కోట్ల మంది తాగునీటి అవసరాలను పట్టించుకోవడం లేదని విమర్శ

మిగతా 2లో..





## పొన్నం ప్రభాకర్ సవాల్ కు రాంచందర్ రావు స్పందన

- ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుపై బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం
- ఓట్లు కోల్పోయిన వారిని ఆధారాలతో సహా మీ ముందుకే తెస్తానన్న పొన్నం మిగతా 2లో..
- ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయాలని రాంచందర్ రావు డిమాండ్

## ఎల్ నినో ఎఫెక్ట్..

# రైతన్న కిడ్నీలకు ముప్పు!

- ఎండ తాపంతో డీహైడ్రేషన్..
- వ్యవసాయ కూలీల్లో పెరుగుతున్న కిడ్నీ వ్యాధులు
- వైద్యుల హెచ్చరిక



తెలంగాణ స్టేట్ బ్యూరో,అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర): వాతావరణ మార్పుల ప్రభావం ఇప్పుడు అన్నదాత ఆరోగ్యాన్ని నేరుగా దెబ్బతీస్తోంది. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడే ఎల్ నినో కారణంగా భూమిపై ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్నాయి. దీని ఎఫెక్ట్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రైతులపై తీవ్రంగా పడుతోంది. పొలంలో 40 డిగ్రీలకు పైగా ఎండలో గంటల తరబడి పని చేస్తున్న రైతులు, వ్యవసాయ కూలీలు డీహైడ్రేషన్ మిగతా 7లో..

విజన్ ఆంధ్ర మెగా ఎక్స్‌క్లూజివ్

## మగపిల్లల కన్నీటి వెనుక దాగిన భయం..

## తెలంగాణను వణికిస్తున్న పోక్సో భూతం

- 62 కేసులు కేవలం ట్రైలర్ మాత్రమే..?
- 2024లో 4.. 2025లో 61.. 2026లో 9 నెలల్లోనే 62..
- ఇది లెక్క కాదు..
- తెలంగాణ బాలుర భవిష్యత్తుకు హెచ్చరిక..!







తెలంగాణ స్టేట్ బ్యూరో,అక్టోబర్ 11 (విజన్ ఆంధ): ఒకప్పుడు ఆడపిల్లల భద్రత గురించి మాత్రమే ఆలోచించేవాళ్లం. ఇప్పుడు సీన్ పూర్తిగా మారింది. కామాంధుల కళ్లు మగపిల్లలపై పడ్డాయి. అది కూడా తెలంగాణలో అత్యంత భయానకంగా. తెలంగాణలో ఈ ఏడాది 9 నెలల్లోనే బాలురపై 62 పోక్సో కేసులు నమోదయ్యాయి. మీరు చదువుతున్న ఈ 62 కేసులు పోలీస్ రికార్డుల్లో ఉన్నవి మాత్రమే. బయటకు రాకుండా ఇంట్లోనే భయంతో వణికిపోతున్న మగపిల్లలు వందల్లో, వేలల్లో ఉండొచ్చు అనేది చైల్డ్ రైట్స్ సంస్థల హెచ్చరిక. మిగతా 2లో..

## రేవంత్ అరాచకాలపై రాహుల్ గాంధీకి ఫిర్యాదు చేస్తా..!

- మరోసారి తిరుగుబాటు జెండా ఎగరేసిన రాజగోపాల్ రెడ్డి
- రూ. 600 కోట్ల రేడియల్ రోడ్డు స్కాం.. రేవంత్ vs రాజగోపాల్ వివాదం పతాకస్థాయికి..!



తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర): తెలంగాణ కాంగ్రెస్ లో ముసలం మళ్లీ ముదిరింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై సొంత పార్టీ ఎమ్మెల్యే, మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి తిరుగుబాటు జెండా ఎగరేశారు. రేడియల్ రోడ్ల టెండర్లలో రూ. 600 కోట్ల కుంభకోణం జరిగిందని, ఈ అరాచకాలపై నేరుగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఫిర్యాదు చేస్తానని బాంబు పేల్చారు.

**అసలు ఏం జరిగింది..?**

**రాజగోపాల్ రెడ్డి ఆరోపణలు ఇవే:**

హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (HGCL) ఆధ్వర్యంలో మిగతా 7లో..

## ఏపీ మేయర్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు..

**విశాఖకు మహిళ, విజయవాడ అన్‌రిజర్వ్‌డ్**

**ఆంధ్రప్రదేశ్‌లోని 17 కార్పొరేషన్లకు మేయర్ రిజర్వేషన్లు ఖరారు**

**ఈ మేరకు పురపాలక శాఖ నుంచి జీవో నెం. 252 జారీ**

**5 బీసీ, 2 ఎస్సీ, 1 ఎస్టీ, 5 జనరల్ మహిళలకు కేటాయింపు**

**విజయవాడ, తిరుపతి సహా 4 స్థానాలు అన్‌రిజర్వ్‌డ్‌గా ప్రకటన**

**త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం**

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్లకు మేయర్ పదవుల రిజర్వేషన్లను ఖరారు చేస్తూ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ జీవో నెం. 252ను జారీ చేసింది. దీని ప్రకారం వివిధ సామాజిక వర్గాలకు, మహిళలకు కేటాయింపులు జరిగాయి. మిగతా 2లో..

## తిరుపతి స్వరూపం మారనుంది..

### వేల కోట్ల ప్రాజెక్టులకు చంద్రబాబు శంకుస్థాపన

- తిరుపతిలో రూ.3,222 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు శ్రీకారం
- అలిపిరి వద్ద భారీ ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్ నిర్మాణానికి శంకుస్థాపన
- టీటీడీ ఉద్యోగుల కోసం 418 ఎకరాల్లో నివాస లేఅవుట్ అభివృద్ధికి ఆమోదం
- భక్తుల సమాచారం కోసం 'వెంకటాద్రి యాప్'ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి
- నగరంలో రూ.242 కోట్లతో 9 మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణానికి శ్రీకారం



తిరుపతి : కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతి అభివృద్ధిలో మరో కీలక అధ్యాయం మొదలైంది. 'తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ' (తుడా) పరిధిలో సుమారు రూ. 3,222 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం శ్రీకారం చుట్టారు. అమరావతి సచివాలయం నుంచి వర్చువల్ విధానంలో ఆయన ఈ ప్రాజెక్టులకు మిగతా 2లో..

# ఎస్ఐఆర్ పేరుతో ఓట్-చోరీకి మోడీ, షా, జ్ఞానేష్ కుట్ర

## పొన్నం ప్రభాకర్ సవాల్ కు రాంచందర్ రావు స్పందన



తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ మధ్య రాజకీయ వేడి రాజుకుంది. ఓటర్ల జాబితా సవరణలో పేర్ల తొలగింపు అంశంపై ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ సవాల్ విసిరారు. ఓటర్ల జాబితాల సవరణపై బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఓట్ల తొలగింపుపై రాంచందర్ రావు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, "రాంచందర్ రెడ్డి, సమయం ప్రకటిస్తే.. ఓటు హక్కు కోల్పోయిన వారిని ఆధారాలతో సహా ఆయన ముందుకే తీసుకొస్తాను" అని పొన్నం స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సవరణ (SIR) ప్రక్రియలో పొరపాటు జరిగితే సరిదిద్దాల్సింది పోయి, బీజేపీ నేతలు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. మంత్రి పొన్నం సవాల్‌పై స్పందించిన రాంచందర్ రావు... ఓట్లు తొలగించబడినట్లు చెబుతున్న ఒక 10 మందిని ఎన్నికల సంఘం కార్యాలయానికి తీసుకురావాలని ప్రతి సవాల్ విసిరారు. ఇదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (PMFBY) పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని అమలు చేయని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకం నుంచి వైదొలగగా, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరిగి ఫసల్ బీమా యోజనలో చేరాలని ఈ ఏడాది మార్చిలోనే నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. మొత్తంమీద, ఈ సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

## ప్రజల దాహం కంటే బీర్లే ముఖ్యమా?



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలను పక్కనపెట్టి, బీర్ ఫ్యాక్టరీలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... ప్రభుత్వం నీటి, విద్యుత్ నిర్వహణలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. సింగూరు ప్రాజెక్టు అంశాన్ని హరీశ్ రావు ప్రత్యేకంగా ప్రస్తావించారు. మరమ్మతుల పేరుతో ప్రాజెక్టు నుంచి 29 టీఎంసీల నీటిని ఖాళీ చేసి, పనులను అసంపూర్తిగా వదిలేశారని విమర్శించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో కేవలం 3 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నా, దానిని బీర్ ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ చర్య వల్ల హైదరాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల ప్రజల తాగునీటి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యాల వల్లే రాష్ట్రంలో కరెంట్ కోతలు పెరిగాయని, ప్రభుత్వ విధానాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని హరీశ్ రావు అన్నారు. ఎల్ నినో ప్రభావంపై ముందుగానే హెచ్చరికలు ఉన్నప్పటికీ, దేవాదుల, కల్వకుర్తి వద్ద నీటిని లిఫ్ట్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ఇది కృత్రిమ కరవుకు దారితీసిందని దుయ్యబట్టారు. మద్యం కంపెనీలకు నీటి కొరత రాకూడదని ఎక్సైజ్ మంత్రి వ్యాఖ్యానించడాన్ని ఆయన తప్పుపట్టారు.

## ఇది ఓట్ల దొంగతనమే

పాల్గొన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని ఆరోపిస్తూ, సుప్రీంకోర్టు వరకు మార్చ్ చేస్తామని ఈ సందర్భంగా నేతలు హెచ్చరించారు. ఏఐసీసీ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం ఎస్ఐఆర్ ను అడ్డుపెట్టుకుని, తమకు వ్యతిరేకంగా ఉన్న అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తోందని, ఇది ఓట్ల దొంగతనమేనని తీవ్రంగా విమర్శించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఈసీని పదవి నుంచి తొలగించే వరకు తమ పోరాటం ఆగదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. హిందుస్థాన్ టైమ్స్, పీటీఐ కథనాల ప్రకారం, సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఇండియా కూటమి నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారని రాహుల్ గాంధీ వెల్లడించారు. ప్రజాస్వామ్యంలో ఓట్లు తొలగించడం దారుణమని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. 'ఓట్ బచావో, దేశ్ బచావో' నినాదంతో ఈ దేశవ్యాప్త ఆందోళనను కాంగ్రెస్ ఉద్ధృతం చేసింది.

## ఏపీ మేయర్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు..

రాష్ట్రంలోని మొత్తం 17 కార్పొరేషన్లలో 5 స్థానాలను బీసీలకు, 2 ఎస్సీలకు, 1 ఎస్టీకి కేటాయించారు. మరో 5 కార్పొరేషన్లను జనరల్ కేటగిరీ మహిళలకు రిజర్వ్ చేయగా, మిగిలిన 4 స్థానాలను అన్‌రిజర్వ్‌డ్‌గా (రిజర్వేషన్ లేనివి) ప్రకటించారు. ఈ రిజర్వేషన్ల ఖరారుతో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ వేగవంతం కానుందని భావిస్తున్నారు.

రిజర్వేషన్ల కేటాయింపు ఇలా ఉంది:
ఎస్టీ (ఒకటి): మంగళగిరి–తాడేపల్లి
ఎస్సీ (రెండు): రాజమహేంద్రవరం, కర్నూలు
బీసీ – మహిళ (రెండు): మచిలీపట్నం, కాకినాడ
బీసీ – జనరల్ (మూడు): అనంతపురం, చిత్తూరు, ఏలూరు
జనరల్ – మహిళ (ఐదు): విజయనగరం, శ్రీకాకుళం, గుంటూరు, కడప, విశాఖపట్నం
అన్‌రిజర్వ్‌డ్ (నాలుగు): తిరుపతి, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు

ఈ తాజా నోటిఫికేషన్‌తో ప్రధాన నగరాలైన విశాఖపట్నం, గుంటూరు మేయర్ పీఠాలు మహిళలకు దక్కనుండగా, విజయవాడ, తిరుపతి వంటి కీలక కార్పొరేషన్లు అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీలో ఉన్నాయి. మేయర్ పదవుల రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికావడంతో, త్వరలోనే ఎన్నికల షెడ్యూల్‌పై స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.


తెలంగాణ ప్రభుత్వం
గద్వాల మునిసిపల్ కార్పొరేషన్
ప్రకటన సంఖ్య: E1/GDL/TIN/05/2026-27, తేదీ: 12-10-2026
"e"-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్

| క్రసం | NIT నం. | పనుల సంఖ్య | ఆహ్వానించే అధికారి |
|---|---|---|---|
| 1 | E1/GDL/GF/Bathukamma/2026-27 | 01 | కమిషనర్, గద్వాల మున్సిపాలిటీ |

బిడ్ సబ్మిషన్ ప్రారంభ తేదీ: 12-10-2026 సా. 04:00 గంటలు | బిడ్ సబ్మిషన్ ముగింపు తేదీ: 14-10-2026 ఉ. 10:30 గంటలు
మరిన్ని వివరాలు చూడండి @ e-ప్రొక్యూర్మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in/ మరియు ఏవైనా అదనపు వివరాల కోసం ఫోన్ నంబర్ 9849907791, 8886462533 లో సంప్రదించండి.
సం/-
కమిషనర్,
గద్వాల మున్సిపాలిటీ
DIPR RO NO 11758- PP/CL/ADVT/2026-27 తేదీ 12-10-2026


సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఆనాడు స్వాతంత్ర్యం కోసం 'సైమన్ గో బ్యాక్' ఉద్యమం సాగిందని, ఇప్పుడు ఓటు హక్కును కాపాడుకునేందుకు 'జ్ఞానేశ్ గో బ్యాక్', 'ఎస్ఐఆర్ గో బ్యాక్' నినాదాలతో ఉద్యమించాల్సిన అవసరం వచ్చిందని సీఎం అన్నారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను ముందుపెట్టి, ఓటర్ల జాబితా సవరణ పేరుతో ప్రజల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని సీఎం ఆరోపించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో లాలా లజపతిరాయ్, భగత్‌సింగ్, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి నాయకుల త్యాగాలు చిరస్మరణీయమని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. 'సైమన్ గో బ్యాక్' ఉద్యమ సమయంలో లాలా లజపతిరాయ్ లాఠీచార్జ్‌లో తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఎందరో నాయకుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని పేర్కొన్నారు. అయితే, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దేశ ప్రజలకు ఓటు అనే శక్తిమంతమైన ఆయుధాన్ని అందించిందన్నారు. రాజకీయ, కుటుంబ పాలనలకు ముగింపు పలికి ప్రజల చేతిలో అధికారం పెట్టడంలో ఓటు హక్కు కీలక పాత్ర పోషించిందని సీఎం తెలిపారు. పేదలు, దళితులు, గిరిజనులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఓటు హక్కు కల్పించడం ద్వారా అంబేద్కర్ సమానత్వానికి బాటలు వేశారని సీఎం కొనియాడారు.

### గతంలో ఓటు హక్కు కల్పించేందుకు ఎస్ఐఆర్

గతంలోనూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. 1950లో జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో ఈ ప్రక్రియ ద్వారా ఓటు హక్కు లేని వారికి ఓటు హక్కు కల్పించారని సీఎం గుర్తు చేశారు. దేశ విభజన సమయంలో ప్రజలు ఎక్కడ స్థిరపడ్డారు? ఎవరు ఏ ప్రాంతానికి వెళ్లారు? అనే వివరాలను గుర్తించాల్సిన అవసరం కూడా అప్పట్లో ఏర్పడిందని పేర్కొన్నారు. తర్వాత ఇందిరాగాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వాల కాలంలోనూ ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగిందని గుర్తు చేశారు. అయితే, గతంలో ఓటర్ల జాబితాలో పేర్లు లేని అర్హులైన వారిని చేర్చడంపైనే ప్రధానంగా దృష్టి పెట్టేవారని అన్నారు. ఇప్పుడు మోదీ, అమిత్ షాల పాలనలో మాత్రం ఇప్పటికే ఓటు హక్కు ఉన్నవారి పేర్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని సీఎం మండిపడ్డారు. గతంలో ఈ ప్రక్రియను ప్రజలకు మేలు చేసే చర్యగా చూశారని, ప్రస్తుత ప్రభుత్వం మాత్రం దాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ అధికారానికి అడ్డుగా ఉన్న రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు కేంద్ర ప్రభుత్వం గతంలో ఈడీ, సీబీఐ, ఆదాయపు పన్ను శాఖ, నార్కోటిక్స్ విభాగం వంటి సంస్థలను ఉపయోగించుకుందని, ఇప్పుడు వాటితో రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కోవడం కష్టమవుతోందనే ఉద్దేశంతో ఎస్ఐఆర్‌ను తెరపైకి తెచ్చారని సీఎం విమర్శించారు. ఈసీఐ ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను ముందుపెట్టి మోదీ ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని నడిపిస్తోందని ఆరోపించారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన రాజ్యాంగబద్ధ సంస్థ అని అన్నారు. అలాంటి సంస్థను రాజకీయ అవసరాలకు ఉపయోగించుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని సీఎం హితవు పలికారు. ఎన్నికల సంఘం విశ్వసనీయత దెబ్బతింటే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

### పారదర్శకత కోసమే నాడు ఎన్నికల సంఘంలో మార్పులు

గతంలో ఎన్నికల సంఘం ఒక్క కమిషనర్ నేతృత్వంలో పనిచేసేదని, అయితే, ఈ సంస్థలో మరింత పారదర్శకత తీసుకువచ్చేందుకు ప్రధానమంత్రిగా పి.వి.నరసింహారావు ఉన్న సమయంలో ముగ్గురు కమిషనర్ల విధానాన్ని తీసుకొచ్చారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. గతంలో ఎన్నికల కమిషనర్ల నియామకంలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చేవారని తెలిపారు. ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రధాన ప్రతిపక్ష నేత భాగస్వామ్యంతో నియామక ప్రక్రియ సాగేదన్నారు. మోదీ ప్రభుత్వం 2023లో ఈ విధానాన్ని మార్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కమిషనర్ల నియామక కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్ర హోంమంత్రిని చేర్చారని ఆరోపించారు. నిర్ణయాలను తమకు అనుకూలంగా తీసుకునేందుకే ఈ మార్పులు చేశారని సీఎం మండిపడ్డారు. ఎన్నికల కమిషనర్ల నియామకంలో నిష్పక్షపాతానికి భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జ్ఞానేశ్ కుమార్‌ను ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమించే సమయంలోనే రాహుల్‌గాంధీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. జ్ఞానేశ్‌తో ఎస్ఐఆర్ ద్వారా ఓటర్ల తొలగింపునకు అవకాశం కల్పిస్తున్నారని సీఎం ఆరోపించారు.

### దళితులు, గిరిజనులు, పేదల ఓట్లే లక్ష్యమా?

దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల ప్రజల ఓటు హక్కులను తొలగించేందుకు కుట్ర జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దేశ యువత ఓట్లను తొలగించే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని సీఎం మండిపడ్డారు. సోషల్ మీడియాలో బీజేపీ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టేవారిని లక్ష్యంగా చేసుకుని వారి ఓటు హక్కులను తొలగించే యోచనలో ఉందని సీఎం విమర్శించారు. ఈ ప్రమాదాన్ని తొలుత గుర్తించి దేశ ప్రజల దృష్టికి తీసుకొచ్చింది రాహుల్ గాంధీయేనని సీఎం వెల్లడించారు. మొదట్లో ప్రతిపక్ష పార్టీలు ఈ అంశంపై తగినంతగా దృష్టి పెట్టలేదని, తాజా పరిణామాలతో పరిస్థితి తీవ్రత అందరికీ అర్థమవుతోందన్నారు. ప్రతిపక్ష పార్టీలే కాకుండా అధికార పక్షంలో ఉన్నవారు కూడా ఈ అంశంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి వంటి వారు ఈ అంశంపై గొంతెత్తడమే ఇందుకు సంకేతమని సీఎం వ్యాఖ్యానించారు.

### మోదీ, అమిత్ షాల మౌనం ఎందుకు?

జ్ఞానేశ్ కుమార్ నియామకంలో ఎలాంటి కుట్ర లేదని మోదీ, అమిత్ షాలు భావిస్తే, ఆయనను తొలగించాలనే డిమాండ్లపై ఎందుకు స్పందించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు వారు ఎందుకు అండగా నిలుస్తున్నారో సమాధానం చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనలు చేపడితే ఎందుకు అడ్డుకుంటున్నారని, నిరసనలను ఎందుకు అణచివేస్తున్నారని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఢిల్లీలో భారీగా పోలీసులను ఎందుకు మోహరిస్తున్నారో వివరించాలన్నారు. జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలో జరుగుతున్న చర్యల వల్ల రాజకీయంగా లబ్ధి పొందుతున్నది బీజేపీ మాత్రమేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీకి కొంతమేర బలం ఉన్న రాష్ట్రాల్లో ఆ పార్టీ విజయాలకు ఓటర్ల జాబితాలో జరుగుతున్న మార్పులు కూడా కారణమనే అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణలో పూర్తి పారదర్శకత ఉండాలని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చర్యలు తీసుకోవాలని సీఎం డిమాండ్ చేశారు.

### జనాభా పెరుగుతుంటే ఓట్లు ఎలా తగ్గుతాయి?

2014లో నరేంద్ర మోదీ తొలిసారి ప్రధానమంత్రి పదవికి పోటీ చేసిన సమయంలో దేశంలో సుమారు 81 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. 2019లో ఈ సంఖ్య సుమారు 91 కోట్లకు, 2024 ఎన్నికల నాటికి సుమారు 97 కోట్లకు చేరిందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. 2026లో ఇప్పటికే 13 కోట్ల ఓట్లను తొలగించారని ఆరోపించారు. ఈ తొలగించే ఓట్ల సంఖ్యను 20 కోట్లకు పెంచే కుట్ర ప్రయత్నం జరుగుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. 2014లో దేశ జనాభా ఎంత? ప్రస్తుతం ఎంత? అనే వివరాలను పరిశీలించాలన్నారు. జనాభా పెరుగుతున్నప్పుడు ఓటర్ల సంఖ్య తగ్గడానికి కారణమేంటని సీఎం ప్రశ్నించారు. జనాభా పెరిగితే ఓటర్ల సంఖ్య



పెరగాలా? తగ్గాలా? అన్నది సాధారణ ప్రశ్నేనని, దీనికి ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ అంశంపై రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్పందించాలని కోరారు. రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు.

### ఓటు ఉన్నవారు.. లేనివారంటూ రెండు వర్గాలా?

దేశంలో ఓటు హక్కు ఉన్నవారు, ఓటు హక్కు లేనివారనే రెండు వర్గాలను సృష్టించే పరిస్థితి ఏర్పడుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను శ్రీమంతులు, పేదలు అనే వర్గాలుగా విడదీసి, పేదల ఓటు హక్కును దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని సీఎం ఆరోపించారు. సంపన్నులు బీజేపీకి మద్దతుగా ఉంటారని, పేదలు ఆ పార్టీకి వ్యతిరేకంగా ఉంటారనే రాజకీయ లెక్కలతో ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయన్నారు. ఓటు హక్కును తొలగించడం ద్వారా కొన్ని వర్గాల ప్రజలను రెండో తరగతి పౌరులుగా మార్చే ప్రయత్నాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులు ప్రతి పౌరుడికి అందాలని, పేదలు, దళితులు, గిరిజనులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఓటు హక్కు ఉండాలని స్పష్టం చేశారు.

### రాహుల్ నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటం

ఆనాడు 'సైమన్ గో బ్యాక్' నినాదం స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పుడు రాహుల్‌గాంధీ నేతృత్వంలో సాగుతున్న 'జ్ఞానేశ్ గో బ్యాక్' ఉద్యమం దేశంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించేందుకు, ఓటు హక్కును కాపాడేందుకు దోహదపడుతుందన్నారు. గాంధీ కుటుంబం దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిందని, ఇప్పుడు అదే కుటుంబానికి చెందిన రాహుల్‌గాంధీ 'ఓట్ చోర్' ప్రచారం ద్వారా ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు పోరాటం చేస్తున్నారని సీఎం తెలిపారు. అందులో భాగంగానే తాము ఢిల్లీకి వచ్చి నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని చెప్పారు. ఈ పోరాటాన్ని మరో స్వాతంత్ర్య ఉద్యమం మాదిరిగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉన్నదన్నారు. పేదలు, దళితులు, గిరిజనులకు ఓటు హక్కు ఉండకూడదనే అభిప్రాయాలను బీజేపీ, దాని సైద్ధాంతిక గురువైన ఆర్ఎస్ఎస్ నాయకులు గతంలో వ్యక్తం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అయితే, బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఓటు హక్కు కల్పించారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీఎం అన్నారు. ఓటర్ల జాబితా నుంచి అర్హులైన వారి పేర్లను తొలగించే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం కలిగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్, ఇండియా కూటమి తమ పోరాటాన్ని కొనసాగిస్తాయని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ పరిశీలకులు సచిన్ సావంత్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఇన్ స్టా యుగంలో భక్తి యుగం..!

ప్రభావం. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు భగవద్గీతలోని, రామాయణంలోని జీవిత సత్యాలను ఎంతో సరళంగా, మనసుకు హత్తుకునేలా చెబుతుంటే లక్షలాది మంది యువత ఇంస్టాగ్రామ్, యూట్యూబ్ లో వింటున్నారు. అలాగే తనికెళ్ల భరణి మాటల్లోని తెలుగుదనం, ఆత్మీయత, గరికపాటి నరసింహారావు నర్మగర్భపు హితబోధ యువతను ఆలోచింపజేస్తున్నాయి. వీరి ప్రవచనాల చిన్న చిన్న క్లిప్పులు ఇప్పుడు ఇన్ స్టాగ్రామ్ రీల్స్ లో మిలియన్ల వ్యూస్ తో వైరల్ అవుతున్నాయి. మాల ధరిస్తే ఏం లాభం, దేవుని కృప మన మీద ఎలా ఉంటుంది అనే సందేహాలకు ఆ వీడియోల్లోనే సమాధానం దొరుకుతోందని, అందుకే తాము భక్తి మార్గంలోకి వచ్చామని చాలామంది యువకులు చెబుతున్నారు. ఇక పండుగల విషయానికి వస్తే యువత ఉత్సాహం మామూలుగా లేదు. వినాయక చవితి వచ్చిందంటే చాలు, మండపం ఏర్పాటు చేయడం దగ్గర్నుండి, గణపతి విగ్రహం తీసుకురావడం, పూజలు చేయడం, నిమజ్జనం వరకు అంతా యువతే చూసుకుంటున్నారు. బోనాల పండుగలో అమ్మవారి శివసత్తులుగా, పోతురాజులుగా మారి ఊగిపోతున్నారు. ఇక ఇప్పుడు జరుగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో అయితే యువత భక్తి





పరాకాష్టకు చేరింది. కేవలం అమ్మవారిని పూజించడమే కాదు, యువతీ యువకులు స్వయంగా అమ్మవారి మాలలు ధరించి, తొమ్మిది రోజులు నియమనిష్టలతో, ఉపవాసాలు ఉంటూ ఎంతో భక్తితో వేడుకుంటున్నారు. కాలేజీలకు, ఉద్యోగాలకు కూడా మాలతోనే వెళ్తున్నారు. ఈ పరిణామం వెనుక మరో కోణం కూడా ఉంది. ఒకప్పుడు దేవాలయాల్లో మాత్రమే పూజలు జరిగేవి. కానీ ఇప్పుడు యువతే స్వయంగా వినాయక మండపాలను, దుర్గామాత మండపాలను వీధి వీధినా ఏర్పాటు చేసి,



చందాలు వసూలు చేసి, భక్తితో కొలుస్తున్నారు. ఇన్ స్టాగ్రామ్ లో భక్తి వీడియోలు ట్రెండింగ్ అవ్వడం, స్నేహితులకు ప్రవచనాల లింకులు షేర్ చేయడం ద్వారా ఈ భక్తి ఉద్యమం మరింత విస్తరిస్తోంది. మొత్తంగా చూస్తే చదువుల్లో, ఉద్యోగాల్లో, వ్యాపారాల్లోనే కాదు, దైవభక్తిలో కూడా తెలుగు యువత ముందు వరుసలో నిలుస్తోంది. ఆధునికతను అందిపుచ్చుకుంటూనే, మన సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుతూ ముందుకు సాగుతున్న ఈ తరం తెలంగాణ భవిష్యత్తుకు నిజంగా ఆశాకిరణం....

## తిరుపతి స్వరూపం మారనుంది..

శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భక్తులకు సమగ్ర సమాచారం అందించేందుకు రూపొందించిన 'వెంకటాద్రి' యాప్‌ను కూడా సీఎం ఆవిష్కరించారు. ఈ వర్చువల్ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ ఎం. రవిచంద్ర, పాలకమండలి సభ్యులు, తిరుపతి జిల్లా కలెక్టర్, 'తుడా' అధికారులు పాల్గొన్నారు.

### భక్తుల సౌకర్యార్థం ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్

తిరుమలపై రద్దీని తగ్గించి, భక్తులకు ప్రపంచస్థాయి సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో అలిపిరి వద్ద భారీ ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా రూ.1,332 కోట్లతో యాత్రికుల కోసం వసతి సముదాయాలు నిర్మించనున్నారు. నాలుగు బ్లాకుల్లో 2,700 గదులు అందుబాటులోకి రానుండగా, రోజుకు 15 వేల మందికి పైగా భక్తులు బస చేసే వీలుంటుంది. రూ.160 కోట్లతో నిర్మించే నూతన అన్నప్రసాద కేంద్రంలో ఒకేసారి 6 వేల మంది భక్తులు భోజనం చేయవచ్చు. వీటితో పాటు రూ.486 కోట్లతో నాలుగు పిలిగ్రిమ్ ఎమినిటీస్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తారు. వీటిలో ఒకేసారి 16 వేల మంది భక్తులు విశ్రాంతి తీసుకోవచ్చు. రూ.311 కోట్లతో 4,500 వాహనాలు నిలిపేలా బహుళ అంతస్తుల పార్కింగ్ సముదాయం, రూ.90 కోట్లతో 30 బస్ బేలతో కూడిన ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ టెర్మినల్ కూడా ఈ టౌన్‌షిప్‌లో భాగంగా ఉండనున్నాయి.

### టీటీడీ ఉద్యోగుల సొంతింటి కల సాకారం

దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న టీటీడీ ఉద్యోగుల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. 418 ఎకరాల విస్తీర్ణంలో 5,192 మంది టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలను కేటాయించే లేఅవుట్ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ లేఅవుట్‌లో అంతర్గత బీటీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనకు రూ.230 కోట్లు వెచ్చించనున్నారు.

### మాస్టర్ ప్లాన్ రహదారులతో మారనున్న రూపురేఖలు

తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు రూ.242 కోట్ల వ్యయంతో 9 మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణ పనులను కూడా సీఎం ప్రారంభించారు. ఈ రహదారుల నిర్మాణం పూర్తయితే నగరంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడనుంది. ప్రత్యేకించి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి మూడు కొత్త మాస్టర్ ప్లాన్ రహదారులను నిర్మించనున్నారు. ఈ సమగ్ర ప్రాజెక్టుల ద్వారా తిరుపతిని ఆధ్యాత్మిక రాజధానిగా మాత్రమే కాకుండా, అత్యుత్తమ మౌలిక వసతులున్న నగరంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## విజన్ ఆంధ్ర మెగా ఎక్స్‌క్లూజివ్

## మగపిల్లల కన్నీటి వెనుక దాగిన భయం..

ఒక తల్లి ఆవేదన – ఒక తండ్రి నిస్సహాయత..

ఇటీవల నగరంలోని ఒక ప్రముఖ స్కూల్లో 9 ఏళ్ల బాలుడు సడన్ గా స్కూల్ కి వెళ్లనని మారాం మొదలుపెట్టాడు. చదువులో ఫస్ట్ ఉండేవాడు.. ఒక్కసారిగా సైలెంట్ అయిపోయాడు. తల్లి గట్టిగా అడిగితే "ఆ అంకుల్ దగ్గరకు వెళ్లను" అని మాత్రమే అన్నాడు. ఆ తర్వాత ఆ కుటుంబానికి అసలు నిజం తెలిసింది. ఇలాంటి కథలు ఇప్పుడు ప్రతి వీధిలో వినిపిస్తున్నాయి.

### అసలు ప్రశ్న – ఎందుకు మగపిల్లలే టార్గెట్..?

విజన్ ఆంధ్ర బృందం చైల్డ్ సైకాలజిస్టులు, పోలీస్ ఇన్వెస్టిగేషన్ అధికారులు, బాధిత కుటుంబాలతో మాట్లాడిన తర్వాత బయటకు తీసిన 5 షాకింగ్ నిజాలు ఇవే. ఇవి చదివితే మీ ఒళ్లు జలదరిస్తుంది.

### 1. "మగపిల్లాడు చెప్పడు" అనే ధైర్యం - CRIMINALμS CONFIDENCE:

మన సమాజం మగపిల్లాడికి చిన్నప్పటి నుండి నేర్పేది ఒకటే.. "నువ్వు మగాడివి.. ఏడవకూడదు". దీంతో వాడిపై ఏం జరిగినా బయటకు చెప్పడు. ఈ మౌనమే కామాంధులకు వరం. "వీడు చెప్పినా ఎవరూ నమ్మరు" అనే ధీమా వారిలో ఉంటుంది.

### 2. "గుడ్ టచ్ – బ్యాడ్ టచ్" కేవలం అమ్మాయిలకేనా..? - PARENTS BLIND SPOT:

తల్లిదండ్రులు ఆడపిల్లలకు మాత్రమే జాగ్రత్తలు చెబుతారు. మగపిల్లాడికి కూడా బ్యాడ్ టచ్ ఉంటుందని 90% మంది తల్లిదండ్రులకు తెలియదు. పిల్లాడికి తనపై జరుగుతున్నది దాడి అని కూడా తెలియని అమాయకత్వం. ఈ అవగాహన లేకపోవడమే



నేరగాళ్లకు అలుసు.

### 3. పరువు అనే ఉరితాడు – FAMILY SILENCE:

"మా అబ్బాయి మీద ఇలా జరిగిందని చెబితే చుట్టుపక్కల వాళ్ళు ఏమనుకుంటారు..? వాడిని హేళన చేస్తారు.." ఈ ఒక్క భయంతో 100 కేసుల్లో 90 కేసులు పోలీస్ స్టేషన్ బయటే ఆగిపోతున్నాయి. పరువు కోసం తల్లిదండ్రులే బిడ్డ గొంతు నొక్కుతున్నారు. నేరగాడు అదే పరువు అడ్డం పెట్టుకుని మరో పిల్లాడి వైపు వెళ్తున్నాడు.

### 4. దగ్గరి వాడే ద్రోహి – KNOWN DEVIL THEORY:

ఈ 62 కేసుల్లో పోలీసులు తేల్చిన అత్యంత భయానక నిజం ఏంటంటే.. 85% కేసుల్లో నిందితుడు పిల్లాడికి బాగా తెలిసిన వ్యక్తే. సొంత బంధువు, పక్కింటి అన్నయ్య, స్కూల్ బస్ డ్రైవర్, ట్యూషన్ మాస్టర్, హాస్టల్ లో సీనియర్.. వీళ్లే నమ్మకాన్ని ఆయుధంగా చేసుకుని ఈ దారుణాలకు పాల్పడుతున్నారు.

### 5. మొబైల్ లో విషం.. మనసులో వికృతం:

నేరగాళ్ల ఫోన్లు పరిశీలిస్తే చాలా వరకు వికృతమైన, అసహజమైన వీడియోలు ఉంటున్నాయి. అలాంటివి చూసి, తమ కంటే బలహీనులు, ఎదిరించలేని వారు అయిన చిన్న పిల్లలపై తమ వికృతాన్ని ప్రదర్శిస్తున్నారు.

### విజన్ ఆంధ్ర డిమాండ్ – ఇకనైనా మేల్కోండి..!

ఇది కేవలం వార్త కాదు.. ప్రతి తల్లిదండ్రికి హెచ్చరిక. పోక్సో చట్టం అమ్మాయిలకే కాదు.. అబ్బాయిలకు కూడా వర్తిస్తుంది. బాలుడిపై జరిగినా అదే శిక్ష పడుతుంది.

### ప్రతి తల్లిదండ్రి చేయాల్సిన 4 పనులు:

– మీ కొడుకుతో రోజూ 10 నిమిషాలు స్నేహంగా మాట్లాడండి. వాడు ఏదైనా చెబితే నవ్వకండి.
– వాడికి కూడా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ఏంటో స్పష్టంగా చెప్పండి.
– స్కూల్స్ లో అమ్మాయిలతో పాటు అబ్బాయిలకు కూడా అవగాహన కార్యక్రమాలు పెట్టాలని డిమాండ్ చేయండి.
– పిల్లాడి ప్రవర్తనలో చిన్న మార్పు వచ్చినా – స్కూల్ కి వెళ్లననడం, సైలెంట్ గా ఉండడం – వెంటనే గమనించండి.

మగపిల్లాడి కన్నీరు కూడా కన్నీరే.. వాడి గాయం కూడా గాయమే.. అని సమాజం గుర్తించినప్పుడే ఈ భూతానికి అడ్డుకట్ట పడుతుంది. లేకపోతే ఈరోజు 62గా కనిపిస్తున్న ఈ సంఖ్య రేపు మన ఇంటి తలుపు కూడా తట్టవచ్చు.



# సంపాదకీయం

## జ్ఞానేశ్ ఇష్యూలో కాక్రోచ్‌లకు కాంగ్రెస్ షాక్

కాక్రోచ్ జనతా పార్టీ నుంచి కాంగ్రెస్‌ను కాపాడుకునేందుకు రాహుల్ వేస్తున్న ఎత్తుగడలు ప్రస్తుతానికి తిరుగులేని ఫలితాలనిస్తున్నాయి. నీట్ పేపర్ లీకేజీ ఉద్యమం సందర్భంగా జంతర్ మంతర్ వద్ద బైఠాయించి, ఏకంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కారణమైన కాక్రోచ్ జనతా పార్టీ విపక్ష స్పేస్‌లో అప్పట్లో భారీ మైలేజీని కొల్లగొట్టింది. విద్యార్థి, యువజన ఉద్యమాలను తమ ఖాతాలో వేసుకుంటూ ఆ పార్టీ సృష్టించిన ప్రభంజనం కాంగ్రెస్ ఉనికికే సవాలుగా నిలిచింది. సరిగ్గా అదే అనుభవాన్ని దృష్టిలో పెట్టుకున్న హస్తం పార్టీ అగ్రనాయకత్వం.. కేంద్ర ఎన్నికల సంఘం వివాదంలో ఆ తప్పు మళ్లీ జరగకూడదని పక్కా వ్యూహంతో బరిలోకి దిగింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను టార్గెట్ చేస్తూ కాక్రోచ్‌లు మొదలుపెట్టిన నిరసన స్వరాన్ని కాంగ్రెస్ తెలివిగా తన అధీనంలోకి తీసుకుంది.ప్రస్తుతం జాతీయ మీడియాలోనూ, సోషల్ మీడియా ట్రెండ్స్‌లోనూ కేవలం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల గురించే చర్చ సాగుతోంది. ఆకాశవాణి భవన్ ఆవరణలో 9 గంటల పాటు చెట్టు కింద బైఠాయించడం, జంతర్ మంతర్ వద్ద ప్రియాంక గాంధీ నడిరోడ్డుపై పడుకుని నిరసన తెలపడం, రాహుల్ గాంధీ ఎఫ్ఐఆర్‌లు నా మెడల్స్ అంటూ దూకుడుగా స్టేట్‌మెంట్లు ఇవ్వడం వంటి పరిణామాలు కాక్రోచ్ పార్టీ పిలుపునిచ్చిన ఆందోళనలను పూర్తిగా నీరుగార్చాయి. కేవలం నిరసనలకే పరిమితం కాకుండా.. రోజూ ఏపీలోని పార్లమెంట్ సభ్యుల నుంచి మొదలుకొని అగ్రనేతల వరకు ఎవరు ఎప్పుడు రోడ్డెక్కాలి, ఎక్కడ డిటెన్షన్ కావాలనే పక్కా డైలీ షెడ్యూల్‌ను కాంగ్రెస్ ముందే సిద్ధం చేసుకుని నడిపిస్తోంది. ఫలితంగా, ఉద్యమ పార్టీగా పేరున్న కాక్రోచ్‌ల నిరసనలకు మీడియాలో కనీస ప్రాధాన్యత కూడా దక్కని పరిస్థితి తలెత్తింది.ధర్మేంద్ర ప్రధాన్ వ్యవహారంలో ఆ ఘనత మొత్తం కాక్రోచ్‌ల ఖాతాలోకి వెళ్లిపోవడంతో చేతులు కాలిన కాంగ్రెస్.. జ్ఞానేశ్ కుమార్ ఇష్యూలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఒకవేళ భవిష్యత్తులో రాజకీయ ఒత్తిళ్ల కారణంగా సీఈసీ రాజీనామా చేయడమో లేక కేంద్రం దిగిరావడమో జరిగితే.. ఆ విజయం కేవలం కాంగ్రెస్ పార్టీ , ఇండియా కూటమి పోరాటం వల్లే సాధ్యమైందనే నేరేటివ్‌ను ప్రజల్లో బలంగా నాటడమే రాహుల్ టీమ్ అసలు లక్ష్యం. సీఈసీ అంశంపై తాము రోడ్లపైకి వచ్చి అరెస్టులు కావడం ద్వారా.. కాక్రోచ్ పార్టీని కేవలం అండర్‌గ్రౌండ్ కార్యకర్తల స్థాయికే పరిమితం చేసి, తామే అసలైన ప్రజాస్వామ్య పోరాట శక్తులమని దేశానికి చాటడంలో కాంగ్రెస్ వ్యూహం ముందడుగు వేసింది.ఈ ఆధిపత్య పోరులో కాక్రోచ్‌లు అంత సులభంగా వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. అక్టోబర్ 10న జంతర్ మంతర్‌ను భారీ ఎత్తున ముట్టడిస్తామని వారు ఇప్పటికే గడువు విధించి, తమ శ్రేణులను ఢిల్లీకి తరలించే సన్నాహాల్లో ఉన్నారు. కానీ, ఆ ముట్టడి రోజున కూడా కాంగ్రెస్ ఊరికే కూర్చునే అవకాశం కనిపించడం లేదు. అప్పటికే పార్లమెంట్ సభ్యులు, కూటమి సీనియర్ నేతలతో కలిసి మరింత పెద్దఎత్తున ప్రత్యక్ష నిరసనలను హోరెత్తించి, కాక్రోచ్‌ల కార్యక్రమాన్ని పూర్తిగా హైజాక్ చేయడానికి కాంగ్రెస్ గ్రౌండ్‌వర్క్ సిద్ధం చేస్తోంది. బీజేపీతో నేరుగా తలపడటంతో పాటు.. విపక్ష స్థానాన్ని ఆక్రమించాలనుకుంటున్న కాక్రోచ్‌లను వెనక్కి నెట్టి, తనే ఏకైక ప్రత్యామ్నాయ శక్తి అని నిరూపించుకోవడమే కాంగ్రెస్ అసలు రాజకీయ పోరాటంగా మారిం జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ఢిల్లీ ముట్టడికి పిలుపునిచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కేతో పాటు ముఖ్య నేతలు సౌరభ్ దాస్, అశుతోష్ రాంకాలను కోర్టు విడుదల చేసింది. శనివారం విమానం దిగగానే విమానాశ్రయం నుంచే వారిని ముందస్తుగా కస్టడీలోకి తీసుకున్న పోలీసులు, ఆదివారం ఉదయం ఢిల్లీ క్యాంట్ మేజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టారు. ఏడాది పాటు దేశంలో ఎలాంటి శాంతిభద్రతల విఘాతానికి లేదా శాంతిభంగానికి పాల్పడకూడదనే కఠిన షరతుపై రూ.50,000 ముందస్తు బెయిల్ బాండ్‌తో కోర్టు వారికి ఉపశమనం కల్పించింది.ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ సిజెపి ఈ ఆందోళనకు పిలుపునిచ్చింది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ నిరసన ప్రదర్శన నిర్వహించాలని భావించినప్పటికీ, పోలీసులు విమానాశ్రయంలోనే దిప్కే బృందాన్ని అదుపులోకి తీసుకోవడం ఉద్రిక్తతకు దారితీసింది. విమానం లోపలికే వచ్చి పోలీసులు తమను అరెస్టు చేస్తున్న దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దిప్కే, ఇది అప్రజాస్వామిక చర్య అని మండిపడ్డారు.జంతర్ మంతర్ వద్ద జనం గుమిగూడకుండా నగరవ్యాప్తంగా భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసిన ఢిల్లీ పోలీసులు, నిరసనకారులను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. శనివారం నాటి ఆందోళనల్లో పలువురు ప్రముఖ రాజకీయ నాయకులతో పాటు సుమారు 3,000 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని అర్ధరాత్రి వేళ విడుదల చేశారు. యూట్యూబర్ ధ్రువ్ రాఠీని కూడా శనివారం రాత్రి పొద్దుపోయాక పోలీసులు విడుదల చేశారు.సిజెపి అగ్రనేతలు విడుదలైనప్పటికీ, ఢిల్లీ వ్యాప్తంగా ఇంకా పోలీసుల పహారా కొనసాగుతోంది. రాజధానిలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండటానికి ముందుజాగ్రత్త చర్యలు కొనసాగిస్తున్నామని అధికారులు తెలిపారు. మరోవైపు, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారని విమర్శిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ నేతలు తమ పోరాటాన్ని చట్టబద్ధంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## ఏల్లినో ప్రభావ పరిస్థితి ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి
## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 :(విజన్ ఆంధ్ర) రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఖమ్మం లోని తన వ్యవసాయ క్షేత్రం నుండి మరియు హైదరాబాద్ లోని సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఇతర కార్యదర్శులతో కలిసి రాష్ట్రంలోని అన్ని రైతు వేదికలో కలెక్టర్లు అదనపు కలెక్టర్లు రైతులు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామీణ అభివృద్ధి శాఖ ఉద్యానవన శాఖ పశు సంవర్ధక ఇతర అధికారులతో రాబోయే ఎల్ లినో ప్రభావంతో సాగు నీటి త్రాగు నీటి విద్యుత్ వాడకం పశు గ్రాసం వీ బి జి రామ్ జీ పథకం ద్వారా జాలసిరి క్రింద పారం పాండ్ ఇంకుడు గుంతలు నీటి కుంటలు ఊట కుంట నిర్మాణం పై మినిస్టర్ ముందస్తు ఎలినో ప్రభావం వల్ల ఎలా తట్టుకుని ఎలా బయట పడాలని అంశం మీద వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించరు.రాబోయే రోజుల్లో వాతావరణ మార్పుల కారణంగా ఏర్పడే కరువు పరిస్థితులు, నీటి ఎద్దడి, వ్యవసాయ రంగంలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తుమ్మల నాగేశ్వర్ రావు వ్యవసాయ శాఖ మినిస్టర్ అన్నారు . ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పుల ప్రభావం, కరువు ముప్పు, నీటి వనరుల లభ్యత తగ్గడం, విద్యుత్ డిమాండ్ పెరుగుదల వంటి అంశాలపై చర్చించారు. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయం, ఉద్యానవన రంగాలపై దృష్టి: ఆరు తడి



పంటలు తక్కువ సమయంలో చేతికి అందె పంటల సాగు పై రైతులను సిద్ధం చేయాలనీ అని అన్నారు తదితర పంటలపై వాతావరణ మార్పుల ప్రభావం పడకుండా వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు రైతులకు అవసరమైన సూచనలు అందించాలని, నీటి లభ్యత ను భట్టి సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.ఈ సంవత్సరము సాగు నీటి ప్రాజెక్టు లలో 50 శాతం నీరు కూడా రాలేదు అని అన్నారు రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తూ తాగునీటి కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, పెరిగే విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా వ్యవస్థను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో పశువులకు తాగునీరు, దాణా అందుబాటులో ఉండేలా చూడాలని, నీటి కొరత వల్ల మత్స్య సంపదకు నష్టం కలగకుండా సంబంధిత శాఖలు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశాలను ముందుగానే గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు తెలిపారు. అన్ని శాఖలు క్షేత్రస్థాయి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని, విపత్కర పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించేందుకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో ని జన్కపూర్ రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమనికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ తో కలిసి కలెక్టర్ కె హరిత పాల్గొన్నారు ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ , ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరు తడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తక్కువ నీటి వినియోగంతో సాగు చేసే పంటలను ఎంచుకొని, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే వీజీ రామ్ జీ పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు . ఈ సందర్బంగా ప్రశాంత్ రాంమోహన్ ఆదర్శ రైతులు ఆరు తడి పంటల పై వచ్చే లాభాలను వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి బి దత్తరవు వ్యవసాయ, అధికారి వెంకటి ఉద్యానవన శాఖ అధికారి , నదిమ్ వుద్దీన్ పశుసంవర్ధక, మత్స్య, ఇరిగేషన్, విద్యుత్, శాఖల అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ కొనుగోలు, విక్రయాలపై ఆసిఫాబాద్ పోలీసుల కఠిన చర్యలు

**నలుగురు నిందితుల అరెస్ట్, 150 గ్రాముల గంజాయి స్వాధీనం**

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12:( విజన్ ఆంధ్ర) జిల్లా ఎస్పీ శ్రీమతి నితికా పంత్, ఆదేశాల మేరకు, 11.10.2026 న ఆసిఫాబాద్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం. బోజ్జి రావుకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, పోలీసు సిబ్బంది ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించగా గాజుల అజయ్, నాగపురి విష్ణు అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు 100 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.విచారణలో వారు ఈస్‌గాం గ్రామానికి చెందిన సుజీత్ మండల్ వద్ద నుంచి గంజాయిని కొనుగోలు చేసినట్లు వెల్లడించినట్లు తెలిపారు. అనంతరం గుండి ఫ్లైఓవర్ వద్ద తనిఖీలు నిర్వహించగా, మాచర్ల అశోక్, బోయిరె వినేష్ అనే మరో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అశోక్ వద్ద నుంచి సుమారు 50 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరు గంజాయిని విక్రయించి డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఉన్నట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ఈ రెండు ఘటనల్లో మొత్తం 150 గ్రాముల ఎండు గంజాయిని, సుమారు రూ.7,500 విలువైన మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఞా-1 నుంచి ఞా-4 వరకు పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసి పైన తెలిపిన నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి గౌరవ న్యాయ స్థానం ముందు హాజరు పరుచగా 14 రోజుల రిమాండ్ విదిశించినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎన్. రవి గారు తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ కొనుగోలు, విక్రయాలు, రవాణాకు పాల్పడవద్దని, ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆసిఫాబాద్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సేతు యాప్ ద్వారా ఇంటి నుండే దరఖాస్తు

### జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12:( విజన్ ఆంధ్ర)జిల్లాలోని ప్రజలు ప్రజాసేతు యాప్ వాట్సప్ నం.7569986036 కు తమ సమస్యలపై ఇంటి నుండే సందేశాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్ లతో కలిసి ప్రజాసేతు యాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆదేశాల ప్రకారం ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడం, ప్రజా సమస్యల పరిష్కార ప్రక్రియను సులభతరం చేయడం, ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా చేయడం లక్ష్యంగా ప్రజాసేతు యాప్‌ను ప్రారంభించడం జరిగిందని, ప్రజలు ఇంటి వద్ద నుండి తమ సమస్యలపై ప్రజాసేతు యాప్, వాట్సాప్ నం.7569986036 ద్వారా ప్రభుత్వ కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ప్రభుత్వ సేవలను మరింత సులభంగా పొందేందుకు ఈ విధానం దోహదపడుతుందని తెలిపారు. దూర ప్రాంతాలలో నివసించే ప్రజలకు, ప్రయాణం చేయడానికి ఇబ్బందులు ఎదుర్కొనే వారికి ప్రజాసేతు సేవలు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. తమ దరఖాస్తు స్థితిగతులు, పరిష్కారాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం,




వారి సమస్యలను సులభంగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశాన్ని కల్పించడం లక్ష్యంగా ప్రజాసేతు సేవలు ఉపయోగపడతాయని తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక వెబ్‌సైట్‌ను హ్ట్ర్జూం://ిఎఝింఅటుఝిఎ.అఅ అందుబాటులోకి తీసుకువచ్చిందని, ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవడం ద్వారా ప్రజల నుంచి అందే ఫిర్యాదులను సమర్థవంతంగా స్వీకరించి, సంబంధిత సమస్యలను గుర్తించి, పరిష్కార ప్రక్రియను మరింత సులభతరం చేయడమే కాకుండా ప్రభుత్వ సేవలలో పారదర్శకతను పెంపొందించడం, ప్రజా సమస్యల పరిష్కారంలో జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జిల్లా ప్రజలు ప్రజా సేతు యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12:( విజన్ ఆంధ్ర)ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చే అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆసిఫాబాద్ మండలం తుంపెల్లి గ్రామానికి చెందిన షేక్ జావిద్ తనకు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చింతల మానేపల్లి మండలం బాబాసాగర్ గ్రామానికి చెందిన బొబ్రగడే మచిందర్ తాను బూరుగూడ గ్రామంలో గల బిఈడి కళాశాలలో బి ఈ డి పూర్తి చేశానని, టి.సి. ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కెరమెరి మండలం చౌపన్ గూడ గ్రామానికి చెందిన ఆత్రం రాము తాను కె ఫారం కొరకు దరఖాస్తు చేసుకున్నానని, జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వాంకిడి మండలం తేజపూర్ గ్రామానికి చెందిన వైరగడే వెంకటేష్ తాను ప్రధానమంత్రి స్వయం ఉపాధి పథకం క్రింద డైరీ ఫారం నిర్మాణానికి దరఖాస్తు చేసుకున్నానని, గ్రామపంచాయతీ నుండి ఎన్ ఓ సి ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కౌటాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన అల్లూరి చైతన్య తనకు దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్- టి మండలం లక్ష్మీపూర్



గ్రామానికి చెందిన సాన తిరుపతి తన భూమిని ఇతరులు అక్రమంగా పట్టా మార్పిడి చేసుకున్నారని, ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, పెండింగ్ లో ఉంచకూడదని తెలిపారు.అనంతరం ప్రజావాణి కార్యక్రమానికి గైర్హాజరు అయిన 30 మంది జిల్లా అధికారులకు షో కాజ్ నోటీసులు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ప్రతి ప్రభుత్వ శాఖ జిల్లా అధికారి తప్పనిసరిగా హాజరు కావాలని, సరైన సమాచారం లేకుండా గైర్హాజరు అయినట్లయితే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## వడ్లకొండ గ్రామంలో మహిళా సంఘాల భవన నిర్మాణ పనులకు శ్రీకారం



వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12(విజన్ ఆంధ్ర);-గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంతోపాటు, వారి సమావేశాలకు అనువైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామంలో మహిళా సంఘాల భవన నిర్మాణానికి సోమవారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వం ఈ భవన నిర్మాణం కోసం రూ.10 లక్షల నిధులు కేటాయించగా, విబి రాంజీ పథకం ద్వారా నిర్మాణ వ్యయాన్ని భరించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ డెక్క సునీత కుమార్, సొసైటీ చైర్మన్ అత్తి కుమారస్వామి, ఉపసర్పంచ్ బాల్లే రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు భవన నిర్మాణ స్థలంలో ముగ్గు పోసి, కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళా స్వయం సహాయక సంఘాల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తోందన్నారు.నూతనంగా నిర్మించనున్న వీవో బిల్డింగ్ ద్వారా మహిళా సంఘాల సభ్యులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమావేశాలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. భవనం అందుబాటులోకి వస్తే మహిళా సంఘాల కార్యకలాపాలకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వల్లందాసు రాజు, నరుకుడు సాంబరాజు, రావుల యాకలక్ష్మి, యాకూబ్ పాషా, రజిత, మౌనిక, సతీష్, ఏపీఎం రాజీరు, సీసీ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి, జిపిఓ వెంకటయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు అనిల్ కుమార్, నరుకుడు రవి, జుట్టుకొండ రమేష్, మాజీ డైరెక్టర్ వల్లందాస్ రంగయ్య, చిన్న రంగయ్య, వల్లందాసు వెంకన్న, మహిళా సంఘాల నాయకులు, సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు

### 251 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు
### సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో):ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో కొనుగోళ్లు, సీఎంఆర్ డెలివరీపై సమీక్ష నిర్వహించారు.జిల్లాలో ఐకేపీ ద్వారా 123, పీఏసీఎస్ ద్వారా 122, మెప్మా ఆధ్వర్యంలో 6 కేంద్రాలు కలిపి మొత్తం 251 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.2025--26 ఖరీఫ్, యాసంగి సీజన్లకు సంబంధించిన సీఎంఆర్ డెలివరీపై ప్రత్యేక దృష్టి సారించాలని, పౌరసరఫరాల శాఖ అధికారులు రోజువారీ పర్యవేక్షణతో డెలివరీ వేగాన్ని పెంచాలని ఆదేశించారు. నిర్దేశిత ప్రణాళిక ప్రకారం పనులు పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సహకార శాఖ అధికారి రామకృష్ణ, పౌరసరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పయ్యావుల కేశవ్ ప్రగతి నివేదిక

అక్టోబరు 12 ఆంధ్రప్రదేశ్‌లో పాలనా పారదర్శకత, క్షేత్రస్థాయి ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా కూటమి ప్రభుత్వం సరికొత్త వ్యూహంతో ముందుకు సాగుతోంది. అందులో భాగంగా, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తన నియోజకవర్గంలో చేపట్టిన వివిధ ప్రగతి కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన పుస్తకాన్ని ఉరవకొండ అభివృద్ధి నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు స్వయంగా అందజేశారు. అమరావతిలో జరిగిన ఈ భేటీలో నియోజకవర్గ పరిధిలోని తాజా రాజకీయ, అభివృద్ధి అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు.ఉరవకొండ నియోజకవర్గంలో జరిగిన పనులన్నింటినీ క్రోడీకరిస్తూ పుస్తక రూపంలో నివేదికను తీసుకురావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. తోటి ప్రజాప్రతినిధులకు, ఎమ్మెల్యేలకు పయ్యావుల కేశవ్ ఒక ఆదర్శంగా నిలిచారని సీఎం ఈ సందర్భంగా కొనియాడారు.

## రష్యా - ఉక్రెయిన్ మధ్య ఇంధన రంగ కాల్పుల విరమణకు అంగీకారం డోనాల్డ్ ట్రంప్

న్యూయార్క్‌! రష్యా - ఉక్రెయిన్ మధ్య ఇంధన రంగంలో కాల్పుల విరమణకు అంగీకారం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ ప్రకటనను ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ స్వాగతించారు. ఇది అందరికీ మంచి వార్త అని వెల్లడించారు. రష్యా ఇంధన మౌలిక సదుపాయాలపై దాడి చేయకుండా ఉండేందుకు ఉక్రెయిన్ సిద్ధంగా ఉందని అన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసిన మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ సర్పంచ్ ఐరెని నరసయ్య



కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 12(విజన్ఆంధ్ర) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ గృహ ప్రవేశానికి హాజరై నర్రాగుల లావణ్య శ్రీనివాస్ దంపతులకు నూతన వస్త్రాలను మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ సర్పంచ్ ఐరెని నరసయ్యలు అందజేశారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, సహకారంతో దోమకొండ మండలానికి 122 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. దోమకొండ 44 అంబర్పేట్ 20 అంచనూర్ 5 చింతామణి పల్లి 6 గొట్టుముక్కల 6 లింగు పల్లి 3 ముత్యంపేట్ 21 సంగమేశ్వర్ 17 మంజూరైనట్లు వివరించారు కార్యక్రమంలో దోమకొండ సింగిల్ విండో చైర్మన్ అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సీతారాశీ మదు ఇందిరమ్మ కమిటీ సభ్యులు నర్సింలు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల ప్రహల్లాధరెడ్డికి అరుదైన గౌరవం..!

**ఆర్గానిక్ వ్యవసాయంలో ఉత్తమ రైతుగా ఢిల్లీలో అవార్డు.**

**జిల్లా కలెక్టర్, డిఈఓ, సైంటిస్ట్ ల సమక్షంలో అవార్డు ప్రధానం**

**దేశ వ్యాప్తంగా వంద జిల్లాల్లో గద్వాల జిల్లా తరపున ఎంపికైన రైతు ప్రహల్లాధ రెడ్డి**



గద్వాల అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఉప్పల గ్రామానికి చెందిన ప్రహల్లాధ రెడ్డి( మాజీ ఎంపీపీ) కి ఢిల్లీలోలి అరుదైన గౌరవం దక్కింది. ప్రధాన మంత్రి ధన - దాన్య కృషి యోజన పథకం అమలులో భాగంగా ఆయనకు ఈ అవకాశం దక్కింది. ఆర్గానిక్ వ్యవసాయంలో దేశ వ్యాప్తంగా 100 జిల్లాల్లో పురోగతి సాధించిన వంద మంది రైతులను ప్రభుత్వం ఎంపిక చేసింది. తెలంగాణ రాష్ట్రం, జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ఆర్గానిక్ వ్యవసాయంలో ఈయనను కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఢిల్లీలోని నేషనల్ అగ్రికల్చర్ సైన్స్ కాంప్లెక్స్ లో సోమవారం (12-10-2026) జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా, డిఈఓ. వీరప్ప , సైంటిస్ట్ అర్చన ల సమక్షంలో ప్రహల్లాధ రెడ్డి కి కేంద్ర ప్రభుత్వం అవార్డును అందజేసింది. 10 ఏళ్లుగా ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్న తనను గుర్తించిన ప్రభుత్వానికి , అధికారులకు ఆయన ధన్యవాదములు తెలిపారు. ఈ అవార్డు తనకు మరింత బాధ్యత పెంచిందన్నారు. ఆర్గానిక్ వ్యవసాయంలో ఇంకా పురోగతి సాధించేందుకు కృషి చేస్తానన్నారు.తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రహల్లాధరెడ్డి కి ఈ అరుదైన గౌరవం లభించడంతో రైతలు, మిత్రులు, రాజకీయ ప్రముఖులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## సరస్వతి నగర్ కు మంచినీటి సౌకర్యం కల్పించండి

నారాయణపేట, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) నారాయణపేట పట్టణంలోని మూడో వార్డులో సరస్వతి నగర్ కాలనీకి మంచినీటి సౌకర్యం కల్పించాలని వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ కాలనీవాసులతో కలిసి జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 6నెలల నుండి సరస్వతి నగర్ లో మంచినీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంచినీటి సరఫరా చేసేందుకు కృషి చేయాలని అన్నారు కాలనీలో 100 నుండి 150 కుటుంబాలు ఉన్నాయని గత ఆరు నెలల ముందు కాలనీకి మిషన్ భగీరథ పైప్ లైన్ వేశారు భగీరథ పైప్ లైన్ లో మంచినీటి రావడంలేదని ఆమె తెలిపారు. సరస్వతి నగర్లో నెలకొన్న నీటి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సరస్వతి నగర్ కాలనీవాసుల పాల్గొన్నారు.

## జపాన్ ఉద్యోగాలకు తెలంగాణ యువతకు శిక్షణ




హైదరాబాద్, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) : జపాన్లో ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తామని కార్మిక శాఖ మంత్రి డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఐదేళ్లలో 45 లక్షల మందికి శిక్షణ లక్ష్యమన్నారు. నగరంలో జరిగిన హైదరాబాద్ జపాన్ ఫెస్టివల్-26లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 169 జపాన్ కంపెనీలు పనిచేస్తున్నాయని, టామ్ కామ్ ద్వారా 16 దేశాల్లో 14,500కు పైగా ఉద్యోగావకాశాలు కల్పించామని మంత్రి తెలిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఐటీ, ఫార్మా, బయోటెక్నాలజీ, తయారీ రంగాల్లో జపాన్తో సహకారానికి అవకాశాలు ఉన్నాయన్నారు. హిరోషిమా ప్రిఫెక్చర్ అసెంబ్లీ చైర్మన్ తకాషి నకమోటో, జపాన్ కాన్సుల్ జనరల్ మునియో తకహాషి, హిరోషిమా వైస్ గవర్నర్ తోరు యోషిమత్సు, మియోషి డిప్యూటీ మేయర్ తెరువో యమజాకి, జె.క్లెయిర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కజుకి తకానో, హైదరాబాద్ జపనీస్ అసోసియేషన్ అధ్యక్షుడు హెచ్.ఫురుటా, కిటోలిట్ రోబోటిక్స్ వ్యవస్థాపకుడు కశ్యప్ వరుణ్, నారా జపాన్ హబ్ వ్యవస్థాపకుడు డా.బి.రామ భద్ర, సహ వ్యవస్థాపకుడు బి.నాగనాథ్ పాల్గొన్నారు. జపాన్ సాంస్కృతిక ప్రదర్శనలు, ఇన్నోవేషన్ హ్యాకథాన్ అవార్డులు ఆకట్టుకున్నాయి.

## ప్రైవేట్ హాస్పటల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సిరి స్పెషాలిటీ హాస్పిటల్ కార్మికులకు మూడు నెలల జీతాలు చెల్లించాలి**

**జిల్లా అధ్యక్షులు బొట్ల చక్రపాణి డిమాండ్**



హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) : హనుమకొండ జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులకు జీవో నెంబర్ 6 ప్రకారంగా కనీస వేతనాలు ఇవ్వాలని సిరి స్పెషాలిటీ ఆసుపత్రిలో పనిచేసిన 24 మంది కార్మికులకు మూడు నెలల పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించాలని ప్రైవేట్ హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. ఈ రోజు జిల్లా కలెక్టర్ ని కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూసిరి స్పెషాలిటీ హాస్పిటల్ యజమాన్యం ఇద్దరు వ్యక్తులకు లీజుకు ఇచ్చారు. వారు ఐదు నెలల నడిపి రెండు నెలలు కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా హాస్పటల్ యజమాన్యంతో అగ్రిమెంటు రద్దు చేసుకున్నారు. హాస్పిటల్ యజమాని దగ్గర లీజు దారుల డబ్బులు సుమారు 13 లక్షల పైచిలుకు ఉన్నాయి. 24 మంది కార్మికులకు మూడు నెలల జీతాలు సుమారుగా 4:30 లక్షలు ఇవ్వమని లీజుదారులు చెప్పిన ఆస్పటల్ యజమాని ఇవ్వడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో అతి పెద్ద పండుగ అయిన సద్దుల బతుకమ్మ దసరా లోపైన కార్మికులకు వేతనాలు ఇప్పించాలని కలెక్టర్ గారిని ఆయన కోరారు. అలాగే జిల్లాలో వివిధ హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులకు జీవో నెంబర్ 6 ప్రకారంగా 16 వేల నుండి 20వేల వివిధ క్యాడర్ల కార్మికులకు వేతనాలు ఇవ్వాల్సి ఉండగా అతి తక్కువగా 8 నుండి 11 వేల రూపాయలు మాత్రమే హాస్పటల్ యాజమాన్యాలు, ఏజెన్సీలు చెల్లిస్తున్నాయని ఆయన ఆయన ఆవేద వ్యక్తం చేశారు. వీరికి ఉద్యోగ భద్రత ఈఎస్ఐ పీఎఫ్ ప్రతి 5వ తేదీ లోపు వేతనాల చెల్లింపు వారంతపు, జాతీయ రాష్ట్ర పండుగలు ప్రసూతి లాంటి చట్టబద్ధ సెలవులు అమలు కావడం లేదని ఆయన అన్నారు. వేధింపులు తొలగింపులు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. తక్షణమే వీరి సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలని ఆయన కోరారు. లేనియెడల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. కలెక్టర్ జోక్యం చేసుకొని డిఎండహెచ్ఓ గారికి సమస్య పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బండపల్లి వినయ్ పి విజ్ఞాన్, రాజు ,సాంబయ్య లు పాల్గొన్నారు

## పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో రైతు

**మల్టీపర్పస్ ఇండస్ట్రీయల్ పార్క్ కొరకు భూసేకరణ**

**విద్యుత్ సరఫరా అందక వరి, కంది పంట ఎండు ముఖం**

**భూమి పైసలు రావేమోనని దిగులు చెందిన రైతు దోరమోని పూజవెంకటయ్య**

**చేతిలో నుండి భూమిపాయే, పైసలు రాకపోయే సరికి మనస్థాపం చెంది పురుగుల మందు తాగిన రైతు**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మల్టీపర్పస్ ఇండస్ట్రీయల్ పార్క్ కొరకు భూసేకరణ పనులు చేపట్టారు. అందులో భాగంగా దుద్యాల మండల పరిధిలోగల హకీంపేట గ్రామంలో కూడా రైతుల నుండి భూసేకరణ పనులు ముమ్మరంగా కొనసాగాయి. రాష్ట్ర ప్రభుత్వానికి రైతులు తమ భూములు ఇస్తున్నందున నష్టపరిహారంగా ఒక్క ఎకరానికి 20 లక్షలు, 150 గజాల ప్లాటు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ మేరకు హకీంపేట్ గ్రామ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్ట చెల్లించింది. కానీ, దోరమోని పెద్దరామయ్య కుమారుడు దోరమోని పూజవెంకటయ్యకు రావల్సిన భూ నష్టపరిహారం అందలేదు. ఏ కారణం చేతనో గానీ, ఎవరి ప్రోద్బలంతో గానీ దోరమోని పూజవెంకటయ్యకు భూమి నష్టపరిహారం అందకుండా చేస్తున్నారని అతనితో పాటు కుటుంబ సభ్యులంతా ఆందోళన చెందుతున్నామని మీడియాతో మొరపెట్టుకున్నారు. పురుగుల మందు తాగిన పూజవెంకటయ్యకు భార్య దోరమోని లక్ష్మి, ఇద్దరు కూతుళ్లు, ఒక్క కుమారుడు ఉన్నారు. హకీంపేట్ గ్రామంలో దోరమోని పూజవెంకటయ్యకు సర్వే నంబర్లు 142/ఉ లో 1.24 ఎకరాలు, 142/రు/2లో 0.04 ఎకరాలు, 142/రు/1 లో 1.19 ఎకరాలు, 144/ఆ లో 1.26 ఎకరాలు, 144/ ఇ లో 1.26 ఎకరాలు మొత్తం 6 ఎకరాల 19 గుంటల భూమి ఉన్నదని అతని భార్య దోరమోని లక్ష్మి మీడియాకు తెలిపింది. చేతిలో నుండి భూమిపాయే, నష్టపరిహారం అందకపోవడంతో కుటుంబాన్ని ఎలా పోషించాలోనని మనస్థాపం చెందిన దోరమోని పూజవెంకటయ్య పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల మిషన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స అందిస్తున్న వైద్యులు అతని ఆరోగ్య పరిస్థితిపై పూర్తి భరోసా ఇవ్వలేకపోతున్నారు. హకీంపేట్ గ్రామ సర్పంచ్ రవీంద్ర నర్సింహారెడ్డి వివరణ ప్రకారం ఇద్దరు అన్నదమ్ముల మధ్య గొడవలు ఉన్న కారణంగా ప్రభుత్వము నుండి నష్టపరిహారం అందడం లేదని తెలిపారు. అన్నదమ్ముల మధ్య గొడవలు సద్దుమణిగాక వారికి రావలసిన నష్టపరిహారం తప్పకుండా అందుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. దోరమోని పూజవెంకటయ్య కోర్టు నుండి స్టే తెచ్చుకోవడంతో నష్టపరిహారం ప్రభుత్వ అధికారులు ఇవ్వలేకపోతున్నారని సర్పంచ్ తెలిపారు. కోర్టులో వేసిన పిటిషన్ ను విత్ డ్రా చేసుకుంటేనే నష్టపరిహారం అందుతుందని గ్రామ సర్పంచ్ రవీంద్ర నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. నా వంతు ప్రయత్నం గా వారికి నష్టపరిహారం అందించేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వాధికారులు, రాజకీయ ప్రతినిధులు మానవతా దృక్పథంతో ఆలోచించి ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.

## పి ఎం ధన్ధాన్య కృషి యోజన అమలులో విశిష్ట సేవలకుపేట కలెక్టర్ కు ఉత్తమ అవార్డు

**న్యూఢిల్లీలో వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ ప్రియాంక.**




నారాయణపేట ప్రతినిధి ,అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా లో ప్రధానమంత్రి ధన్ధాన్య కృషి యోజన కార్యక్రమం అమలులో విశిష్ట సేవలు అందించినందుకు జిల్లా కలెక్టర్ ప్రియాంక సోమ వారం న్యూఢిల్లీలో వ్యవ సాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు. వ్యవసా య రంగ అభివృద్ధి, రైతుల సంక్షేమం, ప్రభుత్వ పథకా ల సమర్థవంతమైన అమ లులో జిల్లా యంత్రాంగం చేసిన కృషికి ఈ గుర్తింపు లభించడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూప్రధానమంత్రి ధన్ధాన్య కృషి యోజన లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతులకు ప్రభుత్వ పథకాల ప్రయోజ నాలు అందించడం, వ్యవ సాయ సంబంధిత కార్యక్ర మాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం వంటి అంశాల్లో అధికారులు అంకితభా వంతో పనిచేయడం అభి నందనీయమని పేర్కొన్నారు. జిల్లాలో వ్యవసా య రంగానికి సంబంధిం చిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తూ, సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ అవార్డు సాధనలో భాగస్వాములైన జిల్లా అధికారులందరికీ, వారి బృందాలకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరి సహకారం, కృషి, బాధ్యతాయుతమైన పనితీరు ఈ విజయానికి పునాది అని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే బృంద స్ఫూర్తిని కొనసా గిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు జిల్లా అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లను సాధించాలని ఆకాంక్షించారు. నారాయణపేట జిల్లాకు లభించిన ఈ గుర్తింపు జిల్లా యంత్రాంగానికి మరింత బాధ్యతను పెంచిందని, రానున్న రోజు ల్లో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ఈ అవార్డు ప్రేరణగా నిలుస్తుం దని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏపీఎల్లో మైటీ మరాఠాస్ ఘన విజయం



హైదరాబాద్, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) : ఆర్చరీ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) రెండో సీజన్లో మైటీ మరాఠాస్ తొలి విజయాన్ని నమోదు చేసింది. పీపుల్స్ ప్లాజాలో జరిగిన మ్యాచ్లో చోళ చీఫ్స్ను 6-0తో చిత్తు చేసింది. తొలి రెండు మ్యాచ్ల్లో ఓడిన మరాఠాస్కు ఈ విజయం ఊరటనిచ్చింది. జట్టు కెప్టెన్ మైక్ ష్లొజర్ ఆరు బాణాలతోనూ 10 పాయింట్లు సాధించి సత్తా చాటగా, భారత స్టార్ ఆర్చర్ బొమ్మదేవర ధీరజ్ కీలక సమయంలో రాణించాడు. తొలి సెట్ను 74-73తో, రెండో సెట్ను గెలుచుకుని 4-0 ఆధిక్యంలోకి వెళ్లిన మరాఠాస్, మూడో సెట్ను 74-72తో కైవసం చేసుకుని మ్యాచ్ను ముగించింది. చోళ చీఫ్స్ తరఫున తానిపర్తి చికిత, దీపికా కుమారి, మార్కస్ డిఅల్మేడా ఆశించిన స్థాయిలో రాణించలేక పోయారు.

## బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంజునాథ ఎంపిక



మగనూర్, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) సోమవారం జిల్లా నాయకులు మక్తల్ నియోజకవర్గ మానూర్ మండలం నేడుగం గ్రామ నీకేచెందిన మంజునాథను బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిగా నియామకం పొందిన మంజునాథ మాట్లాడుతూ చిన్నతనం నుండి ఆర్ఎస్ఎస్ ప్రతిమా వర్ష పూర్తిచేసి తర్వాత ఏబీవీపీ లో చేరి మక్తల్ బాగ్ కన్వీనర్ గా సేవలందించారు ప్రజా సమస్యలపై ఎన్నో సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల మనసులను గెలుచుకుంటున్న నాయకుడిగా బిజెపి అధిష్టాన నాయకులు గుర్తించి తనకు పదవి ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకునేందుకు తన వంతు కృషితోపాటు ప్రజలలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించి ప్రజలకు పథకాలు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలను నిరుపేదలకు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వయిస్తానని అన్నారు. తనకు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన బీజేవైఎం నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తానని పేర్కొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) : వివిధ స్థాయిలలో పెండింగ్ ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారం ఐ డి ఓ సి సమావేశం హాలు నందు జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుండి ప్రజా ఫిర్యాదులను స్వికరించారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదులు, వినతులను అధికారులు స్వయంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆద్వర్యంలో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రదాన్యత ఇవ్వాలని ,ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు, సమయానికి హాజరై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి, వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు..ప్రజావాణిలో 110 ఫిర్యాదులు వచ్చాయని, స్వీకరించిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, ఫిర్యాదుల పరిష్కార పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ప్రతి సోమవారం ప్రతి మండలం లో జరిగే ప్రజావాణి కి సంబంధించిన ఫిర్యాదు లపై మండల స్పెషల్ అడికారులు పూర్తి బాద్యత వహించాలని , ఫిర్యాదుల లిస్టు సబ్మిట్ చేయాలని అదికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ లు ఉ మా శంకర్ ప్రసాద్, వెంకటాచారి , జడ్ పి సి ఇ ఓ సుధీర్, జిల్లా అదికారులు , తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ వీధుల్లోకి వచ్చి పోరాటం చేస్తుండు

**– టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ :12(విజన్ ఆంధ్ర)కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సోమవారం సంగారెడ్డి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఐబీ గెస్ట్హౌస్ నుంచి ఓల్డ్ బస్టాండ్లోని అంబేద్కర్ చౌక్ వరకు సాగిన ర్యాలీలో నిర్మలా జగ్గారెడ్డితో పాటు వేలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. "జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి", "మోడీ డౌన్ డౌన్", "రాహుల్ గాంధీ జిందాబాద్" అంటూ ర్యాలీ పొడవునా నినాదాలు చేశారు. అంబేద్కర్ చౌక్కు చేరుకున్న అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, బీజేపీ దొంగ ఓట్లతో అధికారంలోకి వస్తోందని ఆరోపించారు. ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు రాహుల్ గాంధీ వీధుల్లోకి వచ్చి పోరాడుతున్నారని, ఆయనకు మద్దతుగా కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు నిరసనల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. "రాహుల్ గాంధీ ఢిల్లీ రోడ్లపై పోరాడుతుంటే మనం ఇళ్లలో విశ్రాంతి తీసుకోవడం సరైనదేనా? ఆయనకు మద్దతుగా మనమందరం వీధుల్లోకి రావాల్సిందే" అని అన్నారు. తాను ఢిల్లీ వెళ్లగలిగినప్పటికీ, రాహుల్ గాంధీ పోరాటానికి స్థానికంగా సంఘీభావం తెలియజేయాలనే ఉద్దేశంతో సంగారెడ్డిలోనే ఉండి ర్యాలీ నిర్వహించినట్లు వివరించారు. ఓట్ల చోరీ జరుగుతోందని, బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తోందని జగ్గారెడ్డి ఆరోపించారు. ఈ అంశాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కనీసం పది మందికి వివరించి, ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాటం ఆపబోమని రాహుల్ గాంధీ ప్రకటించారని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఆ డిమాండ్ నెరవేరే వరకు సంగారెడ్డిలోనూ నిరసనలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. "రాహుల్ గాంధీ రోడ్డుపై పడుకుని నిరసన తెలిపితే, మనం కూడా అదే విధంగా ఆయనకు మద్దతుగా నిలవాలి" అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## రైతు సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట**

ఊట్కూర్, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర)రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి సతీమణి వాకిటి లలితమ్మ, మక్తల్ మున్సిపల్ చైర్పర్సన్ మానస హన్మంతు అన్నారు. సోమవారం ఊట్కూర్ మండల పరిధిలోని తిప్రాస్పల్లిలో ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి నరసింహతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయానికి సంబంధించిన సేవలు, ప్రభుత్వ పథకాల వివరాలు తెలుసుకునేందుకు రైతు సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో ఇలాంటి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో ఈ ప్రాంతంలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూర్యప్రకాష్ రెడ్డి, సర్పంచ్ విజయలక్ష్మి నరసింహ, ఏవో గణేష్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు యజ్ఞేశ్వర్ రెడ్డి,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఎల్కోటి నారాయణరెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోరం మహేష్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




సిద్దిపేట జిల్లాప్రతినిధి 12 అక్టోబర్ (విజన్ ఆంధ్ర) సిద్దిపేట జిల్లాకలెక్టరేట్ పక్కన గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ కె. హైమావతి సందర్శించి, అక్కడి భద్రతా ఏర్పాట్లు, నిర్వహణ విధానాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఈవీఎంల భద్రత, సీసీ కెమెరాల పనితీరు, భద్రతా సిబ్బంది విధులు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎంలను పటిష్ఠ భద్రత మధ్య భద్రపరచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈవీఎంల గోదాం వద్ద నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలి

## అదనపు కలెక్టర్ మధు మోహన్



గద్వాల అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో)ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసినందున, ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ అన్నారు. సోమవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాదు నుంచి పలువురు ఉన్నతాధికారులతో కలిసి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల్లోని రైతు వేదికల్లో పాల్గొన్న సంబంధిత శాఖల అధికారులు, రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబీ సీజన్లో ఎట్టి పరిస్థితుల్లో రైతులు వరి సాగు చేయవద్దన్నారు. బిందు సేద్యంతో పామ్ తోటలు, కూరగాయలు వంటి స్వల్పకాలిక పంటలను సాగు చేయవచ్చున్నారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, బోర్వెల్స్ రీఛార్జ్, తదితర పనులను చేపట్టి జలవనరులను కాపాడుకోవాలన్నారు. రాష్ట్రంలో 315 మండలాల్లో వర్షపాతం తక్కువగా ఉందని, ప్రభుత్వం త్వరలోనే కరువు మండలాలను ప్రకటిస్తుందన్నారు. వచ్చే వర్షాకాలం నాటికి తాగునీటి సమస్యలు ఉత్పన్నమవ్వకుండా నీటిని పొదుపుగా వాడాలని సూచించారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరాపై సరైన ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. భూగర్భ జల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు గ్రౌండ్ లెవెల్ నివేదికలను అందజేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపడుతుందన్నారు. గద్వాల మండలం చెనుగోనుపల్లి గ్రామ రైతు వేదిక వద్ద అదనపు కలెక్టర్ మధుమోహన్ పలు శాఖల అధికారులు, గ్రామస్తులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ను తిలకించారు. వీసి అనంతరం అదనపు కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలను అనుసరించి రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని తెలిపారు. ఎల్ నినో వంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆరుతడి పంటల సాగుపై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కలిగేందుకు విస్తృతంగా అన్ని మాధ్యమాల ద్వారా, కళాజాత బృందాలతో ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామన్నారు. రైతులు నష్ట పోకుండా ముందస్తుగా అప్రమత్తం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు కృషి చేస్తారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మమ్మ, నీటిపారుదల శాఖ ఇన్చార్జి ఎస్ఈ శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రాజ్ కుమార్, రాజశేఖర్, వ్యవసాయ శాఖ ఏవోలు ప్రతాప్ కుమార్, సాజిద్, ఏఈఓ ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి రామ నర్సింహులు, ఇతర అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ ఎల్లమ్మ చెరువు పై ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి12 అక్టోబర్ (విజన్ ఆంధ్ర)సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల హుస్నాబాద్ నియోజకవర్గంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని హుస్నాబాద్ పట్టణంలో ఎల్లమ్మ చెరువు కట్టపై చేపడుతున్న బతుకమ్మ పండుగ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలోపరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... బతుకమ్మ పండుగకు వచ్చే మహిళలు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చెరువు కట్ట పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, విద్యుత్ దీపాల ఏర్పాటు, బతుకమ్మ నిమజ్జనానికిఅవసరమైనసదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పండుగ సందర్భంగా ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు బందోబస్తు, మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. బతుకమ్మ పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, తాసిల్దార్ లక్ష్మారెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సంధ్యా కిరణ్మయి




గద్వాల అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో)గులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం నిరంతరం మారుతున్న జీవనశైలి, పని ఒత్తిడి, కుటుంబ, సామాజిక పరిస్థితులు మనుషుల మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. అధిక ఒత్తిడి కారణంగ మానసిక సమతుల్యత దెబ్బతిని, ఆలోచనలు, భావోద్వేగాలు, ప్రవర్తనలో ప్రతికూల మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. పతికూల ఆలోచనలు, తీవ్రమైన మనోవేదన, నిరంతర విచారం, అలసట, ఏ పనిపైన ఆసక్తి లేకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఇటువంటి సమస్యలు ఎదురైనప్పుడు వాటిని దాచిపెట్టకుండ కుటుంబ సభ్యులతో పంచుకోవాలని, అవసరమైనప్పుడు మానసిక ఆరోగ్య నిపుణులను సంప్రదించి తగిన చికిత్స, సలహాలు పొందాలని తెలిపారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 10వ తేదీన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించడం ద్వార మానసిక ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, మానసిక సమస్యలపై ఉన్న అపోహాలు, వివక్షను తొలగించడం, బాధితులకు సకాలంలో సహాయం అందించడం ప్రధాన ఉద్దేశమని వివరించారు. ముఖ్యంగ, తీవ్రమైన మానసిక ఆందోళనకు గురవుతున్నవారు లేదా ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు కలుగుతున్నవారు ఏమాత్రం ఆలస్యం చేయకుండ సహాయం పొందాలని సూచించారు. మానసిక ఆరోగ్య సమస్యలపై ఉచిత సలహాలు, కౌన్సెలింగ్ కోసం టెలి-మానస్ ఉచిత హెల్ప్‌లైన్ నంబర్ 14416 కు కాల్ చేయవచ్చని తెలిపారు. మానసిక సమస్యలకు సకాలంలో సహాయం పొందడం ద్వార పరిస్థితిని మెరుగుపరుచుకోవచ్చని, మానసిక ఆరోగ్యం కూడ శారీరక ఆరోగ్యంతో సమానంగ ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఓ.డా. అస్గర్ అలీ, సైకియాట్రిస్ట్ డా. ప్రదీప్ కుమార్, ఎస్ఓ.తిరుమల్ రెడ్డి, డిపిహెచ్ఎన్ఓ.వరలక్ష్మి, డివిఎల్ఎం. నరేందర్ బాబు, ఇన్‌చార్జి డిఈఎంఓ.హీర్యానాయక్, నరసయ్యతో పాటు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గద్వాలలో చెన్నై షాపింగ్ మాల్ ను ప్రారంభించినప్రముఖ సినీ తార మిరాయి హీరోయిన్ రితిక నాయక్



గద్వాల అక్టోబర్ 12( విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి నటువంటి ప్రముఖ సినీ తార మిరాయి హీరోయిన్ రితిక నాయక్ ప్రారంభించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూగద్వాల పట్టణంలో చెన్నై షాపింగ్ మాల్ ఏర్పాటు చేయడం మరియు ఇట్టి కార్యక్రమానికి నన్ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేయించిన యజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ షాపింగ్ మాల్ లో అన్ని తరగతుల ప్రజలకు సరసమైన ధరలతో, వస్త్ర వ్యాపారంలో నాణ్యతతో కలిగిన వస్త్రాలను ప్రజలకు విక్రయించడంలో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నది ఈ సంస్థ అని కొనియాడారు. ఈ గద్వాల పట్టణం గద్వాల పట్టు చీరలకు ప్రపంచవ్యాప్తంగా ఎంతగానో ప్రాచుర్యం పొందినదని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ నూతన చెన్నై షాపింగ్ మాల్ లో దసరా, దీపావళిపండుగలకు వస్త్రాలను ఖరీద్ చేసి సంస్థను దినదినాభివృద్ధి చెందేటట్లు చేయగలరని కోరుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు, జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

### ప్రజావాణికి 10 ఫిర్యాదులు.. అదనపు ఎస్పీ కే. శంకర్



గద్వాల అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు ఎస్పీ కే. శంకర్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఆయనకు వివరించరు. ఈ సోమవారం మొత్తం 10 ఫిర్యాదులు స్వీకరించామని అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతోంది. ప్రజలు తమ సమస్యలను పోలీస్ అధికారుల దృష్టికి తీసుకువచ్చి, న్యాయమైన పరిష్కారం పొందేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, మంగళవారం నుంచి శనివారం వరకు పని దినాల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించబడుతుంది. సోమవారం అందిన ఫిర్యాదుల వివరాలు:
వేధింపులకు సంబంధించి -- 01,గొడవలకు సంబంధించి -- 02,భూ వివాదాలకు సంబంధించి -- 06,మోసానికి సంబంధించి -- 01,మొత్తం ఫిర్యాదులు -- 10 స్వీకరించామని తెలిపారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పురోగతిని జిల్లా పోలీసు కార్యాలయం నుంచి నిరంతరం పర్యవేక్షిస్తున్నామని అదనపు ఎస్పీ తెలిపారు. ప్రతి ఫిర్యాదుదారుడికి న్యాయం జరిగేలా పోలీస్ శాఖ కట్టుబడి పనిచేస్తుందని హామీ ఇచ్చారు.

# ప్రజా సంరక్షణే ప్రథమ లక్ష్యం

**అర్హులైన ప్రతి లబ్ధిదారునికి స్మార్ట్ రేషన్ కార్డ్ అందజేత**

**4వ వార్డులో మొత్తం రేషన్ కార్డులు 640 కాగా, అందులో పాతవి 520, కొత్తవి 120**

**4వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ షబ్బీర్ హుస్సేన్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) : వార్డు అభివృద్ధి కొరకు నా శక్తివంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తానని 4వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ షబ్బీర్ హుస్సేన్ అన్నారు. అనునిత్యం వార్డులో తిరుగుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల శివారెడ్డి పెట్ కు చెందిన నాల్గవ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కౌన్సిలర్ మాట్లాడుతూ, వార్డులో మొత్తం రేషన్ కార్డులు 640 కాగా, అందులో పాతవి 520, కొత్తవి 120 అర్హులైన లబ్ధిదారులకు అందజేశామని ఆయన స్పష్టం చేశారు. నేటి వరకు 470 స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశామని పేర్కొన్నారు. వార్డు ప్రజలకు ఏ ఇబ్బంది రాకుండా చూసుకుంటానని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. వార్డు ప్రజలకు ఏ అవసరం ఉన్న వెంటనే నన్ను సంప్రదించాలని ఆయన కోరారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం రాత్రింబగళు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రషీద్, షేక్ మొహమ్మద్ గఫర్ అలీ, రేషన్ డీలర్ ముజహద్ అలీ, కోటి గారి శివరాజ్, మధు, ఎండి షఫీ, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను నిర్లక్ష్యం చేసే అధికారులపై వేటు తప్పదు

**జిల్లా కలెక్టర్ కె.హైమావతి**




సిద్దిపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) సిద్దిపేట జిల్లా సంయుక్త కలెక్టర్ భవనంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వివిధ సమస్యలపై 91 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగప్రజలనుండిస్వీకరించిన దరఖాస్తులనుసంబంధిత శాఖల అధికారులకు అందజేసి ఆయా దరఖాస్తుల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తు తో పాటు ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను కూడా వెంట వెంటనే పరిష్కరించాలని, మండల స్థాయిలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించినదరఖాస్తులను శాఖల వారీగా జిల్లా అధికారులు పర్యవేక్షించి త్వరగా వాటిని కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకొని నివేదికలోఅందజేయాలనిఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ నాగరాజమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ దాస్ ఆశయాలు నేటికీ చిరస్మరణీయం

**మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**ఘనంగా బీఆర్ భగవాన్ దాస్ 23వ వర్ధంతి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) : ప్రముఖ కార్మిక నాయకులు, కమ్యూనిస్టు యోధుడు బీఆర్ భగవాన్ దాస్ ఆశయాలు నేటికీ చిరస్మరణీయం అని మాజీ ప్రభుత్వ చీఫ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం బీఆర్ భగవాన్ దాస్ 23వ వర్ధంతి కార్యక్రమాన్ని హనుమకొండలోని బీఆర్ భగవాన్ దాస్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులతో కలిసి వినయ్ భాస్కర్ భగవాన్ దాస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో వినయ్ భాస్కర్ మాట్లాడుతూ భగవాన్ దాస్ భౌతికంగా దూరమై 23 ఏండ్లు గడిచినా ఆయనను నేటికీ ప్రజలు స్మరించుకుంటూనే ఉన్నారని అన్నారు. నీతి, నిజాయితీ, నిబద్ధతతో ప్రజల కోసం పనిచేసిన బీఆర్ ఆశయాలు నేటికీ చిరస్మరణీయం అన్నారు. కార్మిక సమస్యలపై నిరంతరం కృషి చేసిన బీఆర్ భగవాన్ దాస్ సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి చేశారని అన్నారు. ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించారని, ఆయన కాపాడిన స్థలంలోనే నేడు కాళోజీ కళాక్షేత్రం నిర్మించడం జరిగిందని చెప్పారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ స్థాపించి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని పోరాడారని గుర్తు చేశారు. నగరంలో పేదల ఇండ్ల స్థలాల కోసం, గుడిసె వాసులకు పట్టాల కోసం సిపిఐ ఆధ్వర్యంలో భగవాన్ దాస్ ఉద్యమించారని అన్నారు. ఆయన ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్,జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, ఎన్. రాజమౌళి, ఏదునూరి వెంకట్రాజం,ఏశబోయిన శ్రీనివాస్,బత్తిని సదానందం, మాలోతు శంకర్, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, భగవాన్ దాస్ కుమారులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ బి. రాజ్ సిద్దార్థ, బీఆర్ లెనిన్, మాజీ కార్పొరేటర్ లు మంచాల స్వామిచరణ్, జోరిక రమేష్,సారంగపాణి, జర్నలిస్టు నాయకులు పివి మదన్ మోహన్, తోట సుధాకర్, బొల్లారపు సదయ్య, బొడిగె శ్రీనివాస్,ఎండి నయీం తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర)సైబర్ నేరాల పట్ల ప్రజలు తీవ్ర అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ పిలుపునిచ్చారు. సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నిర్వహించిన సైబర్ క్రైమ్ అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా సీపీ రష్మి పెరుమాళ్ తన స్వంత అనుభవాన్ని పంచుకుంటూ.. తనకు కూడా ఒకసారి అనుమానాస్పద కాల్ వచ్చిందని, ముఖ్యమైన పార్శిల్ డెలివరీ చేయాల్సి ఉందని చెప్పి, షేర్ చేసిన నంబర్‌కు వచ్చిన పిన్ లేదా ఓటీపీ కోరారని తెలిపారు. ఏదైనా వస్తువును ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసినప్పుడు, అది డెలివరీ అవుతుందనే ఆలోచనలో ఉన్నప్పుడు లేదా పనుల్లో బిజీగా ఉన్నప్పుడు ఇలాంటి కాల్స్ వస్తే, అజాగ్రత్త వహించి పిన్ లేదా ఓటీపీ తెలియని వ్యక్తులకు తెలుపవద్దని సూచించారు. పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు: ఒకవేళ పొరపాటున ఫోన్ లిఫ్ట్ చేసినా, సంభాషణను ఎక్కువసేపు పొడిగించవద్దు. మీ బ్యాంక్ ఖాతాలకు బలమైన పాస్‌వర్డ్‌లను కనెక్ట్ చేసుకోండి. వాటిని ప్రతి కొన్ని నెలలకొకసారి క్రమం తప్పకుండా మారుస్తూ ఉండండి. ఈ నెల సైబర్ నేరాల మాసం థీమ్ కూడా ఇదే అంశంపై ఆధారపడి ఉంది అని తెలిపారు. ఎటువంటి లింక్ వచ్చినా, ఒక క్షణం లిఆగిలి, అది దేని గురించో లిఆలోచించినలి తర్వాతే తదుపరి చర్య తీసుకోవాలి. చిన్న చిన్న జాగ్రత్తల ద్వారా మిమ్మల్ని,మీకుటుంబాన్ని భారీ ఆర్థిక నష్టాల నుండి కాపాడుకోవచ్చు అని సూచించారు. ఈ తరహా అవగాహనను మీ బంధువులు, స్నేహితులు, ఇతువులకు కూడా చేరవేయాలని కోరారు. కుటుంబంలోని చిన్న పిల్లలు, యువకులు పెద్దల మొబైల్స్ వాడుతూ తెలియని లింక్స్ క్లిక్ చేయడం, సురక్షితం కాదని ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించడం వంటివి గమనిస్తూ ఉండాలని సూచించారు. పబ్లిక్ ప్రదేశాలలో లేదా ప్లాట్‌ఫారమ్‌లలో వై-ఫై ఉపయోగించడం వల్ల మొబైల్ ఫోన్లు సైబర్ దాడికి గురై క్షణాల్లో హ్యాక్ అయ్యే అవకాశం ఉంది. మన మొబైల్ ఫోన్లన్నీ ఆధార్ కార్డుకు, ఆధార్ కార్డు బ్యాంక్ ఖాతాలకుఅనుసంధానించబడి ఉన్నాయని, కాబట్టి సైబర్ హ్యాకర్లకు మన ఖాతా వివరాలు పబ్లిక్ కావడానికి కేవలం కొన్ని నిమిషాలు మాత్రమే పడుతుందని సైబర్ నేరాల పట్ల అవగాహతో ఉండి అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు. సామాజిక మాధ్యమాలను వాడుతున్నప్పుడు మీ నివాస ప్రాంతం, దైనందిన కార్యకలాపాల వివరాలను ఎక్కువగా పోస్ట్ చేయవద్దు. ప్రొఫైల్స్‌ను వీలైనంత వరకు ప్రైవేట్‌గా ఉంచుకోవాలి. వాట్సాప్ స్టేటస్‌లలో మీ కచ్చితమైన అడ్రస్, మీరు ఎప్పుడు, ఎక్కడికి ప్రయాణిస్తున్నారు అనే వివరాలు షేర్ చేయకపోవడం ద్వారా మీ గైర్హాజరీలో జరిగే భౌతిక నేరాలను నివారించవచ్చు. సైబర్ నేరాల బారిన పడినప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా ఢఢఢ.ఛఎఎవతీఛతీఱఎవ.స్త్రశీఱ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. బాధితులు తక్షణమే స్పందించి సమాచారం అందిస్తే మోసపోయిన మొత్తాన్ని రికవరీ చేయడానికి సహాయపడుతుందని తెలిపారు.

## శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామివార్లను దర్శించుకున్న బిజెపి జాతీయ నాయకురాలు, ఎంపీ.డీకే. అరుణమ్మ



అలంపూర్ అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామివార్లను దసరా నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా దర్శించుకున్నారు. అనంతరం మహా మంగళ హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయాల కార్యనిర్వహణాధికారి దీప్తి, అర్చకులు మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ ను పూర్ణకుంభంతో స్వాగతం పలికిఅమ్మవారిని, స్వామివారిని దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు, ఆలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఆర్థిక పురోగతి సాధించడమే లక్ష్యం

### ఢిల్లీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో సామాన్య రైతులు సైతం ఆర్థికంగా పురోగతి సాధించడమే లక్ష్యంగా ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనను అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల ఆదాయ వృద్ధి లక్ష్యంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమంలో భాగంగా ఢిల్లీలో సోమవారం నిర్వహించిన పీఎం డీడీకేవై ఒక సంవత్సరం మైలురాయి వేడుకల్లో జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని అధికారుల బృందం హాజరైంది. సమావేశంలో వివిధ జిల్లాల్లో వ్యవసాయ రంగంలో అమలు చేస్తున్న ఉత్తమ పద్ధతులు, వినూత్న కార్యక్రమాలు, విజయవంతమైన నమూనాలపై అధ్యయనం చేశారు. ముఖ్యంగా వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక సాగు పద్ధతులు, వ్యవసాయ ఉత్పాదకత పెంపు, సాగు ఖర్చుల తగ్గింపు, రైతులకు సాంకేతిక సహకారం అందించడం వంటి అంశాలపై చర్చించారు. వివిధ జిల్లాల్లో విజయవంతంగా అమలవుతున్న కార్యక్రమాలను తెలుసుకుని, వాటిని జోగులాంబ గద్వాల జిల్లాలో స్థానిక అవసరాలకు అనుగుణంగా అమలు చేసే అవకాశాలను పరిశీలించారు.ఈ సమావేశం ద్వారా సేకరించిన అనుభవాలు, ఉత్తమ వ్యవసాయ పద్ధతులను పీఎండీడీకేవై లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాలో అమలు చేయడం ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంపొందించేందుకు చర్యలు తీసుకోనున్నారు.జిల్లా నుంచి ఈ కార్యక్రమంలో డీఏవో వీరప్ప, వ్యవసాయ శాస్త్రవేత్త అర్చన, ప్రగతిశీల రైతు ప్రహ్లాద రెడ్డి పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎసిపి వెంకటేష్



వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12(విజన్ ఆంధ్ర);-వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మామునూర్ ఎసిపి వెంకటేష్ పాల్గొని ప్రారంభించారు అనంతరం ఎసిపి మాట్లాడుతూ అన్నారం షరీఫ్ ప్రముఖ యాత్ర స్థలం కాబట్టి గ్రామంలో నిత్యం పర్యవేక్షణ సీసీ కెమెరాలు ఏర్పాటు చాలా ముఖ్యమన్నారు అదేవిధంగా ప్రమాదాల నివారణ గ్రామంలోని భద్రతకు ప్రాముఖ్యత ఉంటుందని సూచించారు ఇదే స్ఫూర్తితో అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పర్వతగిరి పిఎసిఎస్ చైర్మన్ పిన్నింటి అనిల్ రావు సిఐ సంతోష్ కుమార్ ఎస్సై భోగ ప్రవీణ్ పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సావిత్రి గారు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వెంకటేశ్వరరావు గారు అన్నారం గ్రామ సర్పంచ్ గాడి పెల్లి మహేందర్ గారు ఉప సర్పంచ్ గొడుగు ఏకాంత సారయ్య గారు ఏఎంసి డైరెక్టర్ గొడుగు బిక్షపతి గారు ధూప తండా సర్పంచ్ ధర్మసోత్ తిరుపతి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు భాష బోయిన రామకృష్ణ రాపోలు అనిత రవీందర్ కొండేటి కొమరమ్మ రామచందర్ ముంజంపల్లి నాగరాజు దొంతమాల పవన్ కళ్యాణ్ మరియు రాజబాబు రాధిక జలంధర్ గ్రామ నాయకులు మునుకుంట్ల బాబు రామ్మూర్తి కేదారి జడల కృష్ణ పుడేటి దయాకర్ ఈరగాని అఖిల్ మధుకర్ గ్రామపంచాయతీ కార్యదర్శి నిమ్మల రాజు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది రామచందర్ మహేందర్ యాకయ్య వెంకట సాయిలు కొమరమ్మ లక్ష్మి సుగుణమ్మ మంజుల తదితరులు పాల్గొన్నారు

## యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

### – హన్మకొండ ఏసీపీ నరసింహ రావు

హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర)– ?ఉన్నత చదువులు చదివిన యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని హన్మకొండ ఏసీపీ నరసింహ రావు పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగాలు దొరకడం సాధ్యం కాదని, ఆసక్తి ఉన్న రంగాలలో ఉపాధి అవకాశాలను వెతుక్కొని ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ కొంత మంది అద్భుతాలు సాధిస్తున్నారని, అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా యువతులు స్వయం ఉపాధి వైపు ముందుకు రావటం సంతోషం అన్నారు. చేసే పనిలో నైపుణ్యం, నిబద్ధత కలిగి ఉండాలని, సమస్యలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొని నిలబడాలని కోరారు. సోమవారం హన్మకొండలో టీ 24 షాప్ ప్రారంభం అనంతరం ఐటీ ఉద్యోగాలు వదిలి స్వయం ఉపాధిని ఎంచుకున్న యువతులను ఏసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, నిర్వాహకురాలు మారేపల్లి రమ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పోలీస్ నిఘా మరింత పటిష్టం

## 467 సీసీటీవీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ!

### చుంచుపల్లిలో జిల్లా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం

### నేరాల నియంత్రణ, నేరస్తుల గుర్తింపునకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం: ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్



కొత్తగూడెం బ్యూరో, అక్టోబర్ 13(విజన్ ఆంధ్ర)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అనుమానాస్పద కార్యకలాపాల గుర్తింపును మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇందులో భాగంగా జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సోమవారం చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో ప్రారంభించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సీసీటీవీ కెమెరాలతో పాటు పోలీస్ స్టేషన్లలోని కెమెరాలను ఈ కేంద్రానికి అనుసంధానం చేశారు. ప్రస్తుతం మొత్తం 467 సీసీటీవీ కెమెరాలను కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయడంతో జిల్లా పోలీస్ నిఘా వ్యవస్థ మరింత బలోపేతమైంది.ఈ కేంద్రం ద్వారా వివిధ ప్రాంతాల్లోని పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించవచ్చని, అనుమానాస్పద కార్యకలాపాలను సకాలంలో గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవచ్చని పోలీస్ అధికారులు తెలిపారు. నేరాలు జరిగినప్పుడు సంబంధిత దృశ్యాలను పరిశీలించడం ద్వారా నిందితులను గుర్తించడం, దర్యాప్తును వేగవంతం చేయడం, అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించడం సులభతరం కానుంది.ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్పీ రోహిత్ రాజు అధికారులకు సూచించారు. అవసరమైన ప్రాంతాలను గుర్తించి మరిన్ని సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటిని కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయాలని ఆదేశించారు. నేరాల నియంత్రణలో సీసీటీవీ నిఘా వ్యవస్థ కీలక పాత్ర పోషించేలా చర్యలు చేపట్టాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని స్పష్టం చేశారు.అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణతో పాటు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతును పరామర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

### రైతుల పాలిట శాపంగా మారిన మల్టీ పరస్ ఇండస్ట్రియల్ పార్క్

### రైతుల అనుమతి లేకుండా భూములు లాక్కుంటున్న వైనం

### దుద్యాల మండలం హకీంపేట గ్రామానికి చెందిన దోరమోని పూజవెంకటయ్య పురుగుల మందు తాగిన రైతు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 ( విజన్ ఆంధ్ర ) : రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ కొరకు రైతుల అనుమతి లేకుండా భూములను లాక్కుంటుందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం నియోజకవర్గమైన కొడంగల్ ప్రాంతానికి చెందిన రైతుల పాలిట శాపంగా మారాడని ఆమె మండిపడ్డారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల మిషన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దుద్యాల మండల పరిధిలో గల హకింపేట గ్రామానికి చెందిన దోరమోని పూజవెంకటయ్యను మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ కోర్టులో కేసు నడుస్తుండగా రైతు భూమిని లాక్కోవడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించింది. రైతుల భూములను తీసుకునే ముందు రైతులకు పూర్తిగా నష్టపరిహారం ముందుగా చెల్లించిన తర్వాతనే భూములను తీసుకోవాలని ఆమె హితవు పలికారు. సీఎం సొంత నియోజకవర్గ ప్రజలకే న్యాయం చేయకపోతే రాష్ట్ర ప్రజలకు ఎలాంటి న్యాయ సహాయం అందజేస్తాడని ఆమె ఘాటుగా స్పందించారు. రైతు పండించిన వరి, కంది పంటకు నీరందివ్వకుండా విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో పంట ఎండు ముఖం పట్టిందని ఆమె ధ్వజమెత్తారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆమె భరోసా కల్పించారు. మీకు న్యాయం జరిగే వరకూ కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తోడునీడగా అండగా నిలుస్తాడని ఆమె పేర్కొన్నారు.

## తిరుమలగిరిలో భక్తిశ్రద్ధలతో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

### విగ్రహ దాతలు జమ్మూ రమేష్, శ్రీలత ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు..

### పాల్గొన్న భవానీ మాల స్వాములు



శాలిగౌరారం,అక్టోబర్ 12(విజన్ ఆంధ్ర ప్రతినిది) : శాలిగౌరారం మండలం తిరుమలగిరి గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విగ్రహ దాత జమ్మూ రమేష్, శ్రీలత ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమానికి ప్రధాన పూజారి రామడుగు వెంకట రామశర్మ పూజలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివస్తుండగా,భవానీ మాల ధరించిన స్వాములు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.దుర్గాదేవి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని భక్తులు ప్రార్థిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భవానీ మాల స్వాములు గంధసిరి నాగరాజు, మల్గా రమేష్, బంటు నరేష్, వడ్లకొండ శివ, వడ్లకొండ తరుణ్, గంధసిరి సాయి, వడ్లకొండ చరణ్, గౌర సతీష్, వడ్లకొండ సతీష్, పులిగిల్ల వెంకన్న తదితరులు పాల్గొంటున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు పాల్గొంటూ అమ్మవారి కృపాకటాక్షాలు పొందుతున్నారు.

## ఏపీఎల్‌లో మైటీ మరాఠాస్‌కు హ్యాట్రిక్ విజయం




హైదరాబాద్, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) : ఆర్చరీ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్)లో మైటీ మరాఠాస్ హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసింది. సోమవారం పీపుల్స్ ప్లాజాలో జరిగిన పోరులో చేరో ఆర్చర్స్‌తో 4-4తో సమమైన అనంతరం 'హిట్-ఆర్-మిస్' షూటాఫ్‌లో 2-1తో గెలిచింది. అమన్ సైని, బొమ్మదేవర ధీరజ్ షూటాఫ్‌లో సత్తాచాటగా, అమన్ ఆరు బాణాలతో 60/60 పాయింట్లు సాధించాడు. చేరో తరపున మథియాస్ ఫుల్లర్టన్ మాత్రమే షూటాఫ్‌లో హిట్ సాధించాడు. తొలి సెట్‌లో చేరోకు ఆధిక్యం లభించగా, యశ్దీప్ భోగే, ధీరజ్, ఆసియాడ్ డబుల్ గోల్డ్ మెడలిస్ట్ కుంకుమ్ మోహోద్, అమన్ సైని కీలక పాత్ర పోషించారు. ఈ విజయంతో మైటీ మరాఠాస్, చేరో ఆర్చర్స్ చెరో 6 పాయింట్లతో నిలిచాయి.

# రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

## హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల

### ఢిల్లీలో నిరసన ప్రదర్శనలో పాల్గొన్న ఇనగాల

### ఏఐసీసీ పిలుపుతో కదిలిన తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు




హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 ( విజన్ ఆంధ్ర ) : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను, రాజ్యాంగ సంస్థలను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తోందని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్ర ఎన్నికల సంఘం పక్షపాత వైఖరికి నిరసనగా ఏఐసీసీ మరియు 'ఇండియా' కూటమి ఆధ్వర్యంలో నేడు దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన పార్లమెంట్-సుప్రీంకోర్టు మార్చ్ నిరసన ప్రదర్శనలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు.కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేల పిలుపు మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ మార్గదర్శకత్వంలో హనుమకొండ జిల్లా నుండి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఈ నిరసనకు తరలివెళ్లాయి.ఈ సందర్భంగా ఢిల్లీలో ఇనగాల వెంకట్రామ్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ... ఢిల్లీని మూడు అంచెల బారికేడ్లతో కోటలా మార్చి, వేలాది మంది నిరసనకారులను, యువజన సంఘాల నేతలను పోలీసులు అక్రమంగా డిటైన్ చేసినా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ శ్రేణులు వెనకడుగు వేయలేదని స్పష్టం చేశారు. తదితర జాతీయ నేతలతో కలిసి 24 అక్బర్ రోడ్ నుండి సుప్రీంకోర్టు వైపు సాగిన విపక్షాల భారీ మార్చ్ లో ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని, బరాఖంబ మెట్రో స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక ముసాయిదా సవరణ ప్రక్రియలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. లక్షలాది మంది ఓటర్ల పేర్లను జాబితా నుండి కుట్రపూరితంగా తొలగించారని మండిపడ్డారు. ఈ 'ఓట్ల చోరీ' అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కుట్రపూరితంగా సుమారు 13 కోట్ల మంది ఓటర్లను జాబితాల నుండి తొలగించడం ద్వారా బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మండిపడ్డారు. ఈ ఓట్ల చోరీకి సూత్రధారి అయిన కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ గొంతుకకు తోడుగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం రాజ్యాంగ పరిరక్షణ పోరాటంలో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలో కూడా ఓటర్ల జాబితా సవరణల పేరుతో గతంలో జరిగిన అక్రమాలను తాము క్షేత్రస్థాయిలో ఇప్పటికే ఎండగట్టామని, ఓటు హక్కును కాపాడుకోవడానికి రాహుల్ గాంధీ నాయకత్వంలో తాము ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. కేంద్రంలో ప్రధాని మోదీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని, బ్యాలెట్ పేపర్ విధానాన్ని పునరుద్ధరిస్తేనే ఎన్నికలపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ, ఎంపీ, ఎమ్మెల్యేలు, టిపిసిసి ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కుమురం భీమ్ ఆసిఫాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో యువతకు మాదక ద్రవ్యాల వ్యతిరేఖంగా డివిజన్ స్థాయి వాలీబాల్ పోటీల నిర్వహణ-జిల్లా ఎస్పీ నితికా పంత్




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 :(విజన్ ఆంధ్ర) కొలంబిం ఆసిఫాబాద్ జిల్లా జైనుపూరు మండల కేంద్రంలోని పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించిన అనంతరం మత్తు పదార్థాలకు యువత, ప్రజలు దూరంగా ఉండాలని అవగాహన కల్పించేందుకు పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించిన -జిల్లా ఎస్పీ.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూయువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఐకమత్యం మరియు స్నేహభావాన్ని పెంపొందించే లక్ష్యంతో జైనూర్ పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్నామని జిల్లా ఎస్పీ నితికా పంత్, తెలిపారు.యువత చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని, క్రీడల్లో చురుకుగా పాల్గొంటూ తమ ప్రతిభను వెలికితీయాలని జిల్లా ఎస్పీ సూచించారు.క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలు,క్రమశిక్షణను పెంపొందించడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడతాయని పేర్కొన్నారు.యువత చెడు వ్యసనాలకు, ముఖ్యంగా గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి బారిన పడకుండా తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు.మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితాన్నే కాకుండా కుటుంబం,సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు.
టోర్నమెంట్‌లో పాల్గొన్న 65 జట్ల క్రీడాకారులు తమ తమ గ్రామాల్లో మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ కోరారు.క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో వారికి టీ షర్టులు,క్యాప్‌లను పంపిణీ చేశారు.యువత తమ శక్తి సామర్థ్యాలను సానుకూల మార్గాల్లో వినియోగించుకుంటూ క్రీడలు, విద్య,సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.యువతలో ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు,వారిని చెడు వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు పోలీసుల ఆధ్వర్యంలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు,క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.ఇలాంటి క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు,వారిని మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు కృషి చేసిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ నితికా పంత్,ఐపీఎస్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, జైనూర్ సీఐ రమేష్,వాంకిడి సీఐ వేణుగోపాల్ ఎస్ఐ రవి,కెరమె ఎస్ఐ రాజు, మరియు పోలీస్ సిబ్బంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను బర్తరఫ్ చేయాలి

### రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుంది: డా. పెరుమాండ్ల రామకృష్ణ



హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 ( విజన్ ఆంధ్ర ): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య, రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తోందని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీపీసీసీ నేత డా. పెరుమాండ్ల రామకృష్ణ విమర్శించారు. ఏఐసీసీ పిలుపు మేరకు ఢిల్లీలో నిర్వహించిన మార్చ్ నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారి పిలుపు మేరకు, పీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు వేమ్ నరేందర్ రెడ్డి గారు ఏఐసీసీ ఇంచార్జ్ సచిన్ సావంత్ గారు మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నాయి.ఈ సందర్భంగా డా. పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణల పేరుతో జరుగుతున్న అక్రమాలపై ఎన్నికల సంఘం పారదర్శకంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కు అని, దానిని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉందన్నారు.ఓటర్ల జాబితాలో అక్రమాలపై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, ఓటు హక్కు పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని డా. పెరుమాండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు.

## జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలోనిరసనలు : లక్ష్మీకాంత రెడ్డి



మల్కాజిగిరి, అక్టోబర్ 12, (విజన్ ఆంధ్ర): జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసేవరకు నిరసనలు కొనసాగుతాయని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఓట్ల తొలగింపును నిరసిస్తూ సోమవారం సాయంత్రం ఆనంద్ బాగ్ లో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లక్ష్మీకాంత రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూరాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. తొలగించిన ప్రతి ఓటర్ కు న్యాయం చేసే వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,గుండా నిరంజన్, జీవన్ సతీష్ కుమార్ పిట్టల శ్రీనివాస్, ఏకే మురుగేష్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, వినోద్ యాదవ్ సత్యమూర్తి వైనాల ప్రవీణ్, యూసుఫ్ భాయ్, పిట్టల నాగరాజు, శ్రీకాంత్ ముదిరాజ్,రాందాస్ సంతోష్ ముదిరాజ్, చెన్న రెడ్డి, పార్థు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్ జిత్ గౌడ్, ఆశా,చిత్ర గోకుల్, శారద,పుష్ప లత కనకలక్ష్మి,లక్ష్మీ,సయ్యద్ మబ్బు, బ్రహ్మయ్య రామక్రిష్ణ, రాము,చుంకు శ్రీనివాస్,షకీల్, తదితరులు పాల్గొన్నారు

## తక్కువ ధరలోనే గోల్డెన్ ఇన్ఫ్రా ప్రాజెక్టు వారి దసరా ఆఫర్లు



హైదరాబాద్ : అక్టోబర్ 12;దసరా పండుగను పురస్కరించుకొని తమ గోల్డెన్ ఫార్మ్స్ లో ప్రజల కోసం ఆఫర్లను ప్రకటిస్తున్నామని గోల్డెన్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ డైరెక్టర్ జె . చెన్నకేశవులు తెలిపారు. ఆయన ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో మాట్లాడారు. తమకు వరంగల్ హైవే, నారాయణఖేడ్ ప్రాంతాలలో ప్రాజెక్టులు నిర్వహిస్తున్నామని అన్నారు. వరంగల్ హైవే ఫేస్ వన్ లో ఎకరం, అరెకరం, పావు ఎకరాల్లో కేవలం రెండు లక్షల బడ్జెట్ తో అన్ని సౌకర్యాలు కల్పించి ఇల్లు కట్టుకునేందుకు అనువుగాహౌ విక్రయిస్తున్నట్లు చెప్పారు.హౌ ఇందులో 30 ఫీట్ రోడ్డు, సోలార్, డ్రిప్, ప్లానిటేషన్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.దసరా ఆఫర్ కింద మూడు లక్షల ప్లాటును రెండు లక్షలు చెల్లింపు చేస్తే ఉచిత రిజిస్ట్రేషన్ చార్జీలతో అప్పగిస్తామన్నారు. ఫ్రీ నాలా కనెక్షన్ ఉంటుందన్నారు. కేవలం ముందస్తు 50 బుకింగ్ లకు మాత్రమే వర్తిస్తుందన్నారు. నారాయణఖేడ్ (మండలం) అంగిరిక గ్రామంలో కేవలంహౌ హౌరూ. లక్ష 50 వేలకు ఒక గుంట భూమి, ఉచిత రిజిస్ట్రేషన్ చార్జీలతో అందిస్తామన్నారు. తమకు అమీర్పేట , ఉప్పల్ ప్రాంతాలలో కార్యాలయాలు ఉన్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్నవారు 770 2430519 ను సంప్రదించాలని కోరారు.

## తమిళనాడు రాజకీయ వాతావరణంలో అపూర్వమైన మార్పు

చెన్నై,అక్టోబరు 12 దక్షిణాది రాజకీయాల్లో, ముఖ్యంగా తమిళనాట గత కొన్ని దశాబ్దాలుగా కనిపిస్తూ వస్తున్న ఒక సంప్రదాయానికి ప్రస్తుత పరిణామాలు పూర్తి భిన్నంగా నిలుస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడులో పర్యటించిన ప్రతిసారీ రాజకీయ ఉద్రిక్తత, వ్యతిరేకత సర్వసాధారణంగా జరిగేది. ప్రతిపక్షాలు, కొన్ని ప్రత్యేక సంఘాలు గో బ్యాక్ మోదీ అంటూ నినాదాలు చేయడం, ఆకాశంలో నల్ల బెలూన్లు ఎగరేయడం, రోడ్లపై నల్లజెండాలతో నిరసనలు తెలపడం ఆనవాయితీగా వస్తోంది. కానీ, తాజాగా చెన్నై మెట్రో ఫేజ్–2 ప్రారంభోత్సవం , వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ప్రధాని మోదీ రాష్ట్రంలో పర్యటించిన తీరును పరిశీలిస్తే, తమిళనాడు రాజకీయ వాతావరణంలో అపూర్వమైన మార్పు వచ్చినట్లు స్పష్టమవుతోంది.ఈ సారి ప్రధాని పర్యటనలో ఎలాంటి నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు జరగలేదు చివరికి ఎప్పుడూ వ్యతిరేకించే డీఎంకే సహా ఏ ఇతర రాజకీయ పార్టీ , సంఘం కూడా మోదీ టూర్‌ను వ్యతిరేకిస్తూ నల్లజెండాలు ప్రదర్శించలేదు. ఎయిర్‌పోర్టులో ముఖ్యమంత్రి సీ. జోసెఫ్ విజయ్ స్వయంగా ప్రధానికి ఘనంగా స్వాగతం పలకడం, ఆ తర్వాత ఇద్దరు నేతలు కలిసి ఒకే వేదికపై కనిపించడమే కాకుండా మెట్రో రైలులో కలియతిరగడం వంటి పరిణామాలు రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరిచాయి. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పర్యటన ముగియడం తమిళ రాజకీయాల్లో కొత్త ఒరవడికి నాంది పలికింది.ఈ మౌనానికి, నిరసనల విరమణకు రాజకీయ సమీకరణాలే ప్రధాన కారణం. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలనే కోణంలో అధికార పక్షం వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దం పడుతోంది. కేవలం రాజకీయ విమర్శలు, ఎడతెగని వ్యతిరేకత కంటే రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధి ప్రాజెక్టుల సాధనే ముఖ్యమనే భావన క్రమంగా బలపడుతోంది. గతంలో మాదిరిగా కేంద్ర నాయకత్వంపై అనవసరమైన ప్రతిఘటనను పక్కనపెట్టి, ప్రజా సంక్షేమం, మెట్రో వంటి బృహత్తర ప్రాజెక్టుల భాగస్వామ్యం వైపు రాష్ట్ర నాయకత్వం మొగ్గుచూపడం తమిళనాట వస్తున్న సానుకూల మార్పుకు నిదర్శనం.బీజేపీని సంప్రదాయంగా వ్యతిరేకించే డీఎంకేలోనూ మార్పు వచ్చింది. అలా వ్యతిరేకించినా ప్రయోజనం లేకపోవడంతో సైలెంట్ అయిపోయింది. రాబోయే కాలంలో తమిళనాడు రాజకీయ ముఖచిత్రం ఏ విధంగా మారబోతుందో చెప్పడానికి ప్రధాని మోదీ ఈ తాజా పర్యటన ఒక బలమైన సంకేతంగా నిలిచిందని అనుకోవచ్చు.

# విజయ నగరంలో వైసీపీకి వరస దెబ్బలు

విజయనగరం, ,అక్టోబరు 12 విజయనగరం జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా కీలక నేతలను కోల్పోతూ భారీ షాక్‌లను ఎదుర్కొంటోంది. ఇటీవలే పార్టీ సీనియర్ నేత, బొత్స సత్యనారాయణ బంధువు అయిన మజ్జి శ్రీనివాసరావు వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేయగా, ఆయన వెంటే పలువురు జడ్పీటీసీలు కూడా పార్టీని వీడారు.ఆ దెబ్బ నుంచి కోలుకోకముందే పార్టీకి చెందిన మరికొందరు ముఖ్య నేతలు వరుసగా రాజీనామాలు చేస్తుండటంతో జిల్లాలో వైఎస్సార్‌సీపీ ఖాళీ అవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇటీవల నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే, విజయనగరం జడ్పీ మాజీ చైర్మన్ బడ్డుకొండ అప్పలనాయుడు వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేశారు. పార్టీ అధిష్ఠానం ఆయనను సస్పెండ్ చేసిన కొన్ని గంటల్లోనే ఆయన తన రాజీనామాను ప్రకటించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని, పార్టీని ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలా మార్చేశారని ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. మరొకవైపు కోలగట్ల వీరభద్రస్వామి కూడా పార్టీ మారతారని వినిపించినా ఆయన ఆ ప్రచారాన్ని కొట్టిపారేశారు. తాను కొంత కాలం నుంచి విశాఖలో ఉన్నంత మాత్రాన పార్టీని వీడుతారన్న ప్రచారం సరైనది కాదని ఆయన కొట్టిపారేశారు. తనకు ఇప్పుడు అరవై ఐదేళ్లని, తాను ఇప్పుడు పార్టీ మారి ఏం చేస్తానని ఆయన నవ్వుతూ అనడం కూడా చర్చనీయాంశమైంది. అయితే గతంలో అధికారంలో ఉన్నప్పుడు తన కుమార్తెను మేయర్ పదవికి పోటీ చేయాలని ప్రయత్నించి, ఇప్పుడు ఓటమి చెందిన తర్వాత తాము కొత్తవారికి అకాశం ఇవ్వాలని కోలగట్ల అనడం చర్చనీయాంశమైంది. కోలగట్ల వీరభద్రస్వామి నిజానికి పార్టీని వీడకపోవచ్చు. ఆయన వైసీపీలో ఉండే అవకాశాలు ఉండి ఉండవచ్చు. కానీ ఆయన సమావేశంలో మాట్లాడిన తీరు మాత్రం వైసీపీ నేతలు ఎవరైనా వెళితే సాధారణమేనని కొట్టిపారేయడం కూడా ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. బెల్లం ఉన్న చోటకే ఈగలు ముసురుతాయని, గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ నుంచి అనేక మంది నేతలు తమ పార్టీలోకి వచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ అన్న మాటలు తాను ఎవరు పార్టీని వదిలి వెళ్లినా పట్టించుకోనని మాత్రమే చెప్పినట్లయింది. .. కేవలం విజయనగరం ప్రాంతంలోనే కాదు. బొబ్బిలి, గజపతినగరం నియోజకవర్గాల్లో భారీ చేరికలు టీడీపీ, జనసేనలో ఉంటాయన్న ప్రచారం నడుస్తుంది. అక్టోబర్ మొదటి వారంలో బొబ్బిలి, గజపతినగరం నియోజకవర్గాలకు చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక నాయకులు పార్టీకి గుడ్ బై చెప్పారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కళా వెంకటరావు సమక్షంలో పెద్ద ఎత్తున వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ లో చేరారు.జిల్లాలోని పలు మండలాల్లో ఒకేరోజు వందలాది కుటుంబాలు వైఎస్సార్‌సీపీకి దూరమై కూటమి పార్టీల వైపు మొగ్గు చూపుతుండటంతో విజయనగరంలో వైఎస్సార్‌సీపీ మరింత బలహీనపడుతోంది. ఇక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎక్కువ మంది ద్వితీయ శ్రేణి నేతలు వైసీపీకి దూరమవుతారన్న ప్రచారం జరుగుతోంది. బొత్స సత్యనారాయణవంటి సీనియర్ నేతలున్న ఈ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి నేతలు దూరమవుతుండటంతో కొంత ఇబ్బందికరమైన పరిణామమే. అయితే నేతలు వెళ్లినంత మాత్రాన ఓటు బ్యాంకు మాత్రం చెక్కు చెదరదన్న ధీమాలో వైసీపీ నేతలున్నారు. మరి ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయన్నది చూడాలి.స్థలాలు చూడండి

# ఎమ్మెల్యే బాలరాజు సెటిల్మెంట్

## పవన్ కల్యాణ్ సీరియస్.. అవినీతి ఆరోపణలపై విచారణకు ఆదేశం

పోలవరం,అక్టోబరు 12 పోలవరం జనసేన ఎమ్మెల్యే బాలరాజు సెటిల్మెంట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. పోలవరం జనసేన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తీరులో ఎలాంటి మార్పు రాలేదని, తాజాగా ఆయనపై ఇసుక మరియు మట్టి అక్రమ రవాణా సెటిల్‌మెంట్ల ఆరోపణలు రావడంతో పాటు దానికి సంబంధించిన వీడియోలు కూడా బయటకు రావడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. దీంతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ విచారణకు ఆదేశించారు. విచారణ కోసం హై లెవెల్ కమిటీని నియమించారు. గతంలో జనసేన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై అనేక ఆరోపణలు రావడంతో పవన్ కల్యాణ్ పిలిచి క్లాస్ పీకారు. తాను అమాయకుడినని, తనకు ఏ పాపం తెలియదని బాలరాజు పవన్ ముందే నటించే ప్రయత్నం చేశారు. అయితే పవర్ స్టార్అయిన పవన్ కల్యాణ్ హెచ్చరికలు జారీ చేసి బాలరాజును పంపేశారు. హీరో ముందే నటనలా? అంటూ సొంత పార్టీ నేతలే బుగ్గలు నొక్కుకున్నార... తాజాగా మరొక వీడియో వైరల్ అవుతుండటంతో ఆయన ఇక తప్పించుకునే వీలు లేకుండా పోయింది సెటిల్‌మెంట్ చేస్తూ లక్షల రూపాయలు పంచి పెడుతున్న బాలరాజు వైఖరిపై సొంత పార్టీ నేతలే ఈ వీడియో ను లీక్ చేసినట్లు అర్థమవుతుంది. ఆయన ఇంట్లో నింపాదిగా స్థానిక నాయకులతో కలసి టీ తాగుతూ సెటిల్ మెంట్ చేస్తున్న వీడియో ఎమ్మెల్యే పరిస్థితికి అద్దం పడుతుంది. స్థానిక నాయకుల మధ్య ఇసుక, మట్టి అక్రమ రవాణా పంపకాల గొడవలు వీధికెక్కగా, స్వయంగా ఎమ్మెల్యే బాలరాజు లక్షలాది రూపాయల 5 లక్షల నుండి రూ. 21 లక్షల వరకు డీలింగ్స్ గురించి మాట్లాడిన ఆడియోతో కూడిన వీడియో బయటపడింది. ఎవరెవరికి ఎంత ఇవ్వాలని బాలరాజు చెప్పడం కూడా వీడియోలో వినిపించడంతో పార్టీ పరువు పోలవరం ప్రవాహంలా ఆ ప్రాంతంలో పారినట్లయింది. చిర్రి బాలరాజు తాజా వీడియో బయటకు రావడంతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కమిటీని నియమించారు. ఎమ్మెల్యే వ్యవహారశైలిపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలపై విచారణ జరిపేందుకు పార్టీ తరఫున ఒక హైలెవల్ కమిటీని కూడా నియమించారు. గతంలోనూ ఆయనపై పలు ఆరోపణలు రాగా, తాజాగా వెలుగు చూసిన ఇసుక పంచాయితీ వీడియోలు జనసేన పార్టీకి తలనొప్పిగా మారాయి. చిర్రి బాలరాజు వరసగా ఇలా వివాదాల్లో చిక్కుకోవడం, ఆయనకు సొంత పార్టీ లోనే శత్రువులు ఎక్కువగా ఉండటంతో తరచూ వివాదాల్లో చిక్కుకుంటున్నారు. బాలరాజు ఇప్పుడు ఏం వివరణ ఇచ్చుకుంటారో తెలియదు కానీ, ఆయనకు మాత్రం పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికల్లో మరోసారి టిక్కెట్ ఇవ్వరన్న అభిప్రాయం పార్టీ నేతల్లోనే వ్యక్తమవుతుంది. ఇంత బహిరంగంగా దోపిడీ చేస్తున్న వ్యవహారాన్ని పవన్ కల్యాణ్ సీరియస్ గా తీసుకున్నారని, అయితే స్థానిక సంస్థల ఎన్నికలు ఉండటంతో ప్రస్తుతానికి ఎలాంటి చర్యలు ఉండకపోయినా.. భవిష్యత్ లో మాత్రం బాలరాజుకు రాజకీయంగా ఇబ్బందులు తప్పవంటున్నారు.ఎమ్మెల్యే భార్య పెత్తనం దీనికి తోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే భార్య ఒక పార్టీ నాయకుడిపై దాడి చేయించారన్న ఆరోపణలు రావడం, సీనియర్ నేతలను, జనసైనికులను పక్కనపెట్టి పెత్తనం చెలాయిస్తున్నారని ఫిర్యాదులు వెల్లువెత్తడంతో పవన్ తీవ్ర అసహనానికి గురయ్యారు. అడవితల్లి బాట పేరిట పవన్ కల్యాణ్ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తుంటే, అదే గిరిజన ప్రాంతం నుంచి గెలిచిన

# సుప్రీం మెట్లెక్కిన ఇండియా కూటమి నేతలు

ప్రక్రియలో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ 'ఇండియా' కూటమి నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా 11 మంది సీనియర్ నేతలు సోమవారం సర్వోన్నత న్యాయస్థానంలో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ నేత సౌగతా రాయ్, శివసేన (యూబీటీ) నాయకుడు సంజయ్ రౌత్, సీపీఎం నేత ఎం.ఏ. బేబీ, సీపీఐ నేత డి. రాజా, జేఎంఎం నాయకురాలు మహువా మాఝీ, ఎన్సీపీ (ఎస్పీ) నేత సుప్రియా సూలే, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ నేత ఈ.టీ. మహ్మద్ బషీర్ పిటిషనర్లుగా ఉన్నారు. ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్, ఇతర కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషిలను ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్ ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణకు రావలసి ఉంది.అంతకుముందు ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో రాహుల్ గాంధీ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలపై భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్‌కు లేఖ రాశామని, అయితే అధికారికంగా పిటిషన్ ద్వారా కోర్టును ఆశ్రయించాలని ఆయన సూచించారని రాహుల్ వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ నిష్పాక్షికతపై, ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిపై ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు తమతో కలిసి రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్ష నేతలు సుప్రీంకోర్టు వైపు నిరసన ర్యాలీ చేపట్టారు.విపక్షాల ఆరోపణలు నిరాధారం: బీజేపీ'ఇండియా' కూటమి ఆరోపణలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఈ వివాదాన్ని విపక్షాలు రాజకీయ ప్రదర్శనగా మార్చాయని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గురు ప్రకాశ్ పాశ్వాన్ విమర్శించారు. ఆయన ఐఏఎన్ఎస్‌తో మాట్లాడుతూ, "విపక్షాల ఆరోపణలు పూర్తిగా నిరాధారం. వారు అబద్ధాలు చెబుతున్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ా×=) రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు ఇప్పటికే తీర్పు ఇచ్చింది" అని స్పష్టం చేశారు. అస్సాంలోని సిల్చార్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్‌లలో బ్యాలెట్ పేపర్లతో జరిగిన స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఓడిపోయిందని, దేశవ్యాప్తంగా ఎన్నికల్లో ఓడిపోతున్నందునే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

# రేవంత్ అరాచకాలపై రాహుల్ గాంధీకి ఫిర్యాదు చేస్తా..!

చేపట్టిన రూ. 3,296 కోట్ల విలువైన రేడియల్ రోడ్–2 నిర్మాణ టెండర్లలో భారీ అవకతవకలు జరిగాయని రాజగోపాల్ రెడ్డి ఆరోపిస్తున్నారు.రూ. 600 కోట్లు తక్కువ బిడ్ చేసినా రిజెక్ట్:లి తమ కుటుంబానికి చెందిన సుశీ ఇన్‌ఫ్రా ఢ మైనింగ్ సంస్థ మూడు ప్యాకేజీలకు గాను ఇతర కంపెనీల కంటే రూ. 600 కోట్లు తక్కువకు బిడ్ వేసిందని, అయినా కావాలనే తిరస్కరించారని ఆయన అన్నారు. తమకు ఇస్తే ఆ రూ. 600 కోట్లు ప్రజాధనం మిగిలేదని చెబుతున్నారు.సీఎంఓ నుంచి ఫోన్లు – బెదిరింపులు:లి రేవంత్ రెడ్డి కార్యాలయం నుంచి తమ సంస్థకు ఫోన్ చేసి మరీ "టెండర్ వేయొద్దు" అని చెప్పారని రాజగోపాల్ రెడ్డి సంచలన ఆరోపణ చేశారు. అయినా తాము పోటీలో నిలిచామని తెలిపారు.ఆంధ్రా కంపెనీలకే దోచిపెట్టారు:లి నాగార్జున కన్‌స్ట్రక్షన్స్, దీూ=, +ఖజ అనే మూడు ఆంధ్రా కంపెనీలకే టెండర్లు కట్టబెట్టారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల సొమ్ము దోచుకునేందుకు, కమీషన్లు దండుకునేందుకే ఇలా చేశారని మండిపడ్డారు.ఒక సంతకం సాకుతో కుట్ర:లి ఒక సంతకం లేదనే సాకుతో తమ టెండర్ తిరస్కరించారని, ఆ సంతకాన్ని వెంటనే తెచ్చి ఇచ్చినా మళ్లీ తిరస్కరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కోర్టులో పిటిషన్ వేశానని, ప్రభుత్వం తరఫున సుప్రీం లాయర్ ముకుల్ రోహత్గీని నియమించుకుందని చెప్పారు.వెనక్కి తగ్గను.. సుప్రీంకోర్టుకైనా వెళ్తా:ఈ రేడియల్ రోడ్డు స్కాంపై వెనక్కి తగ్గేది లేదని, అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్తానని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. సింగరేణిలో కూడా మూడేళ్లుగా భారీ అవినీతి జరుగుతోందని, రేవంత్ హయాంలో ఆ సంస్థ మూతపడే దుస్థితికి వచ్చిందని మరో బాంబు పేల్చారు.తెలంగాణ రాజకీయాల్లో హీట్:మంత్రి పదవి దక్కలేదన్న అసంతృప్తితో మొదలైన రేవంత్–రాజగోపాల్ వివాదం ఇప్పుడు వ్యాపార టెండర్ల వరకు వచ్చింది. ఈ వ్యవహారంపై ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు అధికారిక స్పందన రాలేదు. కాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఈ టెండర్లపై సీఎంకు లేఖ రాసి, శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విజన్ ఆంధ్ర బాటమ్ లైన్:సొంత పార్టీ ఎమ్మెల్యేనే సొంత ప్రభుత్వంపై రూ. 600 కోట్ల అవినీతి ఆరోపణలు చేయడం తెలంగాణ కాంగ్రెస్ లో కలకలం రేపుతోంది. రాహుల్ గాంధీకి ఫిర్యాదు తర్వాత ఏం జరుగుతుందో చూడాలి.

## పెద్దపులిని పట్టుకునేందుకు పూణే నుంచి టీమ్స్

కొవ్వూరు అక్టోబరు 12 తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలంలో పెద్దపులి సంచారం స్థానికంగా కలకలం సృష్టించింది. దేచర్ల సమీపంలోని క్వారీ వద్ద పెద్దపులి తిష్ట వేయడంతో ప్రజలు, రైతులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ప్రస్తుతం ఆ క్వారీ వద్దే సేదతీరుతున్న పులిని ఎలాగైనా బంధించేందుకు అటవీ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. పులిని బంధించేందుకు రెస్క్యూ ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నారు.పులికి ఎలాంటి హాని కలగకుండా, అలాగే సిబ్బందికి ప్రమాదం జరగకుండా దాన్ని బంధించేందుకు అటవీ శాఖ అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది. కొవ్వూరు ప్రాంతంలో పులి సంచారం దృష్ట్యా స్థానిక ప్రజలు, సమీప గ్రామాల రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలను ఖచ్చితంగా పాటించాలని అటవీ శాఖ విజ్ఞప్తి చేసింది.గోదావరి జిల్లాలో పెద్దపులి దోబూతులాడుతోంది. చాలా రోజులుగా అటవీ శాఖను ముప్పుతిప్పలు పెడుతున్న పులి.. ఇప్పుడు చాగల్లు అరటితోటల్లో సంచరిస్తోంది. కొన్నాళ్లుగా పాపికొండల అభయారణ్యంలో తిరిగిన పులి కొన్ని రోజుల కిందట సీతానగరం వద్ద గోదావరి నదిని దాటింది. దేవరపల్లి మీదుగా ఇప్పుడు డెల్టా ప్రాంతానికి వచ్చేయడంతో అటవీ అధికారుల్లో ఆందోళన పెరిగింది. పులిని సాధ్యమైనంత త్వరగా బంధించేందుకు పూణె నుంచి ప్రత్యేక టీమ్‌ను రప్పించారు.ఈ క్రమంలో శనివారం ఉదయం పులి చాగల్లు సమీపంలోని ఓ అరటితోటలో రైతులకు కనిపించింది. ఆ తర్వాత ఓ ఫ్యాక్టరీ సమీపంలో పులి సేదతీరుతున్నట్లు కెమెరాలకు చిక్కింద. పులి అనుసరిస్తున్న వ్యూహం అటవీశాఖ అధికారులను ఆశ్చర్యపరుస్తోంది. పగటిపూట కోకో తోటలు, వరి పొలాల్లో నక్కుతూ, చీకటి పడగానే ఊర్లు మారుతూ హడలెత్తిస్తోంది. పులి కదలికలను అటవీ శాఖ అధికారులు ఛాలెంజ్‌గా తీసుకుని.. రేడియో కాలర్ సిగ్నల్స్, ప్రత్యేక డ్రోన్ కెమెరాల ద్వారా దాని జాడను ట్రాక్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక మత్తు ఇంజెక్షన్ నిపుణుల బృందం కూడా పులిని బంధించే ఆపరేషన్‌లోకి దిగింది. పూణె టీమ్ మాత్రం సాధ్యమైనంత త్వరగా పులిని పట్టుకుంటామని చెప్పి ఒకరోజు పూర్తయిందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

## ఎల్ నినో ఎఫెక్ట్ రైతన్న కిడ్నీలకు ముప్పు!

బారిన పడుతున్నారు. తాగునీరు తక్కువగా తాగడం, చెమట ద్వారా శరీరంలోని నీరు బయటకు పోవడం వల్ల కిడ్నీలపై తీవ్ర ఒత్తిడి పడుతోంది. దీంతో కిడ్నీలో రాళ్లు, కిడ్నీ ఫెయిల్యూర్ వంటి వ్యాధులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రముఖ నెఫ్రాలజిస్టులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్య ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు. ఒడిశా, మహారాష్ట్ర, కర్ణాటక సహా పలు రాష్ట్రాల్లో వ్యవసాయ కార్మికుల్లో కిడ్నీ వ్యాధులు 30 శాతం వరకు పెరిగాయని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. ఎండిన పొలాలు, బీటలు వారిన భూముల మధ్య కూర్చుని దిగాలుగా ఉన్న రైతన్న ఫొటో ఇప్పుడు ఈ పరిస్థితికి అద్దం పడుతోంది.రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:వైద్యులు సూచిస్తున్న ప్రకారం రైతులు ఎండలో పని చేసేటప్పుడు ప్రతి గంటకు నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు తాగాలి. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో పని చేయకుండా ఉండాలి. తలకు టోపీ, గమేజా కట్టుకోవాలి. ప్రభుత్వాలు కూడా పొలాల వద్ద తాగునీటి సదుపాయం, ూ=ూ ప్యాకెట్లు ఉచితంగా అందించాలి. ఎల్ నినో అనేది కేవలం వాతావరణ సమస్య కాదు, ఇది ఇప్పుడు రైతన్న ఆరోగ్య సమస్యగా మారింది. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే దృష్టి సారించకపోతే భవిష్యత్తులో పరిస్థితి మరింత విషమిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## మాన్ దొడ్డి ఉప సర్పంచ్ చెక్ పవర్ ను రద్దు చేసిన జిల్లా కలెక్టర్ ఆదేశాలను హైకోర్టులో డిస్మిస్

### ఇది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి



అయిజ అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయము నందు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూమాన్ దొడ్డి ఉపసర్పంచ్, భీమన్న చెక్ పవర్ ను కలెక్టర్ ఎలాంటి విచారణ చేయకుండా ఇటీవల రద్దు చేయడం జరిగింది ముఖ్యంగా దీని విషయం కలెక్టర్ ను వెళ్లి అడిగితే మీరు వెళ్లి కోర్టులో తెల్చుకోండి నేనేం చేయలేము అన్నారు. వాస్తవానికి అక్కడ వీరు చెప్పిందానికి చాలా విరుద్ధంగా ఉంది ఉప సర్పంచ్ పూర్తిగా సహకరిస్తున్నారు. అదేవిధంగా గ్రామంలో జరిగే ప్రతి అభివృద్ధి గురించి అడగడమే వారికి ఇబ్బంది ఉన్నట్టుంది, కాబట్టి అధికారులు ఏమాత్రం విచారణ చేయకుండా కలెక్టర్ మాన్ దొడ్డి ఉపసర్పంచ్ భీమన్న చెక్ పవర్ రద్దు చేశారు. ఇట్టి విషయంపై హైకోర్టును ఆశ్రయిస్తే జిల్లా కలెక్టర్ ఇచ్చినటువంటి ఆర్డర్ను డిస్మిస్ చేయడం జరిగిందని అన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపట్టు, కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో ఎలాంటి విచారణ చేయకుండా ఎలాంటి చర్చ పెట్టకుండా జిఓ.అడ్డదారిని తెచ్చి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఉపసర్పంచ్ లందరినీ భయభ్రాంతులను గురిచేయడానికి ఒక జీవో తెచ్చి వారి మాట ఎవరైతే వినరో వారి పార్టీలోకి ఎవరు రారో వారందరినీ ఈ రకంగా చెక్ పవర్ రద్దు చేస్తామని బ్లాక్ మెయిల్ చేసి ఈ రకంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఉపసర్పంచ్ లందరిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. దీనికి భారతీయ జనతా పార్టీ పూర్తిగా ఖండిస్తుంది. ఎందుకంటే గ్రామంలో అభివృద్ధి జరగాలంటే ఒక సర్పంచ్ వల్లనే కాదు సర్పంచ్, ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు ,అదేవిధంగా అధికారులు గ్రామ ప్రజలందరూ కలిసి ఉమ్మడి నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. నిజంగా గనుక ఉపసర్పంచ్ కు చెక్ పవర్ ఉండకుంటే ఏకపక్ష నిర్ణయం ఉంటుంది. అదేవిధంగా అధికారులు దాదాపు అధికార పార్టీ మాటనే వింటారు. కాబట్టి కచ్చితంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఉపసర్పంచ్ లందరికీ చెక్పవర్ కచ్చితంగా గతంలో ఏ విధంగా ఉందో అదేవిధంగా ఉండాలి. ఏమాత్రం వాళ్ళ పార్టీ లోకి రాకుంటే రద్దు చేయడం ఈ రకంగా ఇది ఒక బ్లాక్మెయిల్ రకంగా చేస్తున్నారు. కాబట్టి వెంటనే ఆ యొక్క జిఓ.ను రద్దు చేయాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మాన్ దొడ్డి ఉప సర్పంచ్ భీమన్న,బీజేపీ జిల్లా ఉప అధ్యక్షులు సంఘాల సంజీవ రెడ్డి, వార్డ్ సభ్యులు రమేష్ బాబు, రాజోలి మండల ఎస్సీ.మోర్చా అధ్యక్షులు ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్**



వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) : ప్రజావాణిలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి, సంబంధిత ఫిర్యాదుదారులకు సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్‌కుమార్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలు, వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ.. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి, వివరాలను సంబంధిత ఫిర్యాదుదారులకు తెలియజేయడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఫిర్యాదుకు సంబంధించిన అంశం తమ శాఖ పరిధిలో లేకపోతే సంబంధిత శాఖకు లేఖ ద్వారా పంపించాలని తెలిపారు. పరిష్కరించలేని సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, ఏ నిబంధన ప్రకారం పరిష్కరించలేమో ఫిర్యాదుదారునికి స్పష్టంగా తెలియజేయాలని పేర్కొన్నారు. అంతేతప్ప దరఖాస్తులను తమ వద్ద పెండింగ్‌లో ఉంచుకోవద్దని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి ద్వారా వచ్చిన పెండింగ్ అర్జీలను సైతం సత్వరం పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాస్థాయి ప్రజావాణిలో 45 దరఖాస్తులు అందగా, ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 4 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, జెడ్పీ సీఈవో యాదయ్య, ట్రైనీ అదనపు కలెక్టర్లు రంజిత్‌రెడ్డి, శ్రావ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టడం అందరి బాధ్యత

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి దీప కాసరగడ్డ**





వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) : బాల్య వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి దీప కాసరగడ్డ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లాలోని కాశీంనగర్ గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దీప కాసరగడ్డ మాట్లాడుతూ.. బాల్య వివాహ నిషేధ చట్టం--2006 ప్రకారం 18 ఏళ్లలోపు బాలికలకు, 21 ఏళ్లలోపు బాలురకు వివాహాలు చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా బాల్య వివాహాలు జరిపిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 6 నుంచి 14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత విద్య అందుబాటులో ఉందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాల కార్మిక చట్టం ప్రకారం 14 ఏళ్లలోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ఆమె తనిఖీ చేశారు. జిల్లా కళా సాంస్కృతిక బృందం సభ్యులు బాల్య వివాహాల నిర్మూలనపై పాటలు పాడి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా బాల్య వివాహ నిషేధిత అధికారి మాట్లాడుతూ.. బాలల హక్కుల పరిరక్షణకు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098ను సంప్రదించాలని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ డి. కృష్ణయ్య, డీసీపీఓ రాంబాబు, జిల్లా సాంస్కృతిక కళాబృందం సభ్యులు, పోలీసు సిబ్బంది, గ్రామ సర్పంచ్, ప్రజలు పాల్గొన్నారు.

# పీజీ కళాశాలకు రూ.15 కోట్లతో వసతి గృహాలు

**15న మంత్రి తుమ్మల చేతుల మీదుగా శంకుస్థాపన : ఎమ్మెల్యే మేఘారెడ్డి**



వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) : వనపర్తి ప్రభుత్వ పీజీ కళాశాలలో బాలికల, బాలుర వసతి గృహాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్ల నిధులు మంజూరు చేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు.సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. బాలికల వసతి గృహానికి రూ.7.50 కోట్లు, బాలుర వసతి గృహానికి రూ.7.50 కోట్లు చొప్పున మొత్తం రూ.15 కోట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులు మంజూరు అయ్యాయన్నారు.వనపర్తి నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసేందుకు నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు.ఈనెల 15న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఈ వసతి గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవిలకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మొల్లమాంబ విగ్రహ ప్రతిష్టకు కౌన్సిల్ తీర్మానం

**- ఎమ్మెల్యే మేఘారెడ్డికి కుమ్మర సంఘం కృతజ్ఞతలు**





వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) : వనపర్తి పట్టణంలో ఆతుకూరి మొల్లమాంబ విగ్రహ ప్రతిష్టకు మున్సిపల్ కౌన్సిల్ లో ప్రత్యేక తీర్మానం చేయించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి వనపర్తి జిల్లా కుమ్మర సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం పిలుపు మేరకు జిల్లా మాతృ సంఘం అధ్యక్షుడు సూగురు రాములు ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యేను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కుమ్మరి వృత్తిదారుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. తరతరాలుగా కుమ్మరి వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు మట్టి లభ్యత కష్టంగా మారిందని, మట్టి లభించే కుంటలు, చెరువులను గుర్తించి ఉచితంగా మట్టి పొందేలా చూడాలని కోరారు. సేకరించిన మట్టిని గ్రామాలకు తరలించేందుకు రవాణా సదుపాయం కల్పించాలని, కులవృత్తి నైపుణ్యాభివృద్ధికి క్లస్టర్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని విన్నవించారు. వినతిపై స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.. వనపర్తి పట్టణ, మండల పరిధిలోని చెరువులు, కుంటల నుంచి కుమ్మరులకు ఉచితంగా మట్టి అందేలా అధికారులతో మాట్లాడి ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సూర్యవంశం శ్రీనివాసులు, రాజకీయ విభాగం అధ్యక్షుడు రఘువర్ధన్, రవికుమార్, 15 మండలాల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, కుల బంధువులు పాల్గొన్నారు.

# ఎల్ నీనో పై అప్రమత్తంగా ఉండాలి

**- కలెక్టర్ ఆదర్శ్ సురభి**





వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) : ప్రకృతి వైపరీత్యం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడిన సూపర్ ఎల్ నీనో ప్రభావాన్ని అధిగమించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నీటి సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు.సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైతు నేస్తం' వీడియో కాన్ఫరెన్స్ లో ఆమె పాల్గొన్నారు. వనపర్తి మండలం అంకూర్ రైతు వేదిక నుండి రైతులు, వ్యవసాయ అధికారులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పసిఫిక్ మహాసముద్రంపై వేడి గాలులు ఆవరించడం వల్ల సూపర్ ఎల్ నీనో ఏర్పడిందని, దీని ప్రభావంతో ప్రపంచ వ్యాప్తంగా తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని తెలిపారు.

**వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు వేయాలి**

వనపర్తి జిల్లాలో గత ఏడాది కంటే ఈ ఏడాది చాలా తక్కువ వర్షపాతం నమోదైందని, రిజర్వాయర్లలో నీటి లభ్యత తక్కువగా ఉందని కలెక్టర్ వెల్లడించారు. రాబోయే రబీ సీజన్ లో రైతులు వరి సాగు చేయవద్దని, తక్కువ నీటితో పండే చిరుధాన్యాలు, నూనె గింజల వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు. స్ప్రింక్లర్లు, డ్రిప్ పద్ధతుల ద్వారానే సాగు చేసేలా వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, ప్రజలు నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని, రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున వృద్ధులు, కార్మికులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతకుముందు ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎల్ నీనో విపత్తుపై రైతులకు వాస్తవాలు తెలియజేయాలని అధికారులకు సూచించారు. రైతులు నష్టపోకుండా తక్కువ నీటి పంటలే వేసుకోవాలని, రాష్ట్రంలో జల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయిందని, బొగ్గు కొరతతో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి తగ్గిందని, అందువల్ల విద్యుత్, నీటిని పొదుపుగా వాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, ఉద్యాన అధికారి విజయ్ భాస్కర్, రైతులు, రైతు నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో తొలిసారి 'వనపర్తి ఛాంపియన్ షిప్ కప్'

**అక్టోబర్ 16,17 తేదీల్లో క్రీడా సంబరాలు : కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) : దసరా పండుగను పురస్కరించుకుని వనపర్తి జిల్లాలో తొలిసారిగా జిల్లా స్థాయి క్రీడా సంబరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. అక్టోబర్ 16, 17 తేదీల్లో 'వనపర్తి ఛాంపియన్ షిప్ కప్-2026' పేరుతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్ తో కలిసి క్రీడా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోటీలు జరిగే మైదానాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, క్రీడాకారులకు భోజన, వసతి సౌకర్యాలతో పాటు టాయిలెట్లు, మైక్ సెట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలందరికీ ముందస్తు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దసరా సెలవులను ఆనందభరితంగా జరుపుకునేలా ఈ క్రీడా సంబరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి మండలం నుంచి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటారని, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రతిభను వెలికితీయడమే లక్ష్యమని తెలిపారు.

***ఏడు క్రీడాంశాల్లో పోటీలు...***

ఈ టోర్నమెంట్ లో క్రికెట్, ఫుట్ బాల్, కబడ్డీ, వాలీబాల్, చెస్, క్యారమ్స్, టగ్ ఆఫ్ వార్ (తాడు లాగుడు) అనే ఏడు క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. అక్టోబర్ 16న ఉదయం వనపర్తిలోని కేడీఆర్ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ప్రారంభ వేడుక ఘనంగా నిర్వహిస్తామని, రెండు రోజుల పాటు జూనియర్ కళాశాల మైదానంతో సహా పలు వేదికల్లో పోటీలు జరుగుతాయని వివరించారు.

***నగదు బహుమతుల వెల్లువ...***

విజేతలకు నగదు బహుమతులు అందజేస్తామని కలెక్టర్ ప్రకటించారు. జట్టు క్రీడల్లో ప్రథమ బహుమతి రూ.20 వేలు, ద్వితీయ రూ.10 వేలు, తృతీయ, చతుర్థ బహుమతులు రూ.5 వేల చొప్పున అందజేస్తామన్నారు. వ్యక్తిగత క్రీడల్లో ప్రథమ బహుమతి రూ.5 వేలు, ద్వితీయ రూ.3 వేలు, తృతీయ, చతుర్థ బహుమతులు రూ.1500 చొప్పున ఇస్తామని తెలిపారు.పోటీల్లో పాల్గొనాలనుకునే క్రీడాకారులు తమ మండలంలోని సెలక్షన్ కమిటీ (పీడీ, పీఈటీ, తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, ఎస్సై) ని సంప్రదించాలని సూచించారు. జిల్లా ప్రజలు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ మండల క్రీడాకారులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.సమావేశంలో జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రొఫెసర్ దిష్టిబొమ్మను దహనం చేసిన**
**బిజెపి మహిళా నాయకురాలు సమతా మధు గౌడ్**



గద్వాల అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ, జిల్లా బిజెపి పార్టీ యువ నాయకురాలు డికె స్నిగ్ధా రెడ్డి ఆదేశాల మేరకు గద్వాల పట్టణంలో బీజేపీ మహిళా మోర్చా సమత మధు గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ శ్రేణులు సోమవారం జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం మణిపూర్ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న డాక్టర్ అంగోమ్చా బిమోల్ అకోయిజమ్‌పై మహిళా విద్యార్థినులను లైంగికంగా వేధించారనే ఆరోపణల నేపథ్యంలో వైస్సార్ చౌక్ లో నిరసన కార్యక్రమం నిర్వహించి,మహిళలపై వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుపుతూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం మణిపూర్ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న డాక్టర్ అంగోమ్చా బిమోల్ అకోయిజమ్‌పై మహిళా విద్యార్థినులను లైంగికంగా వేధించారనే ఆరోపణల నేపథ్యంలో ఈ వ్యవహారంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు నిర్ధారణ అయితే చట్ట ప్రకారం కఠిన శిక్ష విధించాలని, ఎంపీ పదవిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో మహిళా కానిస్టేబుల్‌తో రాహుల్ గాంధీ దురుసుగా ప్రవర్తించారంటూ వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ, ఈ ఘటనపై కూడా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మణిపూర్ ఎంపీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట్రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, శ్యామ్, రాష్ట్రమహిళా అధికార ప్రతినిధి అక్కల రమాదేవి, జిల్లా యువమోర్చ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, కౌన్సిలర్లు శాలన్న, చంద్రశేఖర్, మహిళా మోర్చా నాయకురాలు కుంటల మాధవి, భారతి, మంజులరాణి,రమాదేవి, మన్కి బాత్ కన్వీనర్ నరసింహయ్య శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# మహిమాన్వితమైన తోట్ల ఎల్లమ్మ తల్లి

**- ఎల్లమ్మ తోటలో కొంగుబంగారంగా పూజలందుకున్న ఎల్లమ్మ తల్లి**
**- భక్తుల పాలిట కల్పవృక్షంగా విరాజిల్లుతున్న గ్రామ దేవత**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 ( విజన్ ఆంధ్ర ) : నేటి ఆధునిక జీవన విధానంలో ఉరుకులు పరుగులతో జీవితం కొనసాగుతున్నది. దైనందిన సమస్యలతో పోరాడుతూ మనిషి ఆధ్యాత్మిక చింతన వైపు వెళ్లడం లేదు. పండుగలు పబ్బాలు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక చింతనకు చేరువ కావాలి. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల 15వ వార్డుకు చెందిన ఎల్లమ్మ తోటలో తోట్ల ఎల్లమ్మ దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు పూజాకైంకర్యాలు తోట్ల ఎల్లమ్మ కాలనీవాసులు నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణ, ఆలయ ధర్మకర్త జగ్గరి సుశీల జగ్గరి రత్నారెడ్డి పుణ్య దంపతులు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ తోటలో తోట్ల ఎల్లమ్మ దేవి నవరాత్రి ఉత్సవాలు బ్రహ్మాండంగా కొనసాగుతున్నాయి. భక్తుల పాలిట కల్పవృక్షంగా విరాజిల్లుతూ భక్తుల కష్టాలను తొలగిస్తుందని ప్రగాడ విశ్వాసం. వికారాబాద్ చుట్టు పక్కల ప్రాంతాలవాసులే కాకుండా సుదూర ప్రాంతాల నుండి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. కొంగుబంగారంగా విరాజిల్లుతున్న తోట్ల ఎల్లమ్మ తల్లిని భక్తి ప్రపత్తులతో కొలుస్తారు. దేవి అనుగ్రహం ఉంటే ఆ కుటుంబానికి సుఖ శాంతులతో పాటు అష్ట ఐశ్వర్యాలు, పాడిపంటలు, సమృద్ధిగా ఉంటాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు పూజాకైంకర్యాలలో భాగంగా గౌరీ, గణపతి, నవగ్రహ, కుంకుమార్చన, హోమ కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగాయి. నేటి దేవి నవరాత్రి ఉత్సవాలను తోట్ల ఎల్లమ్మ కాలనీవాసులు పూజా కైంకర్యాలతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తులకు అందజేశారు.

# యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పుల్లూరి దిలీప్ మృతి బాధాకరం

**కుటుంబానికి అండగా ఉంటాం: బొంపల్లి దేవేందర్ రావు, జాటోత్ శ్రీనివాస్ నాయక్**



వరంగల్ జిల్లాప్రతినిధి అక్టోబర్ 12(విజన్ ఆంధ్ర) ; వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పుల్లూరి దిలీప్ అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు,కంటెస్టెంట్ జెడ్పీటీసీ జాటోత్ శ్రీనివాస్ నాయక్ ,దిలీప్ భౌతికకాయానికి నివాళులర్పించి , అంతిమయాత్రలో పాల్గొన్నారు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బొంపల్లి దేవేందర్ రావు మాట్లాడుతూ.. పుల్లూరి దిలీప్ ఇక మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని అన్నారు. వర్ధన్నపేటలో కాంగ్రెస్ పార్టీ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్న సమయంలో పార్టీ బలోపేతం కోసం దిలీప్ అహర్నిశలు కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని విధాలా అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.. దిలీప్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి అన్ని విధాలా చేదోడువాదోడుగా నిలిచి, అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏనుగల్ సర్పంచ్ థోరి పద్మ, పర్వతగిరి పట్టణ అధ్యక్షుడు సంతోష్, గోరుగుంట సర్పంచ్ బి. లక్ష్మి భాస్కర్, గడ్డం జనార్ధన్,బిలునాయక్, బొట్ల వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ కందికట్ల అనిల్, వర్ధన్నపేట నియోజకవర్గ అసెంబ్లీ జనరల్ సెక్రటరి భూక్య విజేందర్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు దేవరాజ్, సొసైటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లో పనిచేస్తున్న నాయకులు, సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఎస్టీ సెల్, ఎస్సీ సెల్ నాయకులు, యూత్ కాంగ్రెస్ మండల, జిల్లా స్థాయి నాయకులు తదితరులు పాల్గొని దిలీప్‌కు నివాళులర్పించారు

# కేంద్ర ఎన్నికల చీఫ్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ని తొలగించాలి

**- ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి - సీ.ఐ.టీ.యూ.**



కాప్రా/అక్టోబర్ -12 ( విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : సరు పేరుతో ఎన్నికల అక్రమాలకు పాల్పడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తొత్తుగా మారిన కేంద్ర ఎన్నికల చీఫ్ కమిషనర్ జ్ఞానిష్ కుమార్ ని వెంటనే తొలగించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో టార్చ్ లైట్లు నిరసనతో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చర్లపల్లి అధ్యక్షులు బివి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన ఓటు హక్కుని కేంద్ర ఎన్నికల చీఫ్ కమిషనర్ జ్ఞానేసుకున్నారు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తొత్తుగా మారి అర్హత కలిగిన వారందరి ఓట్లను దొంగతనం చేస్తూ తొలగిస్తుందని అన్నారు. ఇది ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్య అని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో జరుగుతున్న ఈ ఓటు దోపిడీ కార్యక్రమాన్ని వెంటనే నిలిపివేయాలని సర్ప్రక్రియను రద్దు చేయాలని తొలగించిన వారి ఓట్లను వెంటనే చేర్చాలని, ఇప్పటివరకు దేశములో 13 కోట్ల మంది ఓటర్లను తొలగించారు వారిని ప్రజాస్వామ్య పద్ధతులు వెంటనే ఓటు అర్హత కల్పించాలని డిమాండ్ చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషనర్ జ్ఞానేస్ కుమార్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. తొలగించే వరకు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ల ప్రధాన కార్యదర్శిలు టీ. నరసింహ, మణికంఠ, టి. రవీందర్ రెడ్డి, పి. శ్రీనివాస్, కే.బాలరాజ్, కే. సంతోష్, బి ఆదాము, రాంబాబు, మునిస్వామి సోమాచారి, విజయ్, తదితరులు పాల్గొన్నారు

# సచివాలయ ఉద్యోగుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి



కాప్రా/అక్టోబర్ -12( విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అసెంబ్లీ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, ఎమ్మెల్సీ సురభి వాణీ దేవితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకల ప్రాముఖ్యతను చాటుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ మహిళలు నిర్వహించే ఈ వేడుకలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని, ఐక్యతను ప్రతిబింబిస్తాయని తెలిపారు. తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# బెజ్జూర్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలి

**- ప్రజావాణిలో బీఆర్ఎస్ నాయకుల అర్జీ**



బెజ్జూర్, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని బెజ్జూర్ మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌తో పాటు బాలుర హాస్టల్‌ను మంజూరు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం ప్రజావాణిలో అర్జీ సమర్పించారు. బెజ్జూర్ మండలం జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న మారుమూల ప్రాంతమని, కాగజ్‌నగర్ పట్టణానికి సుమారు 70 కిలోమీటర్ల దూరంలో ఉందని నాయకులు పేర్కొన్నారు. మండలంలో పూర్తిస్థాయి విద్యా సదుపాయాలు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా బాలురకు హాస్టల్ వసతి లేకపోవడంతో పేద, గిరిజన కుటుంబాలకు చెందిన విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవడం కష్టంగా మారిందని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొందరు మధ్యలోనే చదువులు మానేస్తున్నారని వివరించారు. బెజ్జూర్ మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌తో పాటు బాలుర హాస్టల్‌ను ఏర్పాటు చేస్తే మండలంలోని 30కి పైగా గ్రామాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని అర్జీలో పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజావాణి నోడల్ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు గుమ్ముల శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అమీర్‌ఉద్దీన్, చిలుముల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో పెండింగ్ టీకాలను, రక్తహీనతను తగ్గించండి



నిజామాబాద్ అక్టోబర్12:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లోని, వ్యాధి నిరోధక టీకాలు, రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం, మరియు ఎస్ఎన్ సియు విభాగాల సిబ్బంది సమీక్షించారు. ప్రతినెల బుధ మరియు శనివారాల్లో జరగాల్సిన జననీ సెషన్స్ ఎన్ని పెండింగ్ ఉన్నాయి. యువిన్ లో ఎన్ని ఇంకా ఎంట్రీ చేయలేదు ప్రతిరోజు ఫాలో అప్ చేయాలన్నారు. పీహెచ్సీలలో ఉన్న ఉప కేంద్రాలు 225 మరియు యూపీహెచ్సీలలో ఉన్న 50 ఉప కేంద్రాలలో బుధవారము మరియు ప్లానింగ్ చేసిన శనివారాలలో జనని సెషన్లను నిర్వహించాలని. అదేవిధంగా ప్రతి బుధవారము పీహెచ్సీలు, సిహెచ్సిలు, యూపీహెచ్సీలలో కూడా సెషన్స్ నిర్వహించాలన్నారు. ప్రతివారం సేషన్ కు ఒక రోజు ముందు మంగళవారం మరియు శుక్రవారం యాంటిజెన్ డోస్ లా వారి ద్యూ లిస్టును, పీహెచ్సీవైజు జిల్లా ఏఎన్ఎం గ్రూపు నందు పోస్ట్ చేయాలని ఆదేశించారు తద్వారా ఆయా ఉప కేంద్రాల ఏఎన్ఎంలు వెంటనే స్పందించి లో ఉన్న వారిని ఆశాల ద్వారా సెషన్కు వచ్చేలా చూస్తారనీ అన్నారు. యూఐపీ విభాగంలో ఉన్న ముగ్గురు సిబ్బంది ఒక్కొక్కరు ఒక డివిజన్ ను పెంచుకొని అన్ని రకాల పనులను పర్యవేక్షించాలన్నారు. రిఫ్రిజిరేషన్ మెకానిక్ అన్నిపీఎస్సీలను క్రమం తప్పకుండా సందర్శించాలన్నారు ఎక్కడ సమస్య రాకుండా చూడాలన్నారు. అదేవిధంగా డైలీ టూర్ డైరీ ని సమర్పించాలని ఆదేశించారు. స్టాఫ్ నర్సులు ఎవరికైనా టీకాలు ఇవ్వడం రాకపోతే నేర్చుకోవాలని ప్రతి పి ఎస్ సి, సి ఎస్ సి, యు పి హెచ్ సి ల లో టీకాలు ఇవ్వాలన్నారు. జి జి హెచ్ లోని ఎన్ఆర్సి లో సామ్ మామ్ పిల్లలను గుర్తించి వారికి పోషక ఆహారాన్ని, చికిత్సను అందించాలని, అన్నారు. ఎస్ ఎన్ సి యు లో అడ్మిట్ అయిన పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు. లామా కేసులన్నింటినీ ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ద్వారా మోటివేషన్ చేయాలన్నారు, ఎన్ ఆర్ సి లో ఉన్న రికార్డుల ప్రకారం సామ్ పిల్లల జాబితా ఉండాలన్నారు. ఆర్ బి ఎస్ కే మొబైల్ టీం ల ద్వారా పాఠశాలల్లో కానీ అంగన్వాడీ సెంటర్లలో కానీ ఏ ఒక్క విద్యార్థి కూడా రక్తహీనతతో బాధపడకుండా చికిత్స అందించాలని అవగాహన కలిగించాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ అశోక్, ఎస్ ఎన్ సి యు పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ నిరూపరెడ్డి, ఎన్ ఆర్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్స్ స్నిగ్ధ, ఎస్ ఓ రాజేశ్వర్, ఫార్మసీ అధికారి నారాయణ, డి పి హెచ్ ఎన్ ఓ సరళ, డి హెచ్ ఈలు ఘన్పూర్ వెంకటేశ్వర్, మనోహర్, డిపిఓ విశాల, మేనేజర్ సచిన్, మమత, హెచ్ ఇ ఓ లు వెంకటరవి నాగరాజు, వినోద్ రఘు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## రూ.4 కోట్లతో చెక్‌డ్యామ్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా,మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్



ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ లో రానున్న వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడమే లక్ష్యంగా రూ.4 కోట్ల వ్యయంతో చెక్‌డ్యామ్ నిర్మాణానికి అధికారులు స్థల పరిశీలన చేపట్టారు. లండసాంగి పంప్‌హౌస్ వద్ద జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అడిషనల్ కలెక్టర్, చిత్రు ,మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ ల తో పాటు ఇరిగేషన్ శాఖ, మున్సిపల్ శాఖ అధికారుల బృందం సందర్శించింది. ప్రతిపాదిత చెక్‌డ్యామ్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించడంతో పాటు సంబంధిత మ్యాప్‌ను పరిశీలించి, నీటి నిల్వలను పెంపొందించేందుకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ గారు మాట్లాడుతూ, "ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడటం మా ప్రధాన బాధ్యత. రానున్న వేసవిలో నీటి కొరత ఏర్పడకుండా ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం. రూ.4 కోట్ల వ్యయంతో చెక్‌డ్యామ్ నిర్మాణానికి సంబంధించి స్థల పరిశీలన చేపట్టాం. ఈ నిర్మాణం ద్వారా నీటి నిల్వలను పెంపొందించి, ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యాలు కల్పించే దిశగా కృషి చేస్తాం. జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తాం. ప్రజల అవసరాలే ప్రాధాన్యంగా, నీటి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తాం" అని తెలిపారు. ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, రానున్న వేసవిలో నీటి ఎద్దడిని నివారించేందుకు ముందస్తు ప్రణాళికలతో చర్యలు చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## ఢిల్లీలో ఇండియా కూటమి మహా నిరసన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

**- సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్**

**- రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నేతృత్వంలో సాగిన నిరసన ర్యాలీ**

**- తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి నిరసనలో పాల్గొన్న భూపతి రెడ్డి**




నిజామాబాద్ అక్టోబర్12:( విజన్ ఆంధ్ర ) : భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (జజుజ) జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం నిర్వహించిన మహా నిరసన ర్యాలీలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నేతృత్వంలో సాగిన ఈ నిరసన ర్యాలీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారితో కలిసి ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ర్యాలీలో పాల్గొని, ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

**ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా నిరసన**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం కల్పించడం, ఓటర్ల హక్కులను పరిరక్షించడం అత్యంత కీలకమని నిరసనకారులు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ఉండాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి నేతలు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో నిర్వహించిన మహా నిరసన ర్యాలీలో ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి చురుకుగా పాల్గొని, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు, తెలంగాణ ప్రజాప్రతినిధులతో కలిసి తమ నిరసనను తెలియజేశారు.

**ఢిల్లీ వేదికగా ప్రజాస్వామ్య పరిరక్షణకు గళం**

ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో తెలంగాణ నుంచి పాల్గొన్న ప్రజాప్రతినిధులతో కలిసి భూపతి రెడ్డి సీఈసీ రాజీనామా డిమాండ్‌ను బలంగా వినిపించారు. ప్రజాస్వామ్య విలువలు, ఓటర్ల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజాస్వామ్యం రక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.

# తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో అట్టహాసంగా బతుకమ్మ సంబురాలు

**మహిళా నాయకులతో కలిసి బతుకమ్మ పేర్చి, ఆడిన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత**

**మహిళలు, బహుజనుల కోసం పని చేసే తనను ఆశీర్వదించాలని పిలుపు**

**రిజర్వేషన్లతో సంబంధం లేకుండా మహిళలకు 50 శాతం సీట్లిస్తానని వెల్లడి**



హైదరాబాద్ అక్టోబర్12 :( విజన్ ఆంధ్ర) : తెలంగాణ అస్తిత్వ పతాక బతుకమ్మ వేడుకలు బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత మహిళా నాయకులతో కలిసి బతుకమ్మ పేర్చారు. బతుకమ్మ పాటలు పాడుతూ అందరితో పాటలు పాడిస్తూ బతుకమ్మలు పేర్చారు. ఈ సందర్భంగా బతుకమ్మ విశిష్టత, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ఈ పండుగ ద్వారా మహిళలను ఒక్కతాటిపైకి తీసుకురావడానికి ఎంతలా కృషి చేశామో వివరించారు. అనంతరం గౌరమ్మకు పూజలు చేసి మహిళా నాయకులతో కలిసి బతుకమ్మ ఆడారు. బతుకమ్మ వేడుకలతో తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో సందడిగా మారింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా బతుకమ్మ సంబురాలు నిర్వహించారు.

**రిజర్వేషన్లతో సంబంధం లేకుండా మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు**

మహిళలు, బహుజనుల కోసం పాటు పడుతున్న తనను ఆశీర్వదించాలని రాష్ట్ర ప్రజలకు కవిత విజ్ఞప్తి చేశారు. బతుకమ్మ సంబురాల సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. మహిళా నాయకత్వాన్ని పెంపొందించడానికి తాను కృషి చేస్తున్నానని తెలిపారు. ఇతర రాజకీయ పార్టీలు ఎలా ఉన్నా.. రిజర్వేషన్లు అమలు చేసినా, చేయకున్నా తమ పార్టీ రిజర్వేషన్లతో సంబంధం లేకుండా 50 శాతం సీట్లను మహిళలకు ఇస్తుందని ప్రకటించారు. రాజకీయ పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత పార్టీ ఆఫీస్ లో బతుకమ్మ సంబురాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రపంచంలో ఎవరికీ లేని అత్యంత విశిష్టమైన బతుకమ్మ పండుగ మన తెలంగాణ సొంతమని అన్నారు. ప్రపంచానికి చాటేలా ఈ పండుగను జరుపుకుందామని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ బతుకమ్మ పాటలు నేర్చుకొని భవిష్యత్ తరాలకు అందజేయాలని సూచించారు. బతుకమ్మ పండుగ అంటే తనకు ఎంతో ఇష్టమని తెలిపారు. ఆరోజు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి బతుకమ్మ ప్రతీకగా నిలిచిందని గుర్తు చేశారు. గౌరమ్మ తల్లి ఆశీర్వాదంతో తెలంగాణ ఆడబిడ్డలందరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.



# ఎల్ నినో నేపథ్యంలో రైతులకు అవగాహన కల్పిస్తున్నాం

**- రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**- నుభవాలు పంచుకున్న ఆదర్శ రైతు**

నిజామాబాద్, అక్టోబర్ 12 :(విజన్ ఆంధ్ర )ఎల్ నినో నేపథ్యంలో రైతులకు వాస్తవ పరిస్థితులపై అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రబీ పంటల ప్రణాళిక, పంటల మార్పిడి , అనువైన పంటల ఎంపిక, సాగు పద్ధతులు, పంటల యాజమాన్యం తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులను సమన్వయపర్చి క్షేత్రస్థాయిలో రైతులు పంటల వైవిధ్యీకరణ అవలంభించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించేందుకు వీలుగా సోమవారం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రైతు వేదికల ద్వారా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, ఇతర వ్యవసాయ, ఉద్యానవన, వాతావరణ, విద్యుత్, భూగర్భజలాలు తదితర శాఖల అధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. నిజామాబాద్ జిల్లా బోధన్ డివిజన్ ఎడపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక నుండి కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ భుజంగరావు తదితరులు కలెక్టర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో యాసంగిలో వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేసేలా రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. అధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ పంట దిశగా రైతులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సిద్ధం చేశామని అన్నారు. వ్యవసాయ ఉద్యానవన, విద్యుత్, నీటి పారుదల తదితర శాఖల అధికారులను సమన్వయం చేస్తూ, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన



చర్యలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నవీన్ అనే ఆదర్శ రైతు తన అనుభవాలను పంచుకున్నారు. ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఖరీఫ్ సీజన్ లో తాను వరికి బదులుగా కంది, పెసర, మినుము వంటి పప్పుదినుసు పంటలు సాగు చేయడం ద్వారా అధిక లాభాలు ఆర్జించడం జరిగిందన్నారు. కాగా, ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రపంచ వాతావరణ సంస్థ నివేదికల ప్రకారం ఎల్‌నినో ప్రభావం డిసెంబర్ నాటికి గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని, 2027 వరకు ఇలాంటి పరిస్థితులు కొనసాగవచ్చని అంచనాలు ఉన్నట్లు తెలిపారు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు, తక్కువ వర్షపాతం కారణంగా ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని గత నాలుగు నెలలుగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, జిల్లా యంత్రాంగం ద్వారా రైతులను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. తాగునీటి అవసరాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, చెరువుల్లో అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. సాగులో ఉన్న పంటలను కాపాడుకోవడంతో పాటు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు తక్కువ నీటితో, తక్కువ కాలంలో చేతికొచ్చే పంటలను సాగు చేయాలని అన్నారు. నీటి లభ్యత లేని ప్రాంతాల్లో పంటలు సాగు చేసి నష్టపోవద్దని, కొత్తగా నాటిన ఉద్యాన పంటలను కాపాడుకోవాలని సూచించారు. ఎల్‌నినోపై వచ్చే వదంతులను నమ్మకుండా, రైతులు, ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు సమన్వయంతో వ్యవహరించి విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సహకరించాలని కోరారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఎల్‌నినో పరిస్థితులపై రైతులను ముందుగానే అప్రమత్తం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో సుమారు 15 లక్షల ఎకరాల మేర వరి సాగు విస్తీర్ణం తగ్గిందని పేర్కొన్నారు. సాగులో ఉన్న పంటలను కాపాడుకోవడంతో పాటు రబీలో పప్పుదినుసులు, నూనెగింజలు, తక్కువ కాలంలో చేతికొచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు. రిజర్వాయర్లు, ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని, తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. విద్యుత్ సరఫరా, భూగర్భ జలాల లభ్యతపై వాస్తవ పరిస్థితులను రైతులకు తెలియజేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, వాతావరణ శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఉద్యాన విశ్వవిద్యాలయం, పశుసంవర్ధక శాఖల అధికారులు ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఆయా శాఖల ద్వారా చేపట్టనున్న చర్యలను వివరించారు.రైతు.నేస్తం కార్యక్రమంలో బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, జిల్లా ఉద్యానశాఖ అధికారి శ్రీనివాస్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# చిన్నారుల భద్రతకు ముప్పు.. పార్కు స్థలం మార్చేనా?

**- ప్రధాన రహదారిని ఆనుకొని పార్కు స్థలం కేటాయింపు**

**- పిల్లల భద్రతపై కైసర్ నగర్ వాసుల ఆందోళన**

**- క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) : చిన్నారులు ఆడుకునేందుకు ఏర్పాటు చేసే పార్కు వారికి ఆహ్లాదాన్ని పంచడంతో పాటు పూర్తి భద్రతను కల్పించేలా ఉండాలి. అయితే కైసర్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ డిగ్నిటీ సొసైటీకి కేటాయించిన పార్కు స్థలం ప్రధాన రహదారిని ఆనుకొని ఉండటంతో చిన్నపిల్లల భద్రతపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పార్కు స్థలాన్ని కొంత లోపలి వైపునకు మార్చాలని సొసైటీ సభ్యులు అధికారులను కోరుతున్నారు. కైసర్ నగర్ ప్రధాన రహదారి నుంచి బాచుపల్లి వైపు వెళ్లే మార్గానికి ఆనుకొని ప్రస్తుతం పార్కు స్థలం ఉన్నట్లు సొసైటీ సభ్యులు పేర్కొంటున్నారు. ఈ మార్గంలో నిత్యం వాహనాల రాకపోకలు కొనసాగుతుండటంతో పార్కుకు వచ్చే చిన్నారులు పొరపాటున రోడ్డుపైకి వస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. చిన్నారులతో పాటు వృద్ధులు, పార్కుకు వచ్చే ఇతర ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రధాన రహదారికి నేరుగా ఆనుకొని లేని సురక్షితమైన ప్రదేశంలో పార్కును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**డిప్యూటీ కమిషనర్ దృష్టికి సమస్య**

ఈ సమస్యను సోమవారం తమ ప్రాంతానికి వచ్చిన డిప్యూటీ కమిషనర్ దృష్టికి సొసైటీ సభ్యులు తీసుకెళ్లినట్లు తెలిపారు. సమస్య పరిష్కారం కోసం జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించాలని ఆయన



సూచించినట్లు పేర్కొన్నారు. దీంతో పార్కు స్థలాన్ని మార్చే అంశాన్ని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరుతూ జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు సమర్పించేందుకు సిద్ధమయ్యారు.

**అధికారుల పరిశీలనపై ఆశలు**

ప్రస్తుతం కేటాయించిన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, పార్కును కొంత లోపలి వైపునకు మార్చే అవకాశాలను అధికారులు పరిశీలించాలని సొసైటీ సభ్యులు కోరుతున్నారు. స్థల మార్పు సాధ్యాసాధ్యాలను సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకొని, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే నివారణ చర్యలు చేపట్టడం ముఖ్యమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో కైసర్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ డిగ్నిటీ హౌసింగ్ సొసైటీ సభ్యుల విజ్ఞప్తిపై జోనల్ కమిషనర్ ఏ విధంగా స్పందిస్తారు? పార్కు స్థలాన్ని మార్చే అంశంపై క్షేత్రస్థాయి పరిశీలనకు ఆదేశిస్తారా? అన్నది వేచి చూడాలి.

## పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**డీసీ భోగేశ్వర్ కు మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వినతి**



అల్వాల్, అక్టోబర్ 12,(విజన్ ఆంధ్ర):అల్వాల్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు. సోమవారం ఆమె, అల్వాల్ డీసీ భోగేశ్వర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న వీధిలైట్లు, గంగపుత్ర కాలనీ కమ్యూనిటీ హాల్, బీహెచ్ఈఎల్ కాలనీ రోడ్డు పనులు పూర్తి చేయడంతో పాటు, సద్దుల బతుకమ్మ కోసం చినరాయుని చెరువు సమీపంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాజిద్, మహేందర్, శోభన్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు జడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి విద్యార్థి ఎంపిక.





వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12(విజన్ ఆంధ్ర); ఈనెల 13న సిద్దిపేట జిల్లాలో జరుగుతున్న రాష్ట్రస్థాయి యోగా పోటీలలో వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థి ఆడెపు కీర్తన రాజ్ ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి నవీన్ కుమార్ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా కార్యదర్శి మరియు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పి .అనిల్ కుమార్ శిక్షణలో విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎన్నిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్రస్థాయిలో పథకాన్ని సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

# పుష్కరాల పనులు వేగవంతంగా చేపట్టాలి

**రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్**

నిజామాబాద్, అక్టోబర్ 12 :( విజన్ ఆంధ్ర) గోదావరి పుష్కరాల పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ సూచించారు. సోమవారం సాయంత్రం గోదావరి పుష్కరాల పనుల నిర్వహణపై దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి ఆమె సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పుష్కరాల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. పనులు చేపట్టేందుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాల వారిగా చేపట్టిన పనుల వివరాలు సమీక్షించారు. దేవాదాయ, నీటిపారుదల, ఆర్ అండ్ బి, పర్యాటక, తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టవలసిన పనులపై కీలక సూచనలు చేశారు. పనులు ప్రారంభించేందుకు ఏవైనా అనుమతులు పొందాల్సివుంటే వెంటనే ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. నూతన పుష్కర ఘాట్ల నిర్మాణం, ఘాట్ల మరమ్మతులు, రోడ్ల నిర్మాణం, తాగునీటి వసతి, తదితర నిర్మాణాల పనులు గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ



వీసీలో పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, జిల్లాలోని కందకుర్తి, యంచ తదితర గోదావరి పరీవాహక పుణ్యక్షేత్రాల వద్ద పుష్కరాలు నిర్వహించే అన్ని ప్రాంతాల్లో పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. ప్రముఖులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న కందకుర్తి పుణ్యక్షేత్రం వద్ద పుష్కరాల పనులను క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ భుజంగరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు రోడ్డు పనులు వేగవంతం..!

**- నార్సింగి - శంకరంపేట రహదారితో ప్రజలకు ఊరట**

**- డిసెంబర్‌లోగా పూర్తి కానున్నాయన్న సమాచారంతో ప్రయాణికుల్లో ఆశలు**







పాపన్నపేట అక్టోబర్ 12, విజన్ ఆంధ్ర : ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నార్సింగి – శంకరంపేట రహదారి పనులు వేగవంతం కావడంతో ప్రజలు, ప్రయాణికుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఎన్నాళ్లుగానో మెరుగైన రహదారి సౌకర్యం కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు ఈ పనులు పూర్తయితే ఎంతో ఊరట లభించనుంది. రహదారి పనులను డిసెంబర్‌లోగా పూర్తి చేయనున్నట్లు సమాచారం అందుతుండటంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వారిలో సంతోషం వ్యక్తమవుతోంది.

**ప్రయాణ కష్టాలకు త్వరలో చెక్!**

నార్సింగి నుంచి శంకరంపేట వరకు ప్రయాణించే ప్రజలు రహదారి సౌకర్యాల మెరుగుదల కోసం చాలాకాలంగా ఎదురుచూస్తున్నారు. రోడ్డు అభివృద్ధి పనులు పూర్తయితే ప్రయాణం సులభతరం కావడంతో పాటు సమయం ఆదా కానుంది. రైతులు, వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులకు ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా మారనుంది.

**త్వరగా పూర్తిచేయాలని ప్రజల ఆకాంక్ష**

రహదారి పనులు వేగంగా కొనసాగి నిర్ణీత గడువులోగా పూర్తయితే నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే వారికి పెద్ద ఊరట లభించనుంది. పనుల్లో జాప్యం లేకుండా, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వీలైనంత త్వరగా రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న రహదారి సౌకర్యం అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది. గంజాయి పట్టుకున్న ఆపరేషన్ కవచ్ సిబ్బందికి నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలు అందజేత.

# నేర నియంత్రణలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**- గంజాయి అక్రమ రవాణాపై నిరంతర నిఘా..**

**- ఆపరేషన్ కవచ్‌లో భాగంగా అర్ధరాత్రి తనిఖీలు.**



ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) : ఆపరేషన్ కవచ్‌లో భాగంగా ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అనుకుంటా గ్రామ శివారులో అర్ధరాత్రి తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన అశోక్, వైభవ్ అనే ఇద్దరు వ్యక్తులు కారులో గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా సిబ్బంది పట్టుకున్నారు. ఈ కేసులో నిందితులపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, గంజాయి తరలింపునకు ఉపయోగించిన కారు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ కవచ్‌లో భాగంగా సమర్థవంతంగా విధులు నిర్వర్తించి గంజాయి పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన ఏఆర్ఎస్ఐ జావిద్ అలీ ఖాన్, సిబ్బంది రాము, శేషారావులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయానికి ఆహ్వానించి, ప్రశంసా పత్రాలు, నగదు రివార్డులు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో గంజాయి అక్రమ సాగు, రవాణా, విక్రయాల నియంత్రణకు పోలీస్ శాఖ నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. నేర నియంత్రణలో ప్రతిభ కనబరిచి, విధుల్లో అంకితభావంతో పనిచేసే సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించడంతో పాటు తగిన ప్రోత్సాహకాలు అందజేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి సాగు, అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు 8712659973 నంబర్కు వాట్సప్ ద్వారా తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. గంజాయి సాగుకు సంబంధించిన సమాచారాన్ని అందించిన వారికి ఒక్కో మొక్కకు రూ.50 చొప్పున నగదు రివార్డు అందజేస్తామని వెల్లడించారు. గంజాయి రహిత సమాజ నిర్మాణానికి పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ కోరారు.

# పత్తి పంటలో గంజాయి సాగు.. 50 గంజాయి మొక్కలు స్వాధీనం

**- తలమడుగు మండలం అర్లి గ్రామ శివారులో ఘటన**

**- గంజాయి మొక్కల విలువ సుమారు రూ.5 లక్షలు**

**- నిందితుడిపై తలమడుగు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, అరెస్టు, రిమాండ్....**

**- ఎస్ఐ డి రాధిక**



ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం అర్లి గ్రామ శివారులోని వ్యవసాయ భూమిలో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని తలమడుగు పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి వ్యవసాయ భూమిలో సాగు చేస్తున్న 50 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ.5 లక్షలు ఉంటుందని అంచనా. విశ్వసనీయ సమాచారం మేరకు తలమడుగు ఎస్ఐ డి. రాధిక పోలీసు సిబ్బందితో కలిసి అర్లి గ్రామ శివారులోని అనుమానిత వ్యవసాయ భూమిని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో పత్తి పంట మధ్యలో అక్కడక్కడ గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు గుర్తించారు.

నిందితుడి వివరాలు : చింతలపల్లి రాజారెడ్డి (65), ఎ/శీ చింతలపల్లి వెంకటరెడ్డి, అర్లి గ్రామం, తలమడుగు మండలం. నిందితుడు తనకు చెందిన సర్వే నంబర్ 62/ఆ/1లోని 2 ఎకరాల 23 గుంటల వ్యవసాయ భూమిలో పత్తి పంటతో పాటు ఎవరికీ అనుమానం రాకుండా గంజాయి మొక్కలు సాగు చేసినట్లు పోలీసుల విచారణలో అంగీకరించాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సుమారు 50 గంజాయి మొక్కలను పెంచినట్లు తెలిపాడు. పోలీసులు పంచుల సమక్షంలో 50 గంజాయి మొక్కలను లెక్కించి, వాటికి నంబర్లు వేసి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై నిందితుడిపై కేసు నమోదు చేసి, నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి సాగు, విక్రయం, రవాణాకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తలమడుగు ఎస్ఐ డి. రాధిక తెలిపారు. అక్రమ గంజాయి సాగు, విక్రయాలకు సంబంధించిన సమాచారం ఉంటే 8412659973 నంబర్ కు వాట్సప్ ద్వారా తెలియజేయాలని ఈ నెంబర్ జిల్లా ఎస్పీ గారిచే నిర్వహించబడుతుందని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. గంజాయి పండించిన వారికి ప్రభుత్వ పథకాలు వర్తించకుండా సిఫార్సు చేయడం జరుగుతుందని గంజాయికి దూరంగా ఉంటూ గంజాయి రహిత జిల్లా నిర్మాణానికి, యువత ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు.

# వేలంలో రూ.3 లక్షలు పలికిన ఒక్క బెల్ట్‌షాప్..!

**- గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు..**

**- ఒక్కో బాటిల్‌పై రూ.10 నుంచి రూ.20 అదనం**

**- బెల్ట్‌షాపుల వేలంపాటపై వీడీసీల తీరుపై విమర్శలు..**

**- ఎక్సైజ్ శాఖ పర్యవేక్షణపై ప్రశ్నలు**

మెట్‌పల్లి డివిజన్, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర) : గ్రామాల్లో బెల్ట్‌షాపుల నిర్వహణకు వేలం పాటలు నిర్వహించడం, వాటి ద్వారా భారీ మొత్తాలు వసూలు చేయడం చర్చనీయాంశంగా మారుతోంది. మెట్‌పల్లి మండలం ఆత్మనగర్ గ్రామంలో ఆదివారం బెల్ట్‌షాప్ నిర్వహణ కోసం నిర్వహించిన వేలంలో ఏకంగా రూ.3 లక్షల ధర పలికినట్లు తెలిసింది. గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వేలంలో పోటాపోటీగా పాల్గొనగా, ఒకరు రూ.3 లక్షలకు వేలం పాడి బెల్ట్‌షాప్ నిర్వహణను దక్కించుకున్నట్లు సమాచారం. వేలంలో పాల్గొనే వారి నుంచి ముందుగానే రూ.10 వేల చొప్పున డిపాజిట్ తీసుకున్నట్లు




తెలిసింది. గతేడాది ఇదే గ్రామంలో మూడు బెల్ట్‌షాపులకు ఒక్కోదానికి రూ.లక్ష చొప్పున వేలం నిర్వహించగా, ఈ ఏడాది ఒక్క బెల్ట్‌షాప్‌కే రూ.3 లక్షలు పలకడం గమనార్హం. ఈ పరిణామం గ్రామాల్లో బెల్ట్‌షాపుల నిర్వహణకు ఉన్న డిమాండ్, వాటి ద్వారా లభించే ఆదాయంపై చర్చకు దారితీస్తోంది.

**బాటిల్‌పై అదనపు ధర వసూలు**

గ్రామాల్లోని బెల్ట్‌షాపుల్లో మద్యం విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని చోట్ల ఒక్కో మద్యం బాటిల్‌పై రూ.10 నుంచి రూ.20 వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. గ్రామాల్లో బహిరంగంగా మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఈ ఆరోపణలపై అధికారుల వివరణ తెలియాల్సి ఉంది.

**గ్రామాభివృద్ధి పేరుతో వేలం పాటలా?**

గ్రామాల అభివృద్ధి కోసం పనిచేయాల్సిన గ్రామాభివృద్ధి కమిటీలు (వీడీసీలు) బెల్ట్‌షాపుల నిర్వహణ కోసం వేలం పాటలు నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. గ్రామాభివృద్ధి పేరుతో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు అవకాశం కల్పిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. బెల్ట్‌షాపుల ద్వారా వచ్చే ఆదాయం ఎక్కడికి వెళ్తోంది? వేలం పాటలకు ఎలాంటి నిబంధనలు పాటిస్తున్నారు? మద్యం విక్రయాలకు సంబంధించి అనుమతులు ఉన్నాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**అధికారుల పర్యవేక్షణ ఏదీ?**

గ్రామాల్లో బెల్ట్‌షాపుల నిర్వహణ, అధిక ధరల వసూళ్లు, అనధికార మద్యం విక్రయాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ఆత్మనగర్ గ్రామంలో రూ.3 లక్షలు పలికిన వేలం వ్యవహారంపై విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయా లేదా అనేది నిర్ధారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేసి, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# సామాన్యుడి కష్టార్జితానికి పటిష్ట భద్రతా కవచం!

**బ్యాంకులు, ఏటీఎంల వద్ద భద్రతలో నిర్లక్ష్యానికి తావులేదు**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

పెద్దపల్లి బ్యూరో చీఫ్, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర): సామాన్య ప్రజలు జీవితాంతం కష్టపడి సంపాదించి దాచుకున్న నగదు, బంగారు ఆభరణాలకు పటిష్ట భద్రత కల్పించడమే లక్ష్యంగా బ్యాంకులు, ఏటీఎంల వద్ద భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు. ఖాతాదారుల ఆస్తుల రక్షణలో బ్యాంకు యాజమాన్యాలు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని, భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పోలీసు అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులతో సీపీ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. బ్యాంకులు, ఏటీఎంల వద్ద ప్రస్తుతం అమలవుతున్న భద్రతా ఏర్పాట్లను సమీక్షించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నేరాల నివారణకు పటిష్ట



చర్యలు చేపట్టాలని సూచించారు.

**నాణ్యమైన సీసీ కెమెరాలతో నిరంతర నిఘా**

బ్యాంకుల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు స్పష్టమైన దృశ్యాలను చిత్రీకరించేలా హైరిజల్యూషన్ కెమెరాలను వినియోగించాలని సీపీ సూచించారు. నేరగాళ్లు కెమెరాలపై రంగులు చల్లడం లేదా ఇతర మార్గాల్లో ఆధారాలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించినా, కీలక దృశ్యాలు భద్రంగా ఉండేలా డీవీఆర్‌లను సురక్షితమైన, రహస్య ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్యాంకుల ప్రధాన ద్వారాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు (డీఎఫ్ఎండీ), భద్రతా సిబ్బంది వద్ద హ్యాండ్‌హెల్డ్ మెటల్ డిటెక్టర్లు (హెచ్‌హెచ్ఎండీ) తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. బ్యాంకుల ప్రాంగణంతో పాటు పార్కింగ్ ప్రాంతాలు కూడా సీసీ కెమెరాల నిఘాలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**ఏటీఎంల వద్ద 24 గంటల భద్రత**

పెద్దపల్లి జోన్ పరిధిలో 109 బ్యాంకులు, 79 ఏటీఎంలు, మంచిర్యాల జోన్ పరిధిలో 109 బ్యాంకులు, 89 ఏటీఎంలు ఉన్నాయని సీపీ వెల్లడించారు. ప్రతి ఏటీఎం వద్ద శిక్షణ పొందిన భద్రతా సిబ్బందిని నియమించడంతో పాటు, అలారం వ్యవస్థలు సక్రమంగా పనిచేసేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఏటీఎంలలో నగదు నింపే సమయంలో ముందస్తుగా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తద్వారా బ్లూకోట్స్, పెట్రోలింగ్ వాహనాల ద్వారా అవసరమైన పోలీసు ఎస్కార్ట్ భద్రత కల్పించేందుకు వీలుంటుందని తెలిపారు. సెలవు రోజులు, తెల్లవారుజామున, మధ్యాహ్న భోజన విరామ సమయాల్లో దొంగతనాలు జరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని అప్రమత్తతను మరింత పెంచాలని సూచించారు.

**ఖాతాదారులను లక్ష్యంగా చేసుకునే ముఠాలపై నిఘా**

బ్యాంకుల నుంచి నగదు, బంగారు ఆభరణాలు తీసుకొని బయటకు వచ్చే ఖాతాదారులను లక్ష్యంగా చేసుకునే నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు. దృష్టి మళ్లించి నగదు దోచుకునే ముఠాల కదలికలను గుర్తించేందుకు బ్యాంకు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది వేగంగా స్పందించేలా మాక్ డ్రిల్స్ నిర్వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే డయల్ 112కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. "ప్రజల కష్టార్జితానికి రక్షణ కల్పించడం బ్యాంకులు, పోలీసుల ఉమ్మడి బాధ్యత. ఖాతాదారుల నమ్మకాన్ని కాపాడటంలో ఏ చిన్న నిర్లక్ష్యాన్నీ ఉపేక్షించేది లేదు"లిలి అని సీపీ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, పలువురు సీఐలు, ఎస్ఐలు, వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రిమ్స్ ఎస్ఎన్‌సీయూ ఘటనలో శిశువుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ

**- ఐదుగురు శిశువులు మృతి.. 17 మంది డిశ్చార్జి**

**- హైదరాబాద్‌లో ఐదుగురు శిశువులకు చికిత్స..**

**- ఆరోగ్యం నిలకడగా ఉంది**

**- నవజాత శిశువుల వైద్య సేవలను మరింత బలోపేతం చేశాం**

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ రిమ్స్‌లోని ప్రత్యేక నవజాత శిశువుల సంరక్షణ విభాగం (ఎస్ఎన్‌సీయూ) ఘటనలో ప్రభావితమైన 27 మంది శిశువుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఆదివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనలో ఐదుగురు శిశువులు మృతి చెందగా, 17 మంది చికిత్స అనంతరం డిశ్చార్జి అయ్యారని, మరో ఐదుగురు హైదరాబాద్‌లోని ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. ప్రస్తుతం ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న శిశువుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని పేర్కొన్నారు.

చికిత్స అనంతరం ఇళ్లకు చేరుకున్న 17 మంది శిశువుల ఆరోగ్య పరిస్థితిని సంబంధిత వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల ద్వారా క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డిశ్చార్జి అయిన వారిలో ఏడుగురు మహారాష్ట్రకు చెందినవారు కాగా, పది మంది ఆదిలాబాద్ జిల్లాకు చెందినవారని వివరించారు. మహారాష్ట్రకు చెందిన ఏడుగురు శిశువుల ఆరోగ్య పరిస్థితిపై నిరంతర పర్యవేక్షణ కోసం నాందేడ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సమాచారం అందించామని, అక్కడి అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన పది మంది శిశువులకు స్థానిక వైద్య సిబ్బంది ద్వారా నిరంతర వైద్య పర్యవేక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రిమ్స్‌లో ప్రత్యేక నవజాత శిశువుల వైద్య సంరక్షణ విభాగాన్ని (ఎంఎన్ఐసీయూ), స్టెప్‌డౌన్ యూనిట్‌ను బలోపేతం చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రస్తుతం 18 పడకల ఎంఎన్ఐసీయూ, 12 పడకల స్టెప్‌డౌన్ యూనిట్ కలిపి మొత్తం 30 పడకలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎంఎన్ఐసీయూలో ఆక్సిజన్ సదుపాయంతో 11 పడకలు, ఆక్సిజన్ సదుపాయం లేని ఏడు పడకలు ఉన్నాయని వివరించారు. స్టెప్‌డౌన్ యూనిట్‌లో ఆక్సిజన్ సదుపాయంతో 12 పడకలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అదనంగా మరో నాలుగు పడకలను ఏర్పాటు చేయనున్నట్లు, అవి అందుబాటులోకి వస్తే మొత్తం పడకల సంఖ్య 34కు చేరుతుందని తెలిపారు.

ప్రత్యేక వైద్య సంరక్షణ అవసరమైన నవజాత శిశువులకు సకాలంలో తగిన చికిత్స అందించేందుకు అవసరమైన వైద్య సదుపాయాలను మరింత మెరుగుపరుస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఘటనలో ప్రభావితమైన శిశువుల ఆరోగ్య పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తూ, అవసరమైన వైద్య చికిత్సతో పాటు తదుపరి పర్యవేక్షణ చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. శిశువుల కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.

# ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధం!

**తాగునీటికి ప్రాధాన్యం.. ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సాహం**

**రబీ ప్రణాళికలు, నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి: భట్టి విక్రమార్క**

రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర): ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో నిర్వహించిన 'రైతు నేస్తం' వీడియో కాన్ఫరెన్స్‌లో ఢిల్లీ నుంచి పాల్గొన్న ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. ప్రపంచ వాతావరణ సంస్థ అంచనాల ప్రకారం ఎల్‌నినో ప్రభావం డిసెంబర్ నాటికి గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని, 2027 వరకు కొనసాగవచ్చని తెలిపారు. తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, చెరువుల్లోని నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పటికే సాగులో ఉన్న పంటలను కాపాడుకోవడంతో పాటు తక్కువ నీటితో, స్వల్పకాలంలో చేతికొచ్చే పంటలను సాగు చేయాలని, నీటి లభ్యత లేని ప్రాంతాల్లో పంటలు వేసి నష్టపోవద్దని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో సుమారు 15 లక్షల ఎకరాల మేర వరి సాగు విస్తీర్ణం తగ్గిందని తెలిపారు. రబీ సీజన్‌లో పప్పుదినుసులు, నూనెగింజలు, స్వల్పకాలిక పంటల సాగును ప్రోత్సహించాలని, అందుబాటులో ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరా, భూగర్భ జలాల లభ్యతపై రైతులకు వాస్తవ పరిస్థితులను వివరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

పంటల సంరక్షణ, తాగునీటి సరఫరాపై దృష్టి: కలెక్టర్

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఉప్పరిగూడ రైతు వేదికలో జిల్లా కలెక్టర్



సి. నారాయణ రెడ్డి రైతులు, అధికారులతో మాట్లాడారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలను కాపాడటంతో పాటు అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా రబీ సాగు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. బోరుబావులపై ఆధారపడుతున్న ప్రాంతాల్లో విద్యుత్, భూగర్భ జలాలను పొదుపుగా వినియోగించాలని, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను ప్రోత్సహించాలని తెలిపారు. వచ్చే వేసవి వరకు ప్రజలు, పశువులకు తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, మిషన్ భగీరథ నీటి సరఫరాను పర్యవేక్షిస్తూ పాత తాగునీటి పథకాలు, బోర్లు, మోటార్లకు మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని, పంటలు సాగు చేయలేని చోట గ్రామీణ ఉపాధి పనులు చేపట్టి నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్ సమీపంలోని మార్కెట్ అవకాశాలను వినియోగించుకొని ఆకుకూరలు, స్వల్పకాలిక పంటల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుజాత, డీపీఓ సురేష్ మోహన్, డీఆర్డీఏ పీడీ శ్రీలత, ఉద్యానవన శాఖ అధికారి సురేష్, మిషన్ భగీరథ అధికారి రాజేశ్వర్ రావు, ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నేరేడ్ మేట్, కాకతీయ నగర్ లో అనుమతుల్లేకుండా నిర్మాణాలు..?

***అక్రమ నిర్మాణంపై టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యమా?***





మల్కాజిగిరి, అక్టోబర్ 12, విజన్ ఆంధ్ర : నేరేడ్ మేట్, కాకతీయ నగర్, సమీపంలోని మధురానగరిలో అనుమతులు లేకుండానే బహుళ అంతస్తుల భవన నిర్మాణం జరుగుతోందనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. భవనంపై అదనపు అంతస్తు నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు కనిపిస్తున్నప్పటికీ, సంబంధిత టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భవన నిర్మాణానికి సంబంధించి అనుమతులు ఉన్నాయా? అనుమతులు ఉంటే ఎన్ని అంతస్తులకు మంజూరు చేశారు? ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణం ఆమోదించిన ప్లాన్‌కు అనుగుణంగానే ఉందా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నట్లయితే, వాటిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. నిర్మాణ అనుమతులు, భవన ప్లాన్, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చినప్పుడు అధికారులు స్పందిస్తున్నారా? క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారా? నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నట్లు తేలితే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మదుర నగర్, కాకతీయ నగర్ లోని సదరు భవన నిర్మాణంపై టౌన్‌ప్లానింగ్ అధికారులు సమగ్ర విచారణ జరిపి, నిర్మాణ అనుమతుల వివరాలను వెల్లడించడంతో పాటు నిబంధనల ఉల్లంఘన జరిగిందో లేదో స్పష్టం చేయాలని కోరుతున్నారు.అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడిస్తారా? నిర్మాణంపై క్షేత్రస్థాయి విచారణ చేపడతారా? అనేది వేచి చూడాలి.

# వెట్టిచాకిరీ నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించాలి

**'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని ప్రారంభించిన : కలెక్టర్ ఖుష్బూ గుప్తా**





మహబూబ్ నగర్ అక్టోబర్ 12 విజన్ ఆంధ్ర ప్రతినిధి : వెట్టిచాకిరీ నిర్మూలన, కార్మికుల హక్కుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో 'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వెట్టిచాకిరీకి గురవుతున్నచేయండి కార్మికులను గుర్తించి, వారికి విముక్తి కల్పించడంతో పాటు తగిన పునరావాసం అందించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయం, ఇటుక బట్టీలు, ఆక్వాకల్చర్, గనులు, క్వారీల వంటి అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితులను పరిశీలిస్తూ, వెట్టిచాకిరీ బాధితులను గుర్తించడంలో సంబంధిత శాఖల అధికారులు చురుగ్గా వ్యవహరించాలని పేర్కొన్నారు. 'స్వేచ్ఛా రథం' జిల్లావ్యాప్తంగా పర్యటిస్తూ వెట్టిచాకిరీ నిర్మూలన, కార్మికుల హక్కులు, కార్మికులపై జరిగే దోపిడీని అరికట్టే మార్గాలపై ప్రజలకు అవగాహన కల్పించనుంది. సమాచార, విద్య, ప్రచార సామగ్రి ద్వారా కార్మికులకు చట్టపరమైన హక్కులు, ప్రభుత్వ రక్షణ వ్యవస్థలపై చైతన్యం కల్పించనున్నారు. వెట్టిచాకిరీ లేదా కార్మికుల దోపిడీకి సంబంధించిన సమాచారం అందించేందుకు, సహాయం పొందేందుకు టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 080-69434343 ను సంప్రదించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఈ ప్రచార కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సాయి శివానీ,కార్మిక శాఖ ఇంచార్జి అసిస్టెంట్ కమిషనర్ మహమ్మద్ అల్తాఫ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చర్లపల్లి గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక...!




కాప్రా/అక్టోబర్ -12(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : చర్లపల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా రుద్రగోని రాంచందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా రాగీరు నరసింహ గౌడ్, కోశాధికారిగా కాసుల శశికాంత్ గౌడ్, ఉపాధ్యక్షులుగా బొడిగె రాములు గౌడ్,బిజ్జ ఆనంద్ రాజు గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా బొడిగె శ్రీరాములు గౌడ్, జీడి శ్రీరాములు గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రాగీరు నాథంగౌడ్,బొడిగె క్రాంతి గౌడ్ లు ఎన్నికయ్యారు.గౌడ సంఘం సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బి శ్రావణ్ కుమార్ గౌడ్, నిమ్మల అశోక్ గౌడ్,కె ఆనంద్ గౌడ్,బొడిగె రాజు గౌడ్,ఆర్ వెంకటేష్ గౌడ్,ఆర్ బాబు గౌడ్,ప్రభాకర్ గౌడ్,ఆర్ వినయ్ సాగర్ గౌడ్,బి ప్రేమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కోతలతో రైతులు అల్లాడుతున్నారు.

**సబ్‌స్టేషన్ల వద్ద ధర్నాకు బడే నాగజ్యోతి పిలుపు.**




ములుగు అక్టోబర్ 12, విజన్ ఆంధ్ర ప్రతినిధి : కరెంట్ కోతలతో రైతులను అగచాట్లకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నెల 14వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు ములుగు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద ధర్నా నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ లిబడే నాగజ్యోతిలి పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ అందించారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం 6 గంటల పాటు కూడా సక్రమంగా విద్యుత్ ఇవ్వలేక రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆమె విమర్శించారు. విద్యుత్ కోతల వల్ల పంటలకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతుల సంక్షేమం కోసం పనిచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ పాలనకు మధ్య తేడా ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ములుగు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని సబ్‌స్టేషన్ల వద్ద ధర్నా చేయాలని పార్టీ శ్రేణులకు ఆమె పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని రైతుల హక్కుల కోసం పోరాడాలని కోరారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ వారి పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని బడే నాగజ్యోతి స్పష్టం చేశారు.

# తాంసీ మండలం లోని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు



ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర)తెలంగాణ ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రతిష్టాత్మకంగా నిర్మించి ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ, కల్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను తాంసి మండల కేంద్రంతో పాటు బండల్ నాగపూర్ గ్రామంలో నేడు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో కలిసి ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్బంగా లబ్ధిదారులకు సంబంధిత చెక్కులను పంపిణీ చేసి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి సొంతింటి కల సాకారం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇళ్లను నిర్మిస్తూ వారి కళ్ళల్లో ఆనందం నింపుతోందన్నారు. కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ అడ్డి భోజరెడ్డి , ఆత్మ కమిటీ చైర్మన్ కౌడాల నారాయణ, బండల్ నాగపూర్ సర్పంచ్ పుష్ప, హౌసింగ్ ఏఈ నషీర్, హౌసింగ్ డీఈ రమేష్, ఎంపిడివో మోహన్ రెడ్డి, తాంసి ఎమ్మార్వో మధుసూదన్, తలమడుగు ఎమ్మార్వో రాజేష్ మోహన్ ,మార్కెట్ కమిటీ మెంబెర్ ధనుంజయ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంఎస్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి సిల్వర్ జూబ్లీ వేడుకలు..!

## 25 ఏళ్లుగా కంటి వైద్య సేవలు..

## ముఖ్య అతిథిగా డాక్టర్ గట్టమనేని బాబు రావు..!



కాప్రా/అక్టోబరు 11(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్--మీరిపేట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంఎస్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి 25వ వార్షికోత్సవం (సిల్వర్ జూబ్లీ) వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని కాప్రా సర్కిల్ పరిధిలో రాధిక థియేటర్ సమీపంలోని స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. పాతికేళ్లుగా ప్రజలకు కంటి వైద్య సేవలందిస్తున్న ఆసుపత్రి ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకలకు లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ట్రస్ట్ సభ్యులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది హాజరయ్యారు.

**ముఖ్య అతిథిగా డాక్టర్ గట్టమనేని బాబు రావు**

ఈ వేడుకలకు లయన్స్ క్లబ్ మాజీ అంతర్జాతీయ డైరెక్టర్ డాక్టర్ గట్టమనేని బాబు రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మల్టిపుల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ లయన్ ఏ. అమర్‌నాథ్ రావు, జిల్లా గవర్నర్ లయన్ కల్లెం కృష్ణారెడ్డి గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా లయన్ కే. హరీశ్ రెడ్డి, లయన్ కే. ఇన్నా రెడ్డి, లయన్ మంద సురేశ్ కుమార్, లయన్ గుంటుక శేఖర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

**పాతికేళ్లుగా కంటి వైద్య సేవలు**

లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్--మీరిపేట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంఎస్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి, ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎల్వీపీఈఐ) అనుబంధ సంస్థగా కంటి వైద్య సేవలందిస్తోంది. కంటి ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తోంది. ఆసుపత్రి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి.

**ట్రస్ట్ బాధ్యుల పాల్గొనడం**

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ లయన్ చింతల రాంచందర్, కార్యదర్శి లయన్ పొలాస రమేశ్, కోశాధికారి లయన్ ఎస్. ఆంజిరెడ్డి పాల్గొన్నారు. ఆసుపత్రి సేవలను మరింత విస్తరించడం, భవిష్యత్తులోనూ ప్రజలకు మెరుగైన కంటి వైద్య సేవలు అందించడం వంటి అంశాల్లో సిల్వర్ జూబ్లీ వేడుకలు ప్రాధాన్యాన్ని చాటాయి. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ట్రస్ట్ సభ్యులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా 'హరీష్ కుమార్ శర్మ' రచించిన 'అగ్ని గవాక్షం' కవితల పుస్తకావిష్కరణ







హైదరాబాద్ అక్టోబర్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్) : ప్రముఖ సాహితీ సాంస్కృతిక సంస్థ "సాహితీ కళాభారతి" ఆధ్వర్యంలో ప్రముఖ కవి, పాటల రచయిత, గాయకుడు, వ్యాఖ్యాత హరీష్ కుమార్ శర్మ రచించిన 'అగ్ని గవాక్షం' కవితల పుస్తకావిష్కరణ సభ రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్, మొదటి అంతస్తు,హైదరాబాద్ లో ఆదివారం సాయంత్రం అత్యంత వైభవంగా, ఘనంగా జరిగింది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రముఖ సాహితీవేత్త దాస్యం సేనాధిపతి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా ప్రముఖ కవి, సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, విచ్చేసి, 'అగ్ని గవాక్షం' పుస్తకాన్ని ఆనందోత్సవాల మధ్య ఆవిష్కరించి, అభినందించారు. తొలిప్రతిని రచయిత హరీష్ కుమార్ శర్మ తన అక్కా బావలైన త్రివేణి, రవీంద్రాచార్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, పుస్తక ఆవిష్కర్త మౌనశ్రీ మల్లిక్ మాట్లాడుతూ, సమాజం హితం గూర్చి నిరంతరం చేసే ఆలోచనలే అద్భుతమైన కవితలుగా ఆవిష్కరించబడతాయని, అటువంటి సమాజ హితకారి 'హరీశ్ కుమార్ శర్మ' అని ప్రశంసించారు. ప్రపంచాన్ని మార్చు దిశగా నడిపించేది కవిత్వమొక్కటే నని అన్నారు. సమాజానికి ఆదర్శంగా ఉండే కవి యొక్క కవిత్వమే విలువను పొందుతుందదని అన్నారు. సమాజాన్ని తాత్విక దృష్ట తో చూస్తూ అంతే తాత్వికతను ఈ పుస్తకం ద్వారా సమాజానికి అందించిన సార్ధక కవి 'హరీశ్ కుమర్ శర్మ' అని కొనియాడారు. కవిత్వం అనేది ఒక ప్రత్యేకమైన భాష అని పేర్కొన్నారు. ఆ భాష నేర్చిన భావుకుడు హరీష్ కుమార్ శర్మ అంటూ, నిరంతరం ఈ కవితా సేద్యం కొనసాగాలని, ఆశీర్వదిస్తూ మరిన్ని పుస్తకాలను వెలువరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత హరీష్ కుమార్ శర్మ మాట్లాడుతూ,ఈ"అగ్ని గవాక్షం" తన రెండవ కవితా సంపుటి అని, ఒక కవిగా తనదైనటువంటి ఆలోచనలను, భావాలను అక్షర రూపంలో ఆవిష్కరించాలన్న సంకల్పంతో ఈ అగ్ని గవాక్షం పుస్తకాన్ని రాశానని తెలిపారు. ఈ పుస్తకంలో మొత్తం 108 కవితలు ఉన్నాయని తెలిపారు. తనను ఎంతగానో ప్రోత్సహించి కవిగా పరిచయం చేసిన తన శ్రేయోభిలాషి మౌనశ్రీ మల్లిక్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇప్పటినుంచి ప్రతి ఏటా ఒక పుస్తకాన్ని ఆవిష్కరింస్తానని తెలిపారు. తాను ఇప్పటివరకు 80కు పైగా పాటలను రాశానని అందులో 50 పాటలు భక్తి పాటలే నని తెలిపారు. భవిష్యత్తులో సినీ గీతాలను కూడా రాసే ఆలోచనలో ఉన్నానని హరీష్ కుమార్ శర్మ తెలిపారు. ప్రముఖ అడ్వకేట్, కవి, 'చెండి మహేందర్ రెడ్డి' మాట్లాడుతూ, సమాజానికి మేల్కొన పరిచేలా హరీష్ కుమార్ శర్మ రాసిన కవితలు ఎంతో ఆలోచనాత్మకంగా ఉన్నాయని ప్రశంసించారు. నిజంగా కవులు తమ కవితలతో ప్రజలలో మంచి మార్పు, చైతన్యం తీసుకొస్తారని, తెలంగాణ ఉద్యమంలో కూడా మన కవులు ఎంతో కీలకపాత్రను పోషించారని తెలిపారు. మహేందర్ రెడ్డి ప్రసంగిస్తూ, తాను కవిని కాను అని అక్షరాలతో జీవితం మాట్లాడాలని తలపించే మనిషినని, 'మహేంద్రశ్రీ' పేరుతో తాను కూడా "నాడు - నేడు" కాలం రాసిన మార్పుల 369 కవితలతో పుస్తకాన్ని రాశానని తెలుపుతూ, పుస్తకంలో 'నాడు' లో మిగిలిన వెలుగుని 'నేడు' లో పెరిగిన నీడను అక్షరాలతో కూర్చి కవితల సంపుటిని తాను ఆవిష్కరించానని ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి తెలిపారు. ప్రత్యేక అతిథిగా ప్రముఖ సాహితీవేత్త శైలజామిత్ర పాల్గొని గ్రంథ విశేషాలను కొనియాడారు. ప్రముఖ కవి, కథా రచయిత పెద్దూరి వెంకటదాస్ రచయితకు శుభాకాంక్షలు తెలియజేయగా, విశిష్ట అతిథిగా పాతూరి వెంకట్రావు, గౌరవ అతిథులు మదన్ మోహన్ రెడ్డి, తూర్పు మల్లా రెడ్డి పుస్తక విశేషాలను కొనియాడుతూ, ఆధునిక వచన కవిత్వపు గొప్పతనాన్ని హరీష్ కుమార్ శర్మ అందిపుచ్చుకున్నాడని ప్రశంసించి గౌరవించారు. కార్యక్రమంలో భాగంగా 'ఇతిహాస సంకలన సమితి' ఆధ్వర్యంలో ప్రదర్శించిన 'ముసునూరు నాయకులు' చారిత్రక నాటక ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ పుస్తక ఆవిష్కరణ సభకు పలువురు సాహితీవేత్తలు సాహితీప్రియులు, కవులు రచయితలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 'థ్రోన్ ఆఫ్ గ్రేస్" కాలేజ్, ఆధ్వర్యంలో ఘనంగా స్నాతకోత్సవం, పురస్కారాల ప్రదానోత్సవం

హైదరాబాద్ అక్టోబర్ 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : 'ఎన్ ఎ టి ఎ' ద్వారా గుర్తింపు పొందింన, ఎఇజిఎ మినిస్ట్రీస్, లాస్ ఏంజిల్స్, యుఎస్ఏ కి అనుబంధంగా ఉన్న ,ప్రముఖ "థ్రోన్ ఆఫ్ గ్రేస్" కాలేజ్, టిఎస్ అండ్ ఎం. ఐఎన్సి, హైదరాబాద్, తెలంగాణ వారి స్నాతకోత్సవం అలాగే పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమం శుక్రవారం సాయంత్రం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం లోని ఎన్టీఆర్ ఆడిటోరియం, నాంపల్లి, హైదరాబాద్ లో ఆనందోత్సాహల మధ్య ఘనంగా జరిగింది. "థ్రోన్ ఆఫ్ గ్రేస్" కాలేజ్ డైరెక్టర్, ప్రెసిడెంట్ బిషప్ డాక్టర్ చింత డేవిడ్ జాన్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో"థ్రోన్ ఆఫ్ గ్రేస్" కాలేజ్ లో "సి పి హెచ్ ప్రీచింగ్ కోర్సు" లను పూర్తి చేసుకున్న పలువురికి కాన్వకేషన్ సర్టిఫికేట్స్ ప్రధానం చేశారు. కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ చీఫ్ బిషప్, బిషప్ డాక్టర్ విల్సన్ సింఘం, గౌరవ అతిథిగా గౌరవనీయులు చైర్మన్ బిషప్ డాక్టర్ ఎనోక్ ప్రభాకర్ హాజరై, సిపిహెచ్ కోర్సును పూర్తి చేసిన దుబ్బాకుల సంఘమిత్ర జీవన్దాస్ కు అలాగే ఇతరులకు కాన్వకేషన్ సర్టిఫికెట్లను ప్రధానం చేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులకు గౌరవ డాక్టరేట్ పురస్కారం అలాగే సేవా రత్న పురస్కారాలను ప్రధానం చేసి సత్కరించారు. ఇందులో భాగంగా చర్చి, సువార్త ప్రచారం, సాంఘిక సేవ, వయోజన అక్షరాస్యత, బాలల అభివృద్ధి, విద్య మొదలైన రంగాలలో సమాజానికి చేసిన విశిష్ట సేవలకు గాను, ఆశీర్వాద్ లైఫ్ లైన్ విజన్, ఫౌండర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ శాంత రాజు అకెపోగు కు అలాగే డాక్టర్ ప్రశాంత్ కుమార్ కు 'ది థ్రోన్ ఆఫ్ గ్రేస్ మినిస్ట్రీస్, హైదరాబాద్, తెలంగాణ, సంస్థ 'సేవా రత్న' గౌరవ పురస్కారాన్ని ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.







# జాతీయ పోటీలకు రామగుండం 'టీమ్ పర్యావరణ్' దూకుడు!!

- **ఎన్‌ఓసీఈటీ దక్షిణ ప్రాంతీయ పోటీల్లో ఘన విజయం**
- **హైదరాబాద్‌లో మెరిసిన రామగుండం ప్రతిభ**
- **జ్ఞానం, జట్టు సమన్వయంతో విజయం**

పెద్దపల్లి బ్యూరో చీఫ్, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్ వేదికగా నిర్వహించిన ఎన్టీపీసీ ఆపరేషన్ కమ్యూనిటీ ఎక్సలెన్స్ టెస్ట్ (ఎన్ఓసీఈటీ - 2026) ప్రాంతీయ పోటీల్లో రామగుండం, తెలంగాణకు చెందిన 'టీమ్ పర్యావరణ్' అద్భుత ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచింది. ప్రతిష్ఠాత్మకమైన ఈ పోటీలో సత్తా చాటిన రామగుండం బృందం, ఇప్పుడు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించేందుకు అర్హత సాధించింది. దక్షిణ భారత ఎన్టీపీసీ ప్రాజెక్టుల మధ్య జరిగిన ఈ పోటీలో వల్లూరు, సింహాద్రి, కుడ్గి, రామగుండం, తెలంగాణ ప్రాజెక్టులతో పాటు దక్షిణ ప్రాంతీయ ప్రధాన కార్యాలయానికి చెందిన బృందాలు పాల్గొన్నాయి. ఆయా బృందాలు తమ సాంకేతిక పరిజ్ఞానం, విశ్లేషణాత్మక ఆలోచనా విధానం, సమస్యల పరిష్కార సామర్థ్యంతో పోటీని ఆసక్తికరంగా మార్చాయి. అయితే, సమయస్ఫూర్తి, వ్యూహాత్మక ఆలోచన, సమన్వయం, సమష్టి కృషితో ముందుకు సాగిన రామగుండం బృందం విజయాన్ని కైవసం చేసుకుంది. ప్రతి దశలోనూ ఆత్మవిశ్వాసంతో వ్యవహరిస్తూ, తమ నైపుణ్యాలను సమర్థంగా ప్రదర్శించిన సభ్యులు అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ విజయం రామగుండం ప్రాజెక్టు ప్రతిభకు, ఉద్యోగుల సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచింది. విజేత జట్టులో రవీ వుప్పాల, పోతు అశోక్, సాగర్ బరకాల, ఓంప్రకాశ్ బలరామ్ పటేల్ సభ్యులుగా ఉన్నారు. వీరి పట్టుదల, అంకితభావం, పరస్పర సహకారం, సమన్వయంతోనే ఈ ఘనత సాధ్యమైంది. వ్యక్తిగత




ప్రతిభను సమష్టి విజయంగా మలచిన ఈ బృందం, రామగుండం, తెలంగాణ ప్రాజెక్టుకు మరోసారి గర్వకారణంగా నిలిచింది. ప్రాంతీయ స్థాయిలో విజయకేతనం ఎగురవేసి, జాతీయ స్థాయి పోటీల్లో దక్షిణ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని దక్కించుకోవడం విశేషం. ఈ విజయం సహోద్యోగుల్లో నూతనోత్సాహాన్ని నింపడంతో పాటు, మరిన్ని విజయాలు సాధించేందుకు స్ఫూర్తినిస్తోంది. ఇప్పుడు జాతీయ స్థాయిలోనూ ఇదే ప్రతిభను పునరావృతం చేసి, ఎన్టీపీసీ రామగుండం ఖ్యాతిని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చాలనే లక్ష్యంతో బృందం ముందుకు సాగనుంది. విజేతలకు సహోద్యోగులు, శ్రేయోభిలాషుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రాంతీయ స్థాయిలో విజయఢంకా మోగించిన 'టీమ్ పర్యావరణ్' జాతీయ స్థాయిలోనూ విజయదుందుభి మోగించాలని ఎన్టీపీసీ కుటుంబం ఆకాంక్షిస్తోంది.

# ప్రజావాణికి 89 ఫిర్యాదులు



నిజామాబాద్, అక్టోబర్ 12 :( విజన్ ఆంధ్ర ) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 89 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు రాజా గౌడ్, వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 102 ఫిర్యాదులు..

- **ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తాం..**
- **అదనపు కలెక్టర్ కిరణ్మయి..**



రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 12, ( విజన్ ఆంధ్ర ) : సోమవారం సమీకృత రంగారెడ్డి జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 102 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి తో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ - 49, ఇతర శాఖలు - 53, మొత్తం 102 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధి నిధులు విడుదల చేయాలి

**కమిషనర్‌కు ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ వినతి**



హైదరాబాద్ : అక్టోబర్ 12 : విజన్ ఆంధ్ర : గ్రామీణాభివృద్ధి పనులకు సంబంధించిన నిధులు, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ కోరారు. సోమవారం హైదరాబాద్‌లో గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సీసీ రోడ్లు, మురికి కాలువలు, ఐకేపీ, గ్రామపంచాయతీ భవనాల బిల్లులు విడుదల చేయడంతో పాటు నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పట్టేపూర్ సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

# అసలే ఇరుకు... ఆపై పార్కింగ్... పోయేది ఎలా...?

- పార్కింగ్కు అడ్డాగా మారిన చర్చి రోడ్డు
- వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది





మిర్యాలగూడ, అక్టోబర్ 12,(విజన్ ఆంధ్ర): నల్లగొండ జిల్లాలోనే అత్యంత ప్రధాన వాణిజ్య కేంద్రమైన మిర్యాలగూడ రోజురోజుకి ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతుంది... సాగర్ ప్రధాన రహదారి మినహాయించి మిర్యాలగూడలో ఉన్న ఏ రోడ్లు విశాలంగా లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు పార్కింగ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల సాగర్ ప్రధాన రహదారిపై పలు జంక్షన్ లను మూసి వేయడంతో ఈ సమస్య మరింత కష్టతరంగా మారింది. దీంతో వాహనదారులు మిర్యాలగూడలో రెండో అత్యంత ప్రధాన రహదారిగా పేరు ఉన్న చర్చి రోడ్డు వాహనాల పార్కింగ్ లకు అడ్డాగా మారింది.

**ఆస్పత్రులు, స్కూల్స్ కు ప్రధాన రహదారి చర్చి రోడ్డు**

33 ఫీట్ల రోడ్డు కలిగిన చర్చి రోడ్డు మిర్యాలగూడలో రెండవ అత్యంత ప్రధాన రహదారిగా పిలుస్తారు. ఈ ప్రధాన రహదారి తెలంగాణ చౌక్ నుండి ఆర్డిఓ ఆఫీస్ కు లింకు రోడ్డుగా పిలుస్తారు. రహదారి వెంబడి దేవాలయాలు, స్కూల్స్ తో పాటు పదుల సంఖ్యలో ఆసుపత్రిలు ఉన్నాయి. అంతేకాకుండా వాణిజ్య సముదాయాలు కలిగిన ఈ చర్చి రోడ్డుపై వాహనాలను అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసి వాహనదారులు వారి వ్యక్తిగత పనులు గంటల తరబడి చేసుకుని రావడంతో ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగింది. రోడ్లపై పార్కింగ్ చేయరాదు అని పోలీసులు చెబుతున్నప్పటికీ వాహనదారులు పార్కింగ్ చేస్తూ వెళుతున్నారు. అయినప్పటికీ పోలీసులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వారి పనితనానికి అద్దం పడుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్చి రోడ్డుపై అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తున్న వాహనలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## హరిహర ప్రీమియర్ లీగ్ విజేతగా లయన్స్

*రన్నరప్‌గా జైంట్స్.. విజేతలకు ట్రోఫీ అందజేసిన శ్రీ సాయి హరిహర ఎస్టేట్స్ ఎండీ యాదవ రెడ్డి*




బోడుప్పల్,అక్టోబర్ 12(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : శ్రీ సాయి హరిహర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హరిహర ప్రీమియర్ లీగ్ (హెచ్‌హెచ్‌పీఎల్) సీజన్--4 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఫైనల్ పోరులో హరిహర లయన్స్ జట్టు విజయం సాధించి ఛాంపియన్‌గా నిలవగా, హరిహర జైంట్స్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. హరిహర గ్రూప్ కు చెందిన వివిధ గేటెడ్ కమ్యూనిటీల నివాసితుల మధ్య స్నేహభావం, ఐక్యత, క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఏటా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు.లీగ్ దశ అనంతరం ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో లయన్స్,జైంట్స్ జట్లు తలపడ్డాయి.విజయం సాధించిన లయన్స్ జట్టుకు శ్రీ సాయి హరిహర ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ అప్పిడి యాదవ రెడ్డి ఛాంపియన్‌షిప్ ట్రోఫీని అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా యాదవ రెడ్డి మాట్లాడుతూ.. వివిధ గేటెడ్ కమ్యూనిటీల నివాసితుల మధ్య పరిచయాలు పెంపొందించడం,పరస్పర సంబంధాలను బలోపేతం చేయడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడమే టోర్నమెంట్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్తులోనూ క్రీడా, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హరిహర ప్రీమియర్ లీగ్ వ్యవస్థాపకుడు హరి రెడ్డి, విజేత జట్టు కెప్టెన్ రాజశేఖర్ వర్మ,వైస్ కెప్టెన్ అమర్ సింహ,నిర్వాహకులు సైదులు గౌడ్,వినయ్ రెడ్డి,రమేష్ రెడ్డి,చేతన్,ప్రవీణ్ రెడ్డి,నర్సయ్య, సురేందర్,వివిధ జట్ల క్రీడాకారులు, గేటెడ్ కమ్యూనిటీల నివాసితులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

### స్టార్ ఫిట్‌నెస్ స్టూడియోను సందర్శించిన మాజీ మేయర్ అజయ్ యాదవ్

*బోడుప్పల్‌లో బ్రాంచ్--7 ప్రారంభం.. నిర్వాహకులకు శుభాకాంక్షలు*



బోడుప్పల్,అక్టోబర్ 11(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్టార్ ఫిట్‌నెస్ స్టూడియో బ్రాంచ్--7ను బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ సందర్శించారు.ఈ సందర్భంగా స్టూడియో నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.నేటి జీవనశైలిలో ఆరోగ్య పరిరక్షణకు వ్యాయామం ఎంతో అవసరమని, ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుంభం కిరణ్‌కుమార్ రెడ్డి,స్టార్ ఫిట్‌నెస్ వ్యవస్థాపకుడు జావెద్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**!!.విజన్ ఆంధ్ర కథనానికి స్పందన.!!**

# వాజ్‌పేయి నగర్ రోడ్లకు మోక్షం..!


విజన్ ఆంధ్ర
వాజ్‌పేయి నగర్‌లో రోడ్లకు గ్రహణం..!
మరో వారం రోజుల్లో రోడ్ల పనులు
- డీఈ శంకర్ సింగ్

- కమిషనర్ చొరవతో పూర్తయిన సీసీ రోడ్డు పనులు..
- విజన్ ఆంధ్ర కథనంపై స్పందించి సమస్య పరిష్కారానికి ఆదేశాలు
- ఏఈ అభిరామ్ పర్యవేక్షణలో కాంట్రాక్టర్ ద్వారా పనుల పూర్తి
- రహదారి కష్టాలు తీరడంతో స్థానికుల్లో హర్షం



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సకాలంలో స్పందిస్తే క్షేత్రస్థాయిలో సానుకూల ఫలితాలు సాధ్యమవుతాయని వాజ్‌పేయి నగర్‌లో పూర్తయిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు స్పష్టం చేస్తున్నాయి. కాలనీలో అసంపూర్తిగా నిలిచిపోయిన రహదారి పనులపై విజన్ ఆంధ్ర దినపత్రిక ప్రచురించిన కథనానికి స్పందించిన కమిషనర్ సమస్య పరిష్కారంపై దృష్టి సారించి, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఇంజినీరింగ్ విభాగం పనులను వేగవంతం చేయగా, సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయింది. ప్రజల ఇబ్బందులను గుర్తించి పరిష్కారానికి చొరవ చూపిన కమిషనర్ తీరుపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**గుంతలు, బురదతో ప్రజలకు తప్పని ఇక్కట్లు**

వాజ్‌పేయి నగర్‌లో గత కొంతకాలంగా రహదారి నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్లపై గుంతలు, వర్షపు నీరు నిలవడం, బురద పేరుకుపోవడంతో పాదచారులు, వాహనదారుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చిన్నారులు, వృద్ధులు సైతం రహదారిపై నడిచేందుకు అవస్థలు పడాల్సి వచ్చింది. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతో 'వాజ్‌పేయి నగర్‌లో రోడ్లకు గ్రహణం..!' అనే శీర్షికతో విజన్ ఆంధ్ర ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది.

**కమిషనర్ ఆదేశాలు.. పనుల్లో కదలిక**

విజన్ ఆంధ్ర కథనంపై స్పందించిన కమిషనర్ రహదారి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యమిచ్చారు. సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి, పనుల పురోగతిపై దృష్టి సారించాలని ఆదేశించారు. దీంతో అసిస్టెంట్ ఇంజినీర్ అభిరామ్ సంబంధిత కాంట్రాక్టర్‌తో సమన్వయం చేసుకుంటూ రోడ్డు పనులను వేగవంతం చేయగా, సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయింది. సమస్యను గుర్తించడం నుంచి పనులు పూర్తయ్యే వరకు అధికార యంత్రాంగం స్పందించిన తీరు స్థానికులకు ఊరటనిచ్చింది. కమిషనర్ ఆదేశాలు, ఇంజినీరింగ్ విభాగం చొరవతో రహదారి సమస్యకు పరిష్కారం లభించిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం**

రోడ్డు నిర్మాణం పూర్తికావడంతో వాజ్‌పేయి నగర్ వాసులకు రోజువారీ రాకపోకల్లో ఎదురైన ఇబ్బందులు తగ్గనున్నాయి. సమస్యను వెలుగులోకి తీసుకొచ్చిన విజన్ ఆంధ్ర దినపత్రికకు, స్పందించి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకున్న కమిషనర్‌కు, సహకరించిన ఇంజినీరింగ్ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ప్రజల సమస్యలను గుర్తించి, సంబంధిత విభాగాల ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకోవడం సమర్థవంతమైన పాలనకు నిదర్శనమని పేర్కొంటున్నారు.

**ప్రజా సమస్యలపై నిరంతర పర్యవేక్షణ అవసరం**

వాజ్‌పేయి నగర్ రహదారి పనులు పూర్తికావడం స్థానికులకు ఊరటనివ్వడంతోపాటు, ప్రజా సమస్యల పరిష్కారంలో "విజన్ ఆంధ్ర పత్రిక" తన పాత్రను మరోసారి చాటిచెప్పింది. సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, అధికార యంత్రాంగం స్పందించడం, పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టడం వంటి పరిణామాలు ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తాయి. ఇదే స్ఫూర్తితో కాలనీల్లోని రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాల సమస్యలపై కూడా అధికారులు దృష్టి సారించి, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## సూపర్ ఎల్‌నినోపై అప్రమత్తం.. ప్రత్యామ్నాయ పంటలే మేలు

- తాగునీరు, పశుసంపదకు తొలి ప్రాధాన్యత
- నీటి లభ్యతకు అనుగుణంగా యాసంగి సాగు చేయాలి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- చంద్రంపేట రైతు వేదిక నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో): సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం తగ్గి, భూగర్భ జలాలు పడిపోతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని తాగునీరు, పశుసంపద అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని, యాసంగి 2026 - 27లో నీటి లభ్యతకు అనుగుణంగా పంటలు సాగు చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట రైతు వేదిక నుంచి హాజరయ్యారు.

**వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఇతర పంటలు**

నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని అధిక నీరు అవసరమయ్యే వరి సాగుపై రైతులు ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. కందులు, పెసర్లు, మినుములు, మొక్కజొన్న, ఆముదం, నువ్వులు, శనగలు, పొద్దుతిరుగుడు, కూరగాయలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను వినియోగించుకోవాలని తెలిపారు.

**2027 జూన్ వరకు తాగునీటికి ప్రణాళిక**

రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని 2027 జూన్ వరకు తాగునీటి అవసరాలు తీర్చేలా ముందస్తు కార్యాచరణ రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులకు సూచించారు. నీటి సంరక్షణ పనులు, చెరువుల్లో పూడికతీత, ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్ల నిర్మాణంతో పాటు ఉపాధి హామీ పనులను విస్తృతం చేయాలని ఆదేశించారు.

**నీటి వృథాను అరికట్టాలి: కలెక్టర్**

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నీటిని పొదుపుగా వినియోగించాలని, ఉద్యాన పంటలకు డ్రిప్ ఇరిగేషన్ పద్ధతులను అనుసరించాలని సూచించారు.



**ఆయిల్‌పామ్, కూరగాయల సాగుతో ఆదాయం**

వీర్నపల్లి మండలానికి చెందిన రైతు రాములు నాయక్ ఐదు ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగుతో మంచి దిగుబడులు పొందుతున్నట్లు వివరించారు. తంగళ్లపల్లి మండలం దేశాయిపల్లికి చెందిన రైతు రమేష్ బీరకాయ, సొరకాయ, టమాటా, మిర్చి వంటి కూరగాయల సాగుతో నిరంతర ఆదాయం లభిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీధర్, మత్స్య శాఖ అధికారి సౌజన్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన ' 'ట్రై-సిటీ ఎఐ హ్యాకథాన్-26 - 15 విజేత జట్లకు గుర్తింపు, నగదు బహుమతి

హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 ( విజన్ ఆంధ్ర ): కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్, వరంగల్ ( కిట్స్ వరంగల్) లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్-ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & మెషిన్ లెర్నింగ్ (సీఎస్ఎం) విభాగం 'హైదరాబాద్‌కు చెందిన 'సెంటిల్ ఇండియా' సహకారంతో నిర్వహించిన ట్రై-సిటీ ఎఐ హ్యాకథాన్ 2026, 24 గంటల పాటు జరిగిన ఆవిష్కరణ, సహకారం మరియు సమస్య పరిష్కారం అనంతరం ఆదివారం విజయవంతంగా ముగిసిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. కిట్స్ వరంగల్ ఆతిథ్యం ఇస్తున్న భారతదేశపు మొట్టమొదటి 'ట్రై-సిటీ ఎఐ హ్యాకథాన్' ఇది అని సగర్వంగా తెలిపారు. 1,500 మంది విద్యార్థుల కోసం అక్టోబర్ 10 మరియు 11 తేదీలలో రెండు రోజుల పాటు ఈ హ్యాకథాన్ నిర్వహించబడినది. గౌరవనీయ ఛైర్మన్ రాజ్యసభ, యం.పి, కిట్స్ ఛైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కిట్స్ వరంగల్, కోశాధికారి పి. నారాయణ రెడ్డి గారు, హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, వి. సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి గా రు. విజయవంతంగా 24 గంటల ట్రై-సిటీ ఎఐ హ్యాకథాన్ 2026 నిర్వహించిన సీఎస్ఎం విభాగ కార్య నిర్వాహక అధ్యాపక, విద్యార్థి బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథి మరియు సెంటిల్ ఇండియా వ్యవస్థాపకులు అయిన వంశీ గుగులోతు మాట్లాడుతూ, ఈ హ్యాకథాన్‌లో దేశవ్యాప్తంగా 9 రాష్ట్రాల నుండి దాదాపు 150 కళాశాలలు మరియు పాఠశాలలకు చెందిన 500 బృందాల ద్వారా మొత్తం 1,500 మంది విద్యార్థులు పాల్గొన్నారని పేర్కొన్నారు. ముగింపు వేడుకలో ప్రముఖ అతిథులు విజేతలైన మొత్తం 15 బృందాలకు ధృవపత్రాలు మరియు ?50,000




నగదు బహుమతులను అందజేసి సత్కరించారు. విజేతగా నిలిచిన 15 బృందాలలో 8 బృందాలు కిట్స్ వరంగల్ కు చెందినవి కాగా, మిగిలిన 7 బృందాలు వరంగల్, హైదరాబాద్ మరియు బెంగళూరులోని ఇతర కళాశాలలకు చెందినవి కావడం విశేషం; ఇది వరంగల్ ట్రై-నగరాల ప్రాంతంలో ఉన్న ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది అని సగర్వంగా తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి అత్యుత్సాహపూర్వకంగా పాల్గొన్న విద్యార్థులు మరియు విద్యార్థి భాగస్వాములను అభినందించారు. సెంటిల్ ఇండియా అనేది ఐఐటీ-ఐఐఎం పూర్వ విద్యార్థులు స్థాపించిన ఒక స్టార్టప్. ఇది హైదరాబాద్‌లోని టి-హబ్‌లో ఇంక్యుబేట్ చేయబడింది. విద్యార్థులు మరియు యువ నిపుణుల కోసం వృత్తి అభివృద్ధి, ఆవిష్కరణ మరియు పరిశ్రమతో అనుసంధానాన్ని కల్పించడంపై ఇది దృష్టి సారిస్తుంది. విద్యార్థుల ఆవిష్కరణలను వాస్తవ ప్రపంచ అనుభవం మరియు వృత్తి అవకాశాలతో అనుసంధానించడం, అలాగే తదుపరి తరం యొక్క ప్రతిభ మరియు ఆశయాలను ప్రోత్సహించడం పట్ల హ్యాకథాన్‌కు ఉన్న విస్తృత నిబద్ధతను ఈ చొరవ ప్రతిబింబిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులలో 'సెంటిల్ ఇండియా' (హైదరాబాద్) సహ-వ్యవస్థాపకులు జి. సాయి కృష్ణతో పాటు, సీఎస్ఎం విభాగ అధిపతి డాక్టర్ ఎ. జ్యోతి ప్రభ, అసోసియేట్ ప్రొఫెసర్ మరియు పి.ఆర్.ఓ. డాక్టర్ డి. ప్రభాకరా చారి, అలాగే సీనియర్ అధ్యాపకులు డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ బి. హనుమంతు, వివిధ రంగాలకు చెందిన మెంటార్లు, పరిశ్రమ ప్రతినిధులు మరియు వారి బృందంతో కూడిన ఫ్యాకల్టీ, విద్యార్థి ప్రతినిధులు, 1500 మంది విద్యార్థులు హాజరయ్యారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.